

ఆంధ్ర సచిత్ర వారపత్రిక

7-13, జూన్, '85
రు. 2/-





నెస్టమ్ బేబి సిరియల్
ప్రారంభించేందుకు ఆదర్శప్రాయమైనది
పెరుగుదలకు ఆదర్శప్రాయమైనది
నెస్టమ్, పాలు-పూర్తి పోషక విలువలున్న ఆహారం.
మీ బాబు, సుమారు 4 నెలలవాడయ్యేసరికి, కాచాలి పాలతోపాటు మనఆహారం పాపాయికి తేలిగ్గా జీర్ణమయ్యేటు, ప్రత్యేక శ్రద్ధతో తయారయిన- నెస్టమ్ బేబిసిరియల్ ని పెట్టడం ప్రారంభించండి.
ముందుగా మరిగించి పెట్టిన గోరువెచ్చటి పాలతో కలపండి. ఇక, పూర్తి పోషక విలువలున్న ఆహారం సిద్ధమవుతుంది.
పాపాయి ఆరోగ్యంగా, చలాకీగా పెరిగేందుకు తోడ్పడుతుంది.
నెస్టమ్ తో వివిధవంటలు-పాపాయి ఆహారంలో బోలెడన్ని రకాలు
మీ పాపాయి ఎదుగుతున్న కొద్దీ కొత్త రకాలు రుచి చూపించండి.
ఉడికించిన కూరముక్కలూ, పండ్ల ముక్కలూ, పప్పు-వీటిని నెస్టమ్ తో కలిపి పెట్టండి. బాబు, కుటుంబంలో వారు తినే ఆహారాన్ని తీసుకోవడం నేర్చుకునేందుకు ఇది తోడ్పడుతుంది.
నెస్టమ్®
రైస్
ఇనుము-విటమిన్లతో కూడినది
పాలలో కలపండి.
ఇప్పుడు కొత్త ప్యాక్ లో
Nestlé
Nestum
baby cereal
Rice
ఉచితం
మీ బాబు, తన ఆహారంలో, కొత్త రుచులను కోరుతాడు అందుకని—మీ ఉచిత నెస్టమ్ వంటల పుస్తకం కోసం రాయండి.
/FSL/N/3800 TEL




అదే శాండక్‌లోని అందం!



సన్‌మోక్ 22
బ్రౌన్
సైజ్ 6-9
రూ. 32 95

వాతావరణం మంచైనా, చెడైనా
శాండక్ మీరు లెక్కించదగ్గ జోడు
ఏళ్ళతరబడి మన్నేందుకు గాను బలంగా కొత్త
పి.వి.సి కాంపౌండ్స్‌తో తయారైంది
బాటా మిమ్మల్ని గురించి పట్టించుకుంటుంది
గమక

Sandak



ముఖచిత్రం

'శ్రీదేవి" ముఖచిత్రంతో వెలువడిన పత్రిక ఎంతో రమణీయంగా ఉంది

మా అభిమాన నటుడు, రాష్ట్ర ముఖ్యమంత్రి "శ్రీ నందమూరి తారక రామారావు" గారి ముఖచిత్రం మూడు నెలలకు ఒకసారన్నా వేయాలని మనవి చేసుకుంటున్నాం.

సింగం దత్తాత్రేయమూర్తి, ఒంగోలు

సీరియల్స్

అందాల నటి "రాధిక" ముఖ చిత్రముతో మా ముందు నిలిచిన సంచికలో "మౌనవిపంచి" ముగించడం ద్వారా మాకు చాల బాధగ ఉంది. అటువంటి సీరియల్‌ని అందించిన ఆరె పద్మజా చౌదరి గారికి మా కృతజ్ఞతలు మౌనవిపంచి మాకు ఎంతగానో నచ్చినది.

పి. జనార్ధన్ రావు, రాజమండ్రి.

* * * * *

ఈ వారం పత్రిక మీద మా అభిమానతార నటి "రేవతి" ముఖచిత్రం వేసినందులకు చాలా థ్యాంక్స్. రాగసంధ్య సీరియల్ చాలా ఉల్లాసంగా ముందుకు సాగుతున్నది

ఎ. వి. ఎన్ రెడ్డి, తాడిపత్రి.

వ్యాసాలు

ఏప్రిల్ 19–25 తేదీ పత్రిక ముఖచిత్రం మీనాక్షి శేషాద్రి బాగుంది. "చావు తెచ్చుకొనేదా? రాసి పెట్టి ఉండేదా?" డా. గుమ్మనూరు రమేష్ బాబుగారి వ్యాసం ఎంతో విజ్ఞానదాయకంగా ఉంది. చదివి చాలా ఆశ్చర్య పోయాము. ప్రపంచం వింతలలో 8వ వింతగా దీన్ని పేర్కొనవచ్చు

యన్. మాధవరావు, విలసగ్రామము

న్యూఢిల్లీ లేఖ

ఈ వారం ఆంధ్రపత్రిక వీక్లీలో డా. జయదుబాషీ గారి "న్యూఢిల్లీ లేఖ"లో మృతనగరంగా మారుతున్న కలకత్తా నగరం" వ్యాసం చదివి చాలా బాధ కలిగింది. ఒకప్పటి రాజధాని, నేడు ఇలా శిథిల మవుతుంటే చాలా బాధ కలుగుతుంది ఎవరికైనా.

షేక్. బాబ్జి, మార్టేరు □

ఆంధ్రసచిత్రవారపత్రిక

వ్యవస్థాపకులు

దేశోద్ధారక కాశీనాథుని
నాగేశ్వరరావు పంతులుగారు

స్థాపితం : 1908

శివలెంక శంభుప్రసాద్

సంపాదకుడు :
(1938-1972)

శుక్రవారం · 7-13 జూన్, 1985

శ్రీ క్రోధన నామ సం. జ్యేష్ఠ బ పంచమి

సంపుటము 77 : సంచిక 40

సంపాదకుడు ·

శివలెంక రాధాకృష్ణ

విడి ప్రతి వెల	రు. 2-00
ఆరు మాసాల చందా	రు. 55-90
పోస్టులో ఏడాది చందా	రు. 111-80

ఆంధ్రపత్రిక కార్యాలయము,
గాంధీనగరం, విజయవాడ-520 003

విషయానుక్రమణిక

ముఖచిత్రం :

నటి పూర్ణిమ

(ఫొటో. కె ఆర్ వి భక్త)

కథలు :

మైనస్ ఇంటూ మైనస్	14
అల్లుడు	28
ఆక్సిడెంట్	56
ప్రేమకోసమ్మె	62

సీరియల్ నవలలు:

మల్లిక	8
పడమట సంధ్యారాగం	22
జిగిజిగి (ప్రారంభం)	34
ప్రేమించవే మనసా....	50

వ్యాసాలు, శీర్షికలు :

ఉత్తరాలు-4, న్యూఢిల్లీ లేఖ-5, వ్యక్తిగతం, వారఫలం-6, ప్రశ్నావళి-20, సుభాషితాలు-27, బయోగ్యాస్-సమస్యలు-32, డాక్టర్ సలహాలు-40, సినిమా విశేషాలు-42, సరాగమాల-48, ధర్మపథం-59, ఫాలాక్షుని డైరీ-60, జర్మన్ జలాలలో భార లోహాల కాలుష్యం-63, ఇ 'వేమన' పద్యాలు -64, హైదరాబాద్ నోట్ బుక్-65, అవీ-ఇవీ-అన్నీ66.

న్యూఢిల్లీ లేఖ

జియా దీపావళి కానుక!



డా. జయదుభాషి

జనరల్ జియా ఉల్ హక్ మనకి దీపావళి కానుకగా అణు బాంబుని ఇవ్వబోతున్నారు దానిని ఆయన బహుశః తమ పెరటి తోట అయిన బలూచిస్తాన్‌లో పేలుస్తారు. కానీ ఈసారి అది మరో విధంగా ఉండవచ్చు నేను విన్నదానిని బట్టి మన బాణ సంచాలో కూడా ఒక ఆటంబాంబు ఉండవచ్చుని అనిపిస్తున్నది మనం కూడా దానిని మన పెరటి తోటలలో ఎక్కడో అక్కడ పేల్చినా ఇక్కడి జియా మిత్రులలో కుష్వంత్‌సింగ్ కుల్‌దీప్ నాయర్‌ల వంటి మేధావులు తమ ఆక్రోశాన్ని వెలిగ్రక్కుతారు

మనం బాంబుని తయారు చేశామని నాకెలా తెలిసింది? పార్లమెంటులో, బయటా జరుగుతున్న విషయాలని గమనించి వాటిని ఒకచోట ఉంచి చూస్తే సరి- రెండు రెండు కలపండి మొట్టమొదట నరసింహారావు రాజ్య సభలో మాట్లాడుతూ పాక్ బాంబుని గురించి ప్రభుత్వం ఎంత గానో కలవరపడుతున్నదన్న భావాన్ని వెలిబుచ్చారు కానీ తాముగానీ, రాజీవ్ కానీ దాని విషయంలో ఏదో ఒకటి చెయ్యడానికి ముందు వారు విజ్ఞులైన పార్లమెంటు సభ్యుల అభిప్రాయాలని తెలుసుకోవాలనుకున్నారు మీరు ఎంత విజ్ఞులు, ఆధునికులు అయితే బాంబు తయారీకి అంత సుముఖంగా ఉంటారన్న సూచన దానిలో ఇమిడి ఉన్నది అఖిల భారత కాంగ్రెసు సంఘం సమావేశాలలో కూడా రాజీవ్‌గాంధీ ఇలాంటి ఉపన్యాసాన్నే చేశారు అణు శక్తి విషయంలో ప్రభుత్వం పునరాలోచిస్తున్నదని కూడా ఆయన అన్నారు ఆయన అమ్మ కూడా ఇలాగే అంటూ ఉండేవారు. అయితే ఈసారి పద్ధతి వేరుగా ఉన్నది ఆయన చెప్పిన విషయాలనే విలేఖరులు పత్రికలలో రాస్తే వారు తప్పుగా దానిని రాశారని ఖండించారు దానికి తోడు ఆయన రక్షణమంత్రి కూడా భారత దేశానికి అణు శక్తి విషయంలో పునరాలోచన అన్న ప్రశ్నే లేదని అన్నారు కొంత మంది సీనియర్ పత్రికా రచయితలు దీనిపై వివరణ కోసం వారిద్దరిలో ఒకరిని కలుసుకున్నారు బహిరంగంగా చెప్పిన విషయాలని తర్వాత ఖండించడం అన్నది చాలా మామూలుగా జరిగేటటువంటిదేనని, బాంబు తయారవుతూనే ఉందన్న నిశ్చితాభిప్రాయం వారికి కలిగింది ముందు ప్రకటనలు చెయ్యడం, తర్వాత వాటిని ఖండించడం అన్నది చర్చని మరింత కొనసాగించడానికే ఉద్దేశించబడినది అందువల్ల ప్రపంచంలోని ప్రతి దేశానికి ముఖ్యంగా అమెరికా సంయుక్త రాష్ట్రాలకి జరుగుతున్నదేమిటో తెలుస్తుంది పాకిస్తాన్ బాంబు ఎంత నిజమో మన బాంబు కూడా అంతే నిజం అన్న వార్తలు వాషింగ్టన్‌లో వినిపిస్తున్నాయి కానీ అది ఎప్పుడు పేలుతుందన్నది పాక్ బాంబుని పేల్చడంపై ఆధారపడి ఉందని అనుకుంటున్నారు జియా ఆయన మిత్రులు ఏమనుకున్నా సరే అణ్వస్త్రం తయారీకి నిర్ణయం జరిగింది

ఇక్కడ ఒక లోటు ఉన్నది మనం దానిని శుద్ధి చేసిన యురేనియం లేకుండా తయారు చేయాల్సి ఉంటుంది అంటే మనం ప్లూటోనియం బాంబునే తయారు చేసుకోవాల్సి ఉంటుంది నిపుణుల అభిప్రాయాన్నిబట్టి అది మరీ అంత నాసిరకందేమీ కాదు కానీ శక్తివంతమైన అణ్వస్త్రాల తయారీకి అది ఉపయోగపడదు మనం మన మొట్ట మొదటి బాంబుని పోఖ్రాన్‌లో పేల్చాము ఏదో ఒక బాంబు అంటే దానికి అర్థం లేదు దానిని ప్రయోగించేందుకు అవసరమైన విధానాలు మొదలైనవన్నీ శుద్ధి చేయబడిన యురేనియంకి మాత్రమే అనువుగా ఉంటాయి కానీ ప్లూటోనియంకి కాదు అందువల్ల పాకిస్తాన్ లేదా దాని మీద అభిమానం ఉన్న దేశాలలో ఒకటి అంత డబ్బుని ఖర్చు చేస్తున్నది పాకిస్తాన్‌లో యురేనియం శుద్ధి చేసే కర్మాగారం స్థాపనకి జియా వద్ద ఆ రకం డబ్బు లేదు కాబట్టి అమెరికా వారు ఇతరులు ఆయనకి సహాయం చేస్తున్నారు

భారత దేశంలో మన మొట్టమొదటి అణు శక్తి కేంద్రం కోసం మనం శుద్ధి చేయబడిన యురేనియంని తెప్పించాము కానీ యురేనియంని శుద్ధి చేసే కర్మాగారాన్ని మనమే నెలకొల్పే ప్రయత్నాలు చెయ్యలేదు మనం నెలకొల్పబోయే రియాక్టర్లు అన్నీ ముడి యురేనియంతోనే నడుస్తాయని మనకి తెలుసు కాబట్టి శుద్ధి చేయబడిన యురేనియం అవసరం మనకి లేదన్నది మొదటి కారణం యురేనియం శుద్ధి చేసే కర్మాగారం స్థాపన చాలా వ్యయంతో కూడుకున్నట్టిది కాబట్టి దాని కోసం తగలేయడానికి ఆ రకమైన డబ్బు మన దగ్గర లేదని అంటున్నారు అయితే పాకిస్తాన్ నుంచి వస్తున్న సమాచారాన్ని బట్టి మన శాస్త్రవేత్తలు తమకి తగిన వసతులు కల్పిస్తే తాము కూడా అలాంటి దానిని ఇక్కడ నిర్మించగలమనీ అంటున్నారు అని తెలుస్తున్నది ఏదో విధంగా దానిని నిరూపించడం మినహా నా దగ్గర దానికి సాక్ష్యాధారాలు ఏవీ లేవు సువిశాలమైన ఈ దేశంలో ఎక్కడో ఒక చోట యురేనియం శుద్ధి చేసే కర్మాగారం నిర్మాణం జరుగుతున్నదని నాకు తోస్తున్నది అది మిగతా వాటంత పెద్దది కాక చిన్నది అయి ఉంటుంది వందలాది బాంబులకి కాకపోయినా కొన్ని డజన్ల బాంబులని తయారు చేయడానికి తగినంత శుద్ధి చేయబడిన యురేనియంని తయారు చెయ్యగలిగినదై ఉంటుందని ప్రస్తుతానికి అంతకన్నా అవసరం లేదని అనిపిస్తున్నది మనం పేల్చే బాంబు కూడా పాకిస్తాన్ బాంబులాగే ప్లూటోనియం రకానికి చెందినదే అయినా అది కూడా ఒక రకం శుద్ధి చేసిన యురేనియంతో తయారయ్యేదే జియా తమ టపాకాయని పేల్చే సమయానికి మనకి కూడా అలాంటిదే మనదైన ఒక బాంబు ఉంటుంది

ప్రపంచానికి తెలియకుండా అణు బాంబులని కలిగి ఉండటం అన్నది ఈనాటికీ సాధ్యమే స్వీడన్ 1972లోనే ఒక బాంబుని పేల్చింది కానీ ఆ విషయం ఇటీవల ఒక సాంకేతిక పత్రిక ప్రచురించే వరకూ బయట ప్రపంచానికి తెలియదు

యూరోప్‌లో కానీ ఇతర చోట్ల కానీ ఆ బాంబు తయారు చెయ్యలేని దేశాలు చాలా తక్కువ ఉంటాయని నా నమ్మకం అయితే దాన్ని పరీక్షించడానికి అది తగినంత పెద్ద దేశం అయి ఉండాలి నెదర్‌లాండ్స్ బెల్జియం వంటి చిన్న దేశాలకి సాధ్యం కాకపోవచ్చు శాంతి కాముకత్వం సంప్రదాయంగా కల దేశం అయినా స్వీడన్ చిన్నది మాత్రం కాదు ప్రభుత్వాలు ప్రభుత్వాలే బాంబులు బాంబులే అక్కడ మర్ఫీ న్యాయం వంటిదేదో పని చేస్తూ ఉండి ఉండాలి ఎవరు చెయ్యగలిగింది వారు చేస్తూనే ఉంటారు ఆ దేశం ప్రధానమంత్రి శాంతి కార్యక్రమాల గురించి పాట పాడుతున్నా స్వీడన్ బాంబుని పేల్చింది!

మనం అణ్వస్త్రాలని తయారు చెయ్యబోతున్నామన్న విషయం అధికారికంగా కాకపోయినా అలాంటి మార్గాలద్వారా అమెరికన్‌లకి తెలిసింది మన మిత్రుడు జియా కూడా వంటింటి రకం బాంబు ఒక దానిని తయారు చేస్తున్నారు అందుకే ఈ మధ్య అమెరికన్ మిలిటరీ ఉన్నతాధికారులు మన దేశానికి వచ్చారు మొదట ఫ్రెడ్ ఇకిల్ తర్వాత వెర్నిఓర్ వాళ్లిద్దరూ ఇక్కడికి వచ్చింది జీడి పప్పు తింటూ తేనీరు సేవించడానికి కాదు వాళ్లకి తెలియకుండా మనమేదో ఇక్కడ రహస్యంగా చేస్తున్నామని వాళ్లు తెగ బాధ పడిపోతున్నారు జియాలాగా మనమేదో వాళ్లకి కట్టు బానిసలమైనట్టు మన కోసం అన్ని రకాల పథకాలూ వారి దగ్గర ఉన్నట్టు అమెరికన్‌లు చెబుతున్నారు వాళ్లు మనకి కోకాకోలా పెప్సీ-కోలా వంటి వాటిని ఇస్తారు అవన్నీ బహుళ జాతి సంస్థల ఉత్పత్తులే ఇక్కడ మాత్రం మనం అణ్వస్త్ర రసాయన సూత్రాల గురించి రాసుకుంటూ ఉంటాము ఇకిల్ ఓర్‌లు చెప్పేది ఇదే, కానీ వాళ్లు చాలా ఆలస్యం చేశారని నాకు అనిపిస్తున్నది

ఆ విషయం అలా ఉంచి మరో రహస్యం చెప్తాను మనవద్ద ఉన్న బాంబుని ఒక రహస్యమైన ఆయుధంలాగా ఎన్నికలకి ముందు శ్రీమతి గాంధీ పేల్చి ఉండవలసింది ఎందుకంటే అవి తమకి అనుకూలంగా ఉండవన్న విషయం ఆమెకి తెలుసు కాబట్టి కానీ ఎన్నికలు వచ్చేసరికి పరిస్థితి మారి వారికి మరో శక్తివంతమైన ఆయుధం లభ్యమైంది దానితో ఆ బాంబు తాత్కాలికంగా తిరిగి ఆయుధాగారాన్ని చేరుకున్నది □

వ్యక్తిగతం



శ్రీ ప్రఫుల్లచంద్ర నట్వర్‌లాల్ భగవతి జూలై 12న భారత ప్రధాన న్యాయమూర్తి పదవిని అలంకరిస్తారు ప్రస్తుతం ఆ పదవిలో ఉన్న శ్రీ యశ్వంత్ విష్ణుచంద్రచూడ్ ఆ రోజున పదవీ విరమణ చేస్తారు శ్రీ పి ఎన్ బగవతి సుప్రీమ్‌కోర్టు మాజీ న్యాయమూర్తి కీ శే ఎన్‌హెచ్ బగవతి కుమారుడు బొంబాయిలో చాలాకాలం న్యాయ వాదిగా పని చేసిన ఈయన గుజరాత్ హైకోర్టు న్యాయమూర్తిగా నియమింపబడి అనంతరం దాని ప్రధాన న్యాయమూర్తి అయినారు 1973లో సుప్రీమ్‌కోర్టు న్యాయమూర్తిగా నియమితులైనారు పేదలకి న్యాయం చెయ్యాలనే ఆసక్తితో ఎంతో కృషి చేశారు గుజరాత్ లీగల్ ఎయిడ్ కమిటీకి జుడీషియల్ రిఫార్మ్స్ కమిటీకి ఈయన అధ్యక్షులుగా పని చేశారు అంతర్జాతీయ కార్మిక వ్యవస్థకి నిపుణుల సలహా సంఘంలో సభ్యులుగా ఉన్నారు □



ఢిల్లీ ట్రాన్సిస్టర్ బాంబు కేసులో పట్టుబడిన కర్తార్ సింగ్ నారంగ్ నగరంలోని ప్రముఖ న్యాయవాదులలో ఒకరు ఈయనని పట్టుకోడానికి పోలీసులు మామూలుదుస్తులతో కక్షిదార్లలాగా పశ్చిమ పటేల్‌నగర్‌లో ఉన్న ఈయన నివాసానికి వెళ్లారు అత్యంత శక్తిసంతమైన ప్రేలుడు పదార్థాలు, ప్రమాదకరమైన ఆయుధాలు ఈయన నివాసంలో దొరికాయి ఆ ప్రేలుడు పదార్థం ఓ వెయ్యి చిన్న బాంబులు తయారు చెయ్యడానికి సరిపోయే అంత ఉందట ఈయన నివాసం సిక్కు తీవ్రవాదుల కార్యకలాపాలకి కేంద్రంగా ఉపయోగపడుతున్నదని ఇరుగు పొరుగు వారు అంద జేసిన సమాచారాన్ని బట్టి తెలిసింది ఈయన ఇంట్లో దొరికిన ఆధారాలు తీవ్రవాదులని పట్టి శిక్షించడానికి బలమైన సాక్ష్యాలుగా పనికి వస్తాయని

అంటున్నారు తీస్ హజారీ కోర్టుకి తీసుకు వెళ్తున్నప్పుడు ముఖం సరిగా కనపడకుండా తలకి గుడ్డ చుట్టుకున్న ఈయనని బొమ్మలో చూడవచ్చు □

వారఫలం

7–6–1985 శుక్రవారం మొదలు

13–6–1985 గురువారం వరకు.

★ **మేషం** · ఎంతో ఓర్మితో, నిబ్బరంతో, ఆలోచనా శక్తితో సంచరించి వారమంతా శ్రమించి, ఉద్యోగ వృత్తులందు ఒక మెట్టు పైకెక్కుతారు మీ ఆర్జన అంతా అడవికాచిన వెన్నెల కాకుండా చూచుకోవాలి స్త్రీలకు ఇటీవల గావించిన ప్రయత్నాలు ఫలవంతం కాగలవు

★ **వృషభం** సాటి వారిని, సమాజంలో వారిని, సజ్జనులను గౌరవించటం కనీస విధిగా భావించండి గత కొన్ని వారాల కన్నా అన్ని రంగాలలో మెరుగైన పరిస్థితులు అవగాహన చేసికోగలరు స్థిరచరాస్థులు పెంపు చేసికొనుటకు మీ యత్నాలు సాగిరాగలవు స్త్రీలకు గృహస్థల మార్పులు సూచితం

★ **మిధునం** · ఆరోగ్యరీత్యా ఎంతో జాగ్రత్త పడవలసిన వారం ఆహార విహారాదులందు యింకా శ్రద్ధ కావలె శ్రమించుటవసరమే గాని అధికం వర్జనీయమే ఒకానొక విషయం రాజీ పద్ధతిన మీ కనుకూలంగా ముగియనున్నదని గ్రహించాలి స్త్రీలకు ధన కనక వస్తు వాహనాదుల సాధనయం దనుకూలమే

★ **కర్కాటకం** : వారాంతానికి మీ సంపదలో కొంత అభివృద్ధి కనిపిస్తుంది రాజకీయంగా మీరు గావించే కృషి వ్యర్థమనే గ్రహించాలి నమ్మక ద్రోహానికి దారితీయగల పరిస్థితు లుంటాయి చాల మందికి అప్రయత్నంగా ఆదాయమందు అభివృద్ధి కనిపిస్తుంది స్త్రీలకు : బంధు మిత్రులను గూర్చిన అనానుకూల వార్తలు వింటారు

★ **సింహం** · ఒకానొక వ్యాపార విషయంలో నిజా నిజాలు బయటపడటంతో, అపవాదునకు గురి కాకుండా తప్పించు కొంటారు ప్రయాణం నిర్బంధంగా చేయవలసి రావచ్చు, సాగించటం మంచిదే అవసరమై సరుకులు సేకరించుట యందు నిమగ్నులు కాగలరు అధిక లాభార్జనకు అవకాశం స్త్రీలకు : శుభ వార్తాశ్రవణం, వృత్తియం దభివృద్ధి

★ **కన్య** సాటివారి పోటీని ఎదుర్కొన వలసిన పరిస్థితులుంటాయి ఎంతో శ్రమించిన గాని మీ వ్యవహారాలు ఒక రేవునకు రావు ఎంతో కాలంగా చేతికి రాక నిలచిన ద్రవ్యం అందటం వార విశేషంగా బావించాలి ఉద్యోగంలో యిటీవల ఏర్పడిన స్వల్ప అడ్డంకులు క్రమంగా తొలగిపోయే అవకాశమున్నది స్త్రీలకు అన్ని రంగాలలో అనుకూల పరిస్థితులుంటాయి, గ్రహించి శ్రమించాలి

★ **తుల** మీరు అనుకొని యుండరు తెలిసికొని యుండరు బంధు మిత్ర సపరివార సమేతంగా కొందరు యింటికి రానున్నారు వారి కొరకై బాగా శ్రమించవలసిన అగత్యం కూడా ఏర్పడుతుంది స్త్రీలకు అపూర్వ వస్తుసేకరణ కనుకూలం, వృత్తియం దభివృద్ధి

★ **వృశ్చికం** మీరు సాగించే వ్యాపారం ఎందుకు లాభదాయకం కాలేదో, లోపాలు ఎక్కడున్నాయో, ఎలా సరిదిద్దుకోవాలో, యింకెంతకాలం, యిలాంటి యిబ్బందు లుంటాయో, తెలిసికోలేక తికమకపడుతారు ఆలోచించి మరీ వ్యవహరించండి స్త్రీలకు సొంత వ్యవహారాలు సులువుగా సానుకూలం కాగలవు ఆశించినట్లే ప్రమోషన్ అందుట నిశ్చయం

★ **ధనుస్సు** · పంతంతో చేసిన పనిలో పలుపాట్లు పడ్డారని గ్రహించారుగా! రాజకీయాలలో తలదూర్చరాదని దూర్చారుగా! అనవసరమైన వ్యవహారాల్లో జోక్యం చేసికోరాదని తెలిసికొని కూడా అలాగే ప్రవర్తించారుగా! ఏం ప్రయోజనం? సక్రమంగా ఆలోచించిగాని ఏ కార్యక్రమానికైనా దిగరాదని గ్రహించుకోండి, మేలుంటుంది? స్త్రీలకు గత కొన్ని వారాలకన్నా హాయి, ప్రశాంతతకు అవకాశం

★ **మకరం** . మీ మూలంగా యితరులు బాధపడకూడదని గ్రహించండి మీ మాటను నిలబెట్టుకొని మాట తిరుగని మనిషి అని పేరు తెచ్చుకోండి కొందరకు నూతన వ్యాపారంపై దృష్టి మరలటం గమనింపదగిన అంశం కానివారిని ఒక కంటకనిపెట్టటం కూడా అవసరమే స్త్రీలకు ఏవో కీచులాటలకు, గొడవలకు దారితీయగల వారం

★ **కుంభం** . గ్రహించండి, సాహితీపరులకు, కళారంగాన పేరు ప్రతిష్ఠలు గడించిన వారికి, దూరదర్శని, ఆకాశవాణులందు అవకాశాలు పొందగలవారికి, ఇదొక ఉత్తమ ఫల ప్రదాయకవారంగా గుర్తించుకోవాలి వెనుక చేసిన ఒకానొక పొరబాటు ఈ వారం బయటపడటంతో చికాకు ఏర్పడుతుంది ఏమైనా నిరుత్సాహతకు దారినివ్వకండి స్త్రీలకు కుటుంబమందు ఆందోళనకరమైన పరిస్థితులుంటాయి

★ **మీనం** వ్యాపారమందు చాకచక్యం కలవారికిగాని రంగస్థల నటీనటులకుగాని, గాయినీ గాయకులకుగాని, హరిదాసులకుగాని, తుదకు సాహిత్య కళలందు ప్రవేశంగలవారి కెవరికైనా ఉత్తమ ఫలప్రదాయక వారంగా ఎంచి గమనించి ప్రవర్తించాలి స్త్రీలకు అన్ని విధాలా ప్రగతి సూచకవారం ప్రతిష్ఠ యందబివృద్ధికి దనలబ్ధికి లోటురాదు, గమనించాలి

–విద్వాన్ కోటసత్య రంగయ్యశాస్త్రి

ఆంధ్రసచిత్ర వారపత్రిక

ఛాయా చిత్రాల పోటీ !

(ఫొటోగ్రఫీ పోటీ)

మొత్తం బహుమతులు రు. 3000

మొదటి బహుమతి రు. 1000

రెండవ బహుమతి రు. 750

మూడవ బహుమతి రు. 500

ఒక్కొక్కటి రు. 250 చొప్పున మూడు ప్రత్యేక బహుమతులు

ముగింపు తేది : 15-6-85

నిబంధనలు

1. పోటీకి నలుపు-తెలుపు చిత్రాలనే పంపాలి. రంగుల చిత్రాలు పంపరాదు. ఛాయా చిత్రాలు తెలుగు సంస్కృతిని ప్రతిబింబింప చేసేవిగా ఉంటే మంచిది ప్రకృతి దృశ్యాలని కూడా పంపవచ్చు పోటీకి ఒక్కొక్కరు 3 చిత్రాలకన్నా ఎక్కువ పంపరాదు.
2. ఛాయా చిత్రాల సైజు 8'' × 6''కి మించకూడదు
3. పోటీకి పంపే ప్రతి ఛాయా చిత్రం వెనుక వైపు అది తాము స్వయంగా తీసినదేనని హామీ రాస్తూ, దానికి సంబంధించిన సాంకేతిక వివరాలని పేర్కొనడం అవసరం
4. పోటీలో బహుమతి పొందని ఛాయా చిత్రాలని తిప్పి పంపగోరేవారు వాటితో పాటు తగినన్ని తపాలా బిళ్లలు అతికించిన స్వంత చిరునామా కల కవరు జతపరిచి పంపాలి. లేకపోతే వాటిని తిప్పి పంపడం సాధ్యం కాదు.
5. బహుమతి పొందని ఛాయా చిత్రాలని తిప్పిపంపే విషయంలో తగిన జాగ్రత్తలు తీసుకోడం జరుగుతుంది కానీ వాటి విషయంలో ఎలాంటి బాధ్యతని స్వీకరించటానికి వీలుకాదు.
6. పోటీకి పంపే ఛాయా చిత్రాలు జూన్ 15వ తేదీకి మా కార్యాలయానికి అందాలి. ఆ తర్వాత వచ్చే వాటిని స్వీకరించడం జరగదు.
7. పోటీకి పంపే ఛాయా చిత్రాలని సంపాదకుడు, ఆంధ్రసచిత్ర వారపత్రిక, గాంధీనగరం, విజయవాడ—520003 అన్న చిరునామాకి పంపాలి. వ్యక్తుల పేర పంపరాదు. కవరు పై భాగంలో "ఛాయా చిత్రాల పోటీకి" అని స్పష్టంగా రాయాలి.
8. పోటీలో తుది నిర్ణయం సంపాదకునిదే. పోటీలో పాల్గొనే వారందరూ దానికి బద్ధులై ఉండాలి.

— సంపాదకుడు



సీరియల్ మల్లిక

చర్నగడ్డ కిషోర్

(గత సంచిక తరువాయి)

లంచ్ టైంలో, లంచ్ తిన్నాక ఇంకా టైముండటంతో, కాస్త గాలి పీల్చుకోవటానికి బైటికి వచ్చారు భార్గవ్, జిమ్

జిమ్ భార్గవ్ పనిచేసే కంపెనీలోనే మార్కెటింగ్ డిపార్ట్‌మెంట్‌లో జనరల్ మానేజర్! భార్గవ్‌కి క్లోజ్ ఫ్రెండ్ దాదాపు భార్గవ్ వయస్సే అతనిదీను

జిమ్ జీవితాన్ని అతి తేలిగ్గా తీసుకునే మనిషి! అందినవి అనుభవించాలే తప్ప అర్థంలేని సిద్ధాంతాలతో, ఆశయాలతో అతి కొద్దిదైన జీవితాన్ని మరింత చిన్నది చేసుకోవటం శుద్ధ తెలివి తక్కువ అనే అభిప్రాయం కలవాడు జీవితం అందించే ప్రతి ఒక్క సుఖమూ అతని కిష్టమేగాని ముఖ్యంగా ఇష్టమైనవి – ఖరీదైన కార్లు గూర్మే రెస్టారెంట్లలో డిన్నర్లు, అందమైన ప్రదేశాల్లో వెకేషన్సూ్ను!

ఆ మూడిట్లల్లో మరీ ఇష్టమైనవి కార్లు! ఇష్టమనటం కంటే పిచ్చి అంటే ఇంకా మంచి అర్థం వస్తుంది. ఎవరికైనా ఏ కారు గురించైనా ఏ వివరమైనా కావాలంటే, కారు డీలర్ దగ్గిరకు పోనక్కర లేదు పుస్తకాలు చదవనక్కర లేదు జిమ్ నడిగితే చాలు ఆ కారు తయారుచేసిన వాడు కూడా చెప్పలేనంత క్షుణ్ణంగా అతను చెప్పగలడు!

కార్లల్లో కూడా అమెరికన్ మేక్ కంటే కూడా ఫారిన్ కార్లు అతని ఫేవరిట్స్ ఫారిన్ కార్లల్లో కూడా రోల్స్‌రాయిస్, మెర్సెడీస్ బెంజ్, పోర్ష్ వోల్వో, ఔడీ, టొయోటా తప్ప మిగతావి లెక్కలోకేరావు

జిమ్ వుండేది కంపెనీకి చాలా దగ్గరలోనే నిజాని కతనికి కారుతో పనిలేదు కానీ, అతని లిస్ట్‌లో ఆఖరిది– ఎందుకంటే అది అతని బడ్జెట్‌కి అందుబాటులో వుంది గనుక– టొయోటా రెండేళ్ళ క్రిందట కొన్నాడు ఈ రెండేళ్ళల్లోనూ అతను దాన్ని వాడింది ఏ అరడజనుసార్లో! అందులో రెండుసార్లు వెకేషన్సకి షైపూర్లకు వెళ్ళినప్పుడు రెండుసార్లు న్యూజెర్సీలో వున్న పేరెంట్స్‌ని చూడ్డానికి వెళ్ళినప్పుడు, ఒకసారి భార్గవ్ వాళ్ళింటికి డిన్నర్‌కి వెళ్ళినప్పుడు, ఒకసారి న్యూయార్క్ సిటీ అంతా సడెన్‌గా కరెంట్‌పోయి 'బ్లాక్ అవుట్' అయినప్పుడు

జరిగిన కథ–5:– భార్గవ్ అమెరికాలో ఒక చిన్న ప్రైవేటు కంపెనీలో ఉద్యోగం చేస్తున్నాడు భార్గవ్‌కు మల్లిక పరిచయం అయ్యింది ఆమె కంప్యూటర్స్‌లో డిగ్రీ తీసుకొని ఉద్యోగంలో చేరినాక వారిద్దరు పెళ్ళి చేసుకున్నారు భార్గవ్ మల్లికల జీవితం హాయిగా సాగిపోతోంది మల్లికకు జీవితంలో కోరుకున్నవన్నీ ఉన్నాయిగానీ పిల్లలే లేరు ,అందుకోసం ఆ దంపతులు డాక్టర్ల చుట్టూ తిరగడం ప్రారంభించారు వారికి పిల్లలు పుట్టకపోవడానికి కారణాన్ని డాక్టర్లు చెప్పలేకపోయారు కానీ భార్గవ్‌కు మాత్రం తమకు తప్పక పిల్లలు పుడతారని నమ్మకం

(ఒక రోజంతా సబ్‌వేలు ఎక్కడివక్కడ నిలిచిపోయి, రెఫ్రిజిరేటర్లలో ఫుడ్ చెడిపోయి ఆఫీసుల్లో కరెంటుతో పనిచేసే రకరకాల పరికరాలు కంప్యూటర్లు ఆగిపోయి కొన్ని మిలియన్ల ఆర్థిక నష్టంతోబాటు అసౌకర్యంతో నగరం మొత్తం గగ్గోలెత్తిపోయినప్పుడు) మిగతా టైంలో అది నెలకు వంద డాలర్ల అద్దె గరాజ్‌లో బిక్కు బిక్కు మంటూ పడివుండటమే!

జిమ్‌కి జీవితాశయం ఒకటుంది అది, చచ్చిపోయేలోపున క్రొత్త బెంజ్‌కారు కొనాలని! రోల్స్‌రాయిస్ అతని ఆర్థిక పరిధిలో ఎలానూ సాధ్యం కాదని అతనికి తెలుసు

జిమ్ ప్రస్తుతం ఒంటరివాడు అయినా అతని సంపాదనలో నెలాఖరుకి ఒక్క పెన్నీ కూడా మిగలదు దానిక్కారణం కేవలం అతను విలాసాలకు ఖర్చు చేస్తాడని కాదు పద్దెనిమిదేళ్ళ వయస్సులో పెళ్ళి చేసుకుని ఇరవయ్యేళ్ళు వచ్చేసరికి పెళ్ళాంతో తెగతెంపులు చేసుకున్నాడు ఆ పెళ్ళి ద్వారా పుట్టిన అమ్మాయి కస్టడీ డివోర్సు సెటిల్‌మెంట్‌లో తల్లికే ఇచ్చారు ఆ పిల్ల కిప్పుడు పద్దెనిమిదేళ్ళు మొన్న మొన్నటిదాకా ఆ తల్లీ పిల్లల పోషణార్థం నెల నెలా మాజీ భార్యకి మనోవర్తి ఇచ్చేవాడు ఈ మధ్యే ఆ తల్లీ కూతుళ్ళిద్దరూ పెళ్ళి చేసుకోవటంతో అతనికి ఆర్థికంగా కాస్త తెరిపి చిక్కింది

కూతురావయస్సులో పెళ్ళి చేసుకోవటం ఇష్టం లేక ఏదో చెప్పబోయినా ఆ పిల్ల వినిపించుకోలేదు సైగా, ఆ వయస్సులో నువ్వు చేసుకోగాలేంది నేను చేసుకుంటే తప్పా అని ఎదురు తిరగటంతో వూరుకున్నాడు అసలతను ఒకరి జీవితాల్లో జోక్యం కలగజేసుకునే మనస్తత్వం గలవాడు కాదు ఆఖరికి స్వంత కూతురైనా సరే! కాకపోతే ప్రేమ, పెళ్ళి పట్ల అతనికున్న విముఖత్వం ఆ ఒక్క సలహా ఇచ్చేలా చేసింది

ప్రేమకూడా సెక్స్‌లాగే వూహల్లో వున్నంత మధురంగా అనుభవంలో వుండదు మై ఫ్రెండ్! రోమియో జూలియట్ల కథల్లోని పాత్రలే అని నాకు డివోర్సుముందువరకూ తెలియలేదు ఆడమగల మధ్యగల ఆకర్షణకు ప్రేమ అని అందంగా పేరు పెట్టుకుంటారు చాలా మంది అందులోనూ ఆ వయస్సులో! అది కేవలం ఇన్‌ఫాచ్యుయేషన్ అంటే ఒప్పుకోరు అట్లాంటి ఫూల్స్‌లో నేనూ ఒకణ్ణే!

ఇక పెళ్ళి – ప్రస్తుతం పెళ్ళంటే నా దృష్టిలో ఏమిటో తెలుసా? డివోర్సు తర్వాత మగవాళ్ళని దివాళా తీయించటానికీ, ఆడదానికి ఆర్థిక రక్షణ ఇవ్వటానికీ వుపయోగపడే సాధనం! అంటుంటాడు భార్గవ్‌తో –

స్ప్రింగ్ సీజన్ అవ్వటంతో వాతావరణం నునువెచ్చగా వుంది ఇద్దరూ నడుచుకుంటూ రాకెఫెల్లర్ సెంటర్ వరకూ వచ్చేశారు చాలా అందంగా, ఖరీదుగా వుంది ఆ ప్రదేశమంతా రాకెఫెల్లర్ల ఐశ్వర్యాన్ని చాటి చెప్పేందుకా అన్నట్లున్న ఆకాశాన్నంటే వైభవోపేతమైన బవనాలు – వాటి మధ్య 'సంకెన్ గార్డెన్'! (దాన్ని వింటర్‌లో 'ఐస్ స్కేటింగ్' సెంటర్‌గానూ, సమ్మర్‌లో అవుట్‌డోర్ రెస్టారెంట్‌గానూ వాడతారు) వివిధ రకాలైన పూలమొక్కలతోనూ, వచ్చేపోయే జన సందోహంతోనూ కన్నుల పండువగా వుంది గార్డెన్

అది భార్గవ్ జిమ్‌ల ఫేవరిట్ ప్లేస్! కంపెనీకి దగ్గరవ్వటంతో వీలున్నప్పుడల్లా వస్తూవుంటారు. ఇద్దరూ ట్యూలిప్స్ బెడ్ దగ్గర దిమ్మమీద కూర్చున్నారు టూరిస్టులతోనూ వాతావరణం వేడెక్కడం వల్ల కొంచంసేపు గడపటానికి వచ్చిన వాళ్ళతోనూ కోలాహలంగా వుంది అక్కడంతా

వాళ్ళిద్దరికీ కొంచం దూరంలో హరే రామ హరేకృష్ణ బృందంవాళ్ళు బక్తిపారవశ్యంతో చప్పట్లు తాళాలూ మోగిస్తూ పాటలు పాడుతున్నారు మగవాళ్ళు కాషాయ రంగు పైజమా, లాల్చీలు ధరించారు ఆడవాళ్ళు అదేరంగు నూలుచీరలు కట్టుకుని తలమీదుగా పైటచెంగు లాక్కున్నారు అందరూ నుదుటన గందపు బొట్లు పెట్టుకున్నారు రోడ్డుమీది జనం కొంతమంది ఆగి మరీ వాళ్ళను కుతూహలంతో చూస్తున్నారు స్థానికులు కొందరు ఈ దృశ్యం మాకు అలవాటే అన్నట్లుగా అటు చూడకుండానే వెళ్ళిపోతున్నారు

ఎంత స్ప్రింగ్ టైమైనా ఇంకా చలి పూర్తిగా పోని ఈ కాలంలో స్వెట్టరైనా

లేకుండా ఆ పల్చటి దుస్తులతో ఎట్లా పాటలు పాడుతున్నారో చూడువాళ్ళు! ఈ కాలంలో హిందువులు కూడా వీళ్ళల్లా గుండ్లు కొట్టించుకుని ఇంత భక్తిగా, ఇంత సింపుల్‌గా వుండరు మీ అమెరికన్లకు ఏ పిచ్చిపడితే అదే! వాళ్ళనే గమనిస్తున్న బార్గవ్ అన్నాడు



అయితే జిమ్ దృష్టి వాళ్ళమీద లేదు. అతను రోడ్డుమీద వచ్చేపోయే కార్లను చూస్తున్నాడు. అక్కడికి దగ్గరలోనే వున్న గరాజ్‌లోకి వెళ్ళేకార్లను గమనిస్తున్నాడు.

"మైగాడ్! ఆ అందాన్ని చూడు! ఇప్పుడే దిగుమతి ఐనట్లుంది. ఆ తళుకు, ఆ బెళుకు, ఆ రంగు! రాణుల్లో మహారాణి లాంటిది! మొన్న ప్రపంచ సుందరుల పోటీలో గెలిచిన అమ్మాయి దీని కాలిగోటికైనా సరిపోదు." విజిలేశాడు జిమ్.

"ఎవరూ? ఏ అమ్మాయి?" అంటూ జిమ్ చూస్తున్న వైపుకి చూశాడు భార్గవ్. గరాజ్ లోపలికి వెళ్తూ అప్పుడే కనుమరుగౌతున్న రోల్సురాయిస్ వెనక భాగం తప్ప ఇంకేం కనిపించ లేదు భార్గవ్‌కి. అప్పుడర్థమైంది జిమ్ మాట్లాడుతున్నది దేన్ని గురించో!

"జీ, అటుచూడు! లుకెట్ దట్ బంజ్ బేబీ!" రోడ్డుమీద వెళ్తున్న విష్ణుచక్రం గుర్తుగల కారువైపు చూపిస్తూ పరవశంగా అన్నాడు జిమ్ మళ్ళీ.

భార్గవ్ తల అటు తిప్పేలోపలే మళ్ళీ విజిల్ వేశాడు.

"ఈరోజు నా పంట పండినట్లుంది! నాఫేవరెట్ కార్లన్నీ ఇటే వెళ్తున్నాయి. ఆ వోల్వో చూడు ఎలా వయ్యారాలు పోతోందో!" కారు ముందు భాగాన హెడ్‌లైట్ల మధ్యగా యజ్ఞోపవీతంలా ఏటవాలు గీత వున్న కారువైపు చూపించాడు.

ఇక భార్గవ్‌లో ఓపిక నశించింది. చిర్రెత్తుకొచ్చింది. "మీ అమెరికన్లకున్న జబ్బే ఇది! కార్లూ, కుక్కల మీదున్న ప్రేమలో, శ్రద్ధలో వెయ్యోవంతు కట్టుకున్న వాళ్ళ మీదుంటే ఈ నాడిలా ఒంటి పక్షిలా ఎందుకు ఆఘోరించేవాడివి?"

మల్లిక

గొణుక్కున్నట్టుగా అన్నాడు

అప్పుడే అటువెళ్తున్న ఇంకో కారు ధ్యాసలో వున్న జిమ్‌కి భార్గవ్ మాటలు వినబడలేదు

వాట్‌మాన్! ఏమిటి నీలో నువ్వే గొణుక్కుంటున్నావ్? అనడిగాడు

అదేమంత ముఖ్యమైంది కాదుగానీ పదపోదాం లంచ్ టైం దాటిపోయి పది నిముషాలయ్యింది

★ ★ ★ ★ ★

సాయంత్రం ఆఫీసునుండి ఇంటికొస్తుంటే సడెన్‌గా గుర్తొచ్చింది మల్లికకు, ఇంట్లో పాలు పూర్తిగా అయిపోయాయని దార్లో వున్న సూపర్ మార్కెట్‌లో ఆగింది

మల్లికలాగే ఒకటో రెండో ఐటమ్స్‌కోసం వచ్చిన వాళ్ళు తప్ప ఎక్కువ మంది లేరు జనం మళ్ళీ వీకెండుకు రావాల్సిన పని తప్పుతుందని పాలతో పాటే మిగతా సరుకులు కూడా తీసుకుని షాపింగ్ కార్ట్‌లో వేసుకుంది మామూలుగా అయితే శనివారం వచ్చి ఆ వారానికి సరిపడా తీసి కెళ్తారు మల్లిక బార్గవ్

కార్ట్ తోసుకుని కౌంటర్ దగ్గరకు వెళ్ళింది లైన్‌లో మల్లిక ముందు ఒకమ్మాయి మాత్రం వుంది ఆ అమ్మాయి కార్ట్‌లోని వస్తువులు తీసి అక్కడున్న పొడువాటి బల్లలా వున్న కన్వేయర్ బెల్ట్‌మీద పెడుతుంటే, కౌంటర్ ముందున్న ఆవిడ ఒక్కొక్క వస్తువు మీది ధరచూసి యాడింగ్ మెషిన్ ద్వారా కూడిక వేస్తోంది

యదాలాపంగా ఆవిడ ముఖం చూసిన మల్లిక ఇండియన్‌లా వుందే అనుకుని కాస్త పరీక్షగా చూసింది ఇండియనే, సందేహంలేదు! క్రొత్తగా చేరినట్లుంది పోయిన వారం వచ్చినప్పుడు ఈవిడ లేదు

మల్లిక ముందరి అమ్మాయి బిల్లు చెల్లించి వెళ్ళిపోయింది తలెత్తి మల్లికను చూసి, కస్టమర్సందర్నీ పలకరించినట్లుగానే నవ్వుతూ 'హలో' అని తన పని తాను చేసుకోబోయేదల్లా ఒక్క క్షణం అలాగే ఆగిపోయిందామె కళ్ళు ఆశ్చర్యంతో విచ్చుకున్నాయి

ఏయ్ మల్లికా! నువ్వా? దాదాపు అరిచినంత పని చేసింది

పరిచితమైన కంఠం, బాష విని ఆశ్చర్య చకితురాలైంది మల్లిక ఆమె ముఖం పట్టి పట్టి చూసింది గుండ్రటి ముఖంలో పెద్ద పెద్ద కళ్ళు బండ పెదవులు ఆ కళ్ళు, ఆ పెదవులు తనకు బాగా గుర్తు ఎవరు? మనస్సు మెదడుతో పెనగులాడుతోంది


క్రమంగా గుర్తు వచ్చింది అంజలి! ఏనాటి అంజలి? మెట్రిక్‌లో క్లాస్‌మేట్ తను బి ఎస్ సి లోకి వచ్చినా అంజలి మెట్రిక్‌లోనే కూర్చుండిపోయింది ఆఖరికి పాసయ్యిందో లేదో ఇప్పుడు గుర్తులేదుగాని తను బి ఎస్ సి రెండవ సంవత్సరంలో వుండగా అంజలి పెళ్ళి చేసుకుని అత్తవారింటికి వెళ్ళిపోయింది ఆ తర్వాత ఇద్దరూ క్రమంగా దూరమైపోయారు

ఎప్పుడైనా పాత స్నేహితులు గుర్తు వచ్చినప్పుడు, ఎక్కడెక్కడున్నారో అని అనిపించినప్పుడు, మనస్సంతా మార్దవంతో నిండిపోతుంది ఎప్పటికైనా, ఎక్కడైనా ఒక్కసారి చూడగలిగితే బాగుండును అనిపిస్తుంది అలా మనస్సంతా స్నేహ మార్దవంతో నిండినప్పుడు జ్ఞాపకాల్లో మల్లిక మనస్సులో మెదులుతుంది అంజలి

అందులోనూ మల్లికకు స్నేహితులు తక్కువ మనస్సుకి దగ్గరగా వచ్చిన వారితో తప్ప పెద్దగా కలవదు జీవితం మొత్తంలో మల్లికకున్న ఇద్దరు ముగ్గురు స్నేహితుల్లో అంజలి ముఖ్యమైనది!

ఏం ఇంకా గుర్తు రాలేదా? నిష్ఠూరంగా అడిగింది అంజలి

ఆలోచనల్లో నుండి తేరుకుంది మల్లిక అనుకోని విధంగా ఇక్కడ నిన్ను చూసి గుర్తుపట్టలేకపోయాను అంజలీ! అదీగాక నువ్వు చాలా మారావు కూడా



స్టోర్ యూనిఫాంలో వేరుగా వుండటం అలా వుంచి మనిషి బాగా లావయ్యింది అందులోనూ అదివరకు ఎప్పుడూ నుదుటన నయా పైసంత బొట్టుతో వుండే మనిషి ఇప్పుడు బోసిగా వుంటే అస్సలు గుర్తుపట్టడం కష్టంగా వుంది ఆ రోజుల్లో, ఆమె బొట్టే అమె ట్రేడ్ మార్కని మగపిల్లలు ఎగతాళి చేసేవాళ్ళు కూడా

అది సరే, ఇంతకాలం తర్వాత చూసి కూడా నన్ను వెంటనే ఎలా గుర్తుపట్టగలిగావు? మళ్ళీ తనే అడిగింది ఆశ్చర్యంగా

అదే నీకూ నాకూ వున్న తేడా! మొదటి నుంచీ నువ్వు నీ తెలివిని పుస్తకాల మీద కేంద్రీకరించి ఫస్టు మార్కులు తెచ్చుకున్నావు నేనేమో మనుషుల మీద కేంద్రీకరించి జీవితంలో రాటుదేలాను అందుకే లెక్కల ఈక్వేషన్లకంటే మనుషుల్ని గుర్తుపట్టటం నాకు సులభం అందులోనూ ప్రాణస్నేహితురాల్ని! గొప్పగా అని మళ్ళీ రహస్యంగా అంది నీ చెంప మీద బ్యూటీ స్పాట్ నిన్ను పట్టి ఇచ్చిందిలే!

వెనక లైన్‌లో వున్నవాళ్ళ ముఖాలలో విసుగుని పసిగట్టి సంబాషణని ఆపేశారు ఇద్దరూ!

అంజలి గబగబా మెషిన్లో బటన్లు నొక్కి కూడటం ముగించింది బిల్లు వెనక ఫోన్ నెంబరు వ్రాసి యిచ్చింది.

తొమ్మిదింటికి డ్యూటీ దిగుతాను ఆ తర్వాత ఇంటికి ఫోన్ చెయ్యి '

ఆ తర్వాత వీకెండు మల్లికా వాళ్ళింట్లో కలుసుకున్నారు అంజలి భర్త పేరు రాజభూషణం యూనివర్సిటీలో ప్రొఫెసర్ వాళ్ళకి ఇద్దరు పిల్లలు చైతన్య సాగర్

ఇక్కడికి రాకముందు టిన్నెసీలో వుండేవారు

ఆయన ఈ వూరొచ్చి సంవత్సరం దాటిపోయింది అక్కడి ఇల్లు అమ్మటం కోసం, పిల్లల చదువులకోసం ఇన్నాళ్ళూ అంజలి అక్కడే వుండిపోయింది నెల క్రిందటే ఇక్కడికి వచ్చింది .

సంవత్సరం నుండీ ఈ వూళ్ళో వుంటూ ఎక్కడా కూడా తటస్థపడలేదు మీరు! అందులోనూ ఇది చిన్న వూరుకూడా రాజభూషణం వంక చూస్తూ అన్నాడు భార్గవ్

'అంతగా ఇల్లు కదిలే మనిషి కాదు లెండి ఎంతసేపూ కాలేజీ, స్టూడెంట్లు, పుస్తకాలు తప్ప ఇంకేం పట్టవు అందులోనూ నేను లేకపోతే ఎక్కడికీ వెళ్ళరు భార్గవ్ ప్రశ్నకు తనే సమాదానమిచ్చింది అంజలి

మిత్రురాళ్ళిద్దరూ ఎప్పటిప్పటివో కబుర్లు చెప్పుకుంటూ కాలమే మర్చిపోయారు పదిహేనేళ్ళ ఎడబాటు వాళ్ళ స్నేహాన్ని అణుమాత్రమైనా సడలించలేదు ఈ మధ్య ఏదో తెలియని ఒంటరితనంతో బాదపడుతున్న మల్లికకు అంజలి తన జీవితంలో మళ్లీ ఆవిదంగా ప్రవేశించటం అత్యంత ఆనందదాయకంగా వుంది

* * * * *

అలవాటు చొప్పున ఉదయమే మెలుకువ వచ్చింది ఆఫీసుకెళ్ళాలి గదా అని బెడ్ దిగబోయిన మల్లికకు ఆ రోజు శనివారం అన్న సంగతి గుర్తొచ్చింది అయినా ఒకసారి మెలుకువ వచ్చినాక ఇక పడుకో బుద్ధికాదామెకు అందులోనూ కర్టెన్లను కూడా లెక్క చెయ్యకుండా సూర్యకిరణాలు దూసుకుని వచ్చి కళ్ళ మీద పడుతున్నాయి వెలుగు ముఖం మీద పడితే మల్లికకసలే నిద్ర పట్టదు

భార్గవ్ గాడంగా నిద్రపోతున్నాడు అతనికి నిద్రాభంగం కలగకుండా నెమ్మదిగా లేచి ముఖం కడుక్కొని క్రిందకు వచ్చింది కాఫీ కలుపుకుని ఇంటిముందు పోర్చ్‌లో వుయ్యాల సోఫా మీద కూర్చుంది

ఎవరో వీకెండున పనిచేసేవాళ్ళు తప్ప వూరంతా ఇంకా నిద్రపోతూనే వుంది మామూలు రోజుల్లో అయితే ఈ సమయానికి వచ్చే పోయే కార్లతో రోడ్లు నిండిపోయి హడావిడిగా వుండేది ఈ రోజు బైట రోడ్లు, గరాజుల్లోని కార్లూ యజమానులతో పాటే విశ్రాంతి తీసుకుంటున్నాయి

లాన్‌లో ఏవేవో పక్షులు గింజలు ఏరుకుని తింటూ కిలకిలలాడుతున్నాయి

అతి ప్రశాంతంగా వున్న ఆ ప్రత్యూష వేళ పక్షుల కిలకిలలూ, అప్పుడప్పుడూ ఆకాశంలో వెళుతున్న విమానాల రొద తప్ప ఇంకే శబ్దమూ వినిపించటంలేదు

మల్లికకు ఆ ప్రభాత సమయమంటే ఎంతో ఇష్టం! ప్రపంచంలోని ఒక భాగం చీకటిలో నుండి మళ్ళీ వెలుగులోకి వచ్చే వేళ మనస్సులోని కటిక చీకట్లను సహితం పారద్రోసి మరో క్రొత్త రోజుకి పునాది వేసే వేళ!

ట్రాష్ పికప్ చేసే అతను ఇంటింటికీ వచ్చి ఇళ్ళ ముందు కట్టిపడేసిన ట్రాష్‌బాగ్స్ ట్రక్‌లో వేసుకుంటున్నాడు

కాఫీ పూర్తి చేసి కప్పు క్రింద పెట్టింది మల్లిక అప్పుడే పేపర్ బోయ్ పేపర్ డ్రైవ్‌వేలోకి విసిరేసి వెళ్ళాడు పేపర్ తెచ్చుకుని మళ్ళీ కూర్చుంది

ఎదురింటి తలుపులు తెరుచుకున్నాయి ఇంటాయన బైటికొచ్చి చుట్టూ చూస్తున్నాడు అతను తన వంక చూడటం గమనించి పలకరింపుగా చెయ్యూపింది మల్లిక ప్రతిగా అతనూ చెయ్యూపాడు

ఆ తర్వాత దొడ్డంతా తిరిగి మొక్క మొక్క దగ్గరా ఆగి ఏమిటేమిటో పరీక్షించాడు ఎండుటాకులు ఒకటీ అరా వుంటే ఏరేశాడు గరాజ్ తలుపులు తెరిచి పార గునపం తీసుకొచ్చి మొక్కల పాదులు వెడల్పు చేశాడు ఆ తర్వాత రెండు చక్రాల బండిలాంటిది తెచ్చి, అందులో ఫర్టిలైజర్ పోసి లాన్‌లో చల్లసాగాడు

అతని ప్రతి ఒక్క పనీ గమనిస్తూనే వుంది మల్లిక ఆ రోజే కాదు సమ్మర్‌లో ప్రతి రోజూ అతనలాగే చేస్తుంటాడు దాదాపు వుదయమంతా అతను తోటలోనే గడుపుతాడు రెండు మూడు రోజులకొకసారి లాన్ కట్ చేస్తాడు రెండు మూడు వారాల కొకసారి ఎరువులు వేస్తాడు వీడ్సు పీకటం ఎండు కొమ్మలు

మల్లిక

విరిచెయ్యటం కిచెన్‌గార్డెన్‌లో మొక్కలకు పందిళ్ళు కట్టటం, లాన్‌కి, మొక్కలకి నీళ్ళు పొయ్యటం – ఈ పనులేమీ లేకపోతే వూరికే తోటంతా చూస్తూ గంటలకొద్దీ గడపటం అతను జాబ్ చేసేది రాత్రి పూటేమో, పగలల్లా ఇంట్లోనే వుంటాడు

ఆ ప్రదేశం మొత్తంలో అతని లానంత ఆకుపచ్చగా, వత్తుగా వుండే లానుగాని, అతని గార్డెన్‌లోని మొక్కలంత ఆరోగ్యమైన మొక్కలుగాని, అతని కిచెన్‌గార్డెనంత పెద్ద గార్డెన్‌గానీ మరే ఇంట్లోనూ లేదని ప్రతీతి!

ముఖ్యంగా మల్లికావాళ్ళ లాన్ బహు పల్చగా, దాదాపు ఎండు గడ్డిలా వుండటం కద్దు! ఆ నేబర్ హుడ్‌లో ఒక జోక్ కూడా వుంది ఫలానా ఇండియన్ ఇంటికి వెళ్ళే దారేదని రోడ్డు మీద ఎవరినైనా అడిగితే, ఈ క్రింది విధంగా సమాధానం చెబుతారట –

ఇలాగే డ్రైవ్ చేసుకుంటూ పోతే ఏ ఇంటిముందయితే లాను బీడులాగా వుంటుందో, ఏ ఇంటి పరిసరాలలో మసాలా ఘుమ ఘుమలు గాలిలో తేలి వస్తాయో అదే ఇల్లు!


తోట పని మీద ఎదురింటతనికున్న శ్రద్ధ చూస్తే మల్లికకు చాలా ముచ్చట ఎంత మంచి వ్యాపకమో! ఇటు ఆరోగ్యానికి ఆరోగ్యము, అటు అందానికి అందమూను కూరగాయల ఖర్చూ తగ్గుతుంది మనిషి చూడు కడ్డీలాగా ఎలా వుంటాడో? కాలేజీలో చదువుకునే పిల్లలున్నారంటే నమ్మబుద్ధి కాదు దూరానికి అతనే కాలేజీ కుర్రాడిలా వుంటాడు భార్గవ్‌తో అంటుంటుంది

నెలకొక్కసారి లాన్ కట్ చెయ్యటం, సీజన్‌కొక్కసారి ఎరువు వెయ్యటమే గగనం భార్గవ్‌కి అందుకే అస్తమానం ఎదురింటతను తోటలో పనిచెయ్యటం చూస్తే అతనికి ఒళ్ళు మంట ఇంట్లో సుఖం లేకనేమో ఇలా బైట గాలి పీల్చుకుంటున్నాడు మానవుడు! లేదా వేపకాయంత వెర్రయినా అయివుండాలి లేకపోతే లాన్‌కి రెండు వారాలకొకసారి ఎరువెయ్యటమేమిటి – ఒక పక్కన పొలాల్లో వెయ్యటానికి ఎరువుల్లేక దేశాలకు దేశాలే మాడిపోతుంటే? ఈ అమెరికన్లు ఒక్క లాన్లకి వాడే ఎరువులతో మనదేశం మొత్తంలో పంట పండించవచ్చుట తెలుసా?

నవ్వొచ్చింది మల్లికకు ఉరుమురిమి మంగలం మీద పడ్డట్టు ఇండియాలో పొలాలకు ఎరువులు లేకపోతే ఎదురింటతని మీద విరుచుకుపడటం ఏం న్యాయం?

సూర్యుడు నెమ్మదిగా పైపైకి వస్తున్నాడు ఎండ చురుక్కుమని ముఖానికి తగులుతోంది ఇక ఇంట్లోకెళ్ళాలని లేవబోయిన మల్లిక చటుక్కున ఆగి పోయింది ఆనందంతో ఆమె గుండె ఒక్క క్షణం ఆగినట్లయ్యింది

స్టెఫనీ ఇటే పరిగెత్తుకుంటూ వస్తోంది గబుక్కున లేచి ఎదురెళ్ళిన మల్లిక చేతుల్లోకి వాలిపోయింది పరిగెత్తుకుంటూ రావటంతో ఆయాసంతో



రొప్పుతూ కాస్సేపు అలాగే వుండిపోయింది స్టెఫనీ

అలాగే ఎత్తుకుని తీసికెళ్ళి వుయ్యాల్లో తన పక్కన కూర్చోబెట్టుకుంది మల్లిక

బుగ్గల మీద రాస్తూ ఎప్పుడొచ్చావ్ స్వీటీ? ఇంత ప్రొద్దున్నే లేచావేం? అడిగింది

రాత్రి మమ్మీ, నేనూ వచ్చాం కాళ్ళాడిస్తూ అంది స్టెపనీ

బ్రేక్‌ఫాస్ట్ తిన్నావా? అనుమానంగా అడిగింది మల్లిక

లేదు లేవగానే వచ్చేశాను

మమ్మీవాళ్ళకు చెప్పే వచ్చావా? అడిగింది కాని మల్లికకు తెలుసు చెప్పకపోయినా వాళ్ళకి తెలుసని

లోపలికెళ్ళి కార్న్‌ఫ్లేక్స్‌లో పాలు పోసి తీసుకొచ్చి ఇచ్చింది నాప్‌కిన్ బిబ్‌లాగా మెడకు కట్టింది

గాజు గిన్నె ఒళ్ళో పెట్టుకుని స్పూన్‌తో నెమ్మదిగా తినటం మొదలెట్టింది స్టెఫనీ

మాట్లాడకుండా స్టెఫనీ వంకే చూస్తూ కూర్చుంది మల్లిక

మొదటిసారి స్టెపనీని చూట్టం, ఆ తర్వాతి సంఘటనలు వరసగా జ్ఞాపకం వచ్చాయి

క్రితం సమ్మర్‌లో ఒక రోజు చెట్లకు నీరు పోస్తోంది మల్లిక

చెట్ల వంకే చూస్తూ హోజ్‌తో నీళ్ళు పోస్తున్నదల్లా వెనక 'హలో' అన్న మాట వినబడి తిరిగి చూసింది

ప్రక్కింటి లిలియన్, ఆమె ప్రక్కన రెండేళ్ళ పాప నిలబడి వున్నారు

'హలో' అని నవ్వింది మల్లిక

నా మనవరాలు స్టెపనీ అఫ్‌కోర్స్ నా స్వంత మనవరాలు కాదనుకో! రాన్ కూతురి కూతురు నిన్ను తోటలో చూసి ఇటు లాక్కొచ్చింది

రాన్‌కి రెండవ భార్య లిలియన్ లిలియన్‌కి పిల్లలు లేరు రాన్ మొదటి పెళ్ళి ద్వారా పుట్టిన పిల్ల స్టెఫనీ కొంచెం ఆలోచిస్తే తప్ప మల్లికకు ఇప్పటికీ ఇక్కడి బంధుత్వాలు చప్పున అర్థంకావు స్టెప్ ఫాదర్ స్టెప్ మదర్ స్టెప్ చిల్డ్రన్, స్టెప్ గ్రాండ్ చిల్డ్రన్, స్టెప్ ఇన్‌లాస్ – ఇలా రకరకాల స్టెప్‌లు వినపడుతుంటాయి తరచుగా!

హౌ ఆర్ యు స్టెఫనీ? అంటూ చెయ్యి చాచింది మల్లిక తన చిన్నారి గులాబిరంగు చేతిని మల్లిక చేతిలో వుంచి నవ్వింది స్టెపనీ

నవ్వుతున్న స్టెఫనీ కళ్ళ వంకే తదేకంగా చూసింది మల్లిక

నవ్వుతుంటే ఆ పిల్ల కళ్ళు లైటు వెలుగులో మెరుపులు వెదజల్లే నీలాల్లా మరింత కాంతితో ప్రకాశిస్తున్నాయి! మల్లిక అంత ముదురు నీలం రంగు కళ్ళనిగాని, కళ్ళల్లో అంత కాంతిని గాని అంతకుముందెన్నడూ చూసి వుండలేదు

మంత్రం వేసినట్లు అలాగే చూస్తున్న మల్లిక, నీ పేరేమిటని స్టెపనీ అడిగేసరికి వులిక్కిపడి చూసింది

మల్లిక నవ్వుతూ అని వాటర్‌హోజ్ చేతిలోకి తీసుకుంది

మల్లీ! ఏం చేస్తున్నావ్?' స్పష్టంగా మాట్లాడే ఆ పిల్ల తీరుకి ముగ్ధురాలైంది మల్లిక

చెట్లకు నీరు పోస్తున్నాను


కాస్సేపు మల్లిక చేసే పని వంకే చూసింది స్టెఫనీ

మల్లీ! ఏం చేస్తున్నావు? మళ్ళీ అడిగింది


మళ్ళీ చెప్పింది మల్లిక

'మల్లీ అంటూ స్టెఫనీ మళ్ళీ మొదలు పెట్టబోతుంటే లిలియన్ అందుకుంది ఇదొక పెద్ద సోది బుచ్చి! చెప్పేవాళ్ళుండాలే గాని అడిగిందే పదిసార్లు అడుగుతుంటుంది డోంట్ మైండ్ హర్ మల్లీ! మల్లికతో అని, పోదాం పద స్టెఫనీ, నీ డిన్నర్ టైమయింది అని ఆ పిల్ల చెయ్యి పట్టుకుని ఇంట్లోకి తీసికెళ్ళింది

(ఇంకా ఉంది)



మీ అర్ధాంగిని తనగురించి ఒడగండి కొంచెంకూడా వినోదం/
లేకపోతే మీ భార్యకుకూడ జీవితం విసుగు అనిపిస్తుంది దీని
నివారించాలంటే ఒక టీవి కొనండి ప్రతిరోజూ ఆమె సినిమా
పాటలు, నృత్య కార్యక్రమాల్ని, సినిమాలను నాటకాలను
చూసి ఆనందించగలరు ఇంతకన్న మంచి కానుక మీ భార్యకు
యివ్వగలరా? మీకు ఏమైనా సందేహం ఉంటే టీవి ఉన్న మీ
పక్కింటి ఆయనను అడగండి ఈ రోజే టీవి కొనడానికి
బహుశా యింకా చక్కటి కారణం చెబుతారు
ఇప్పుడు మీరు ఏదో ఒక టీవి
కొనేముందు దానికి మంచి నమ్మకమైన పేరు ఉన్నదో లేదో
చూడండి వార్తలు చదివే వ్యక్తి కనురెప్పలమీద ఉన్న
వెంట్రుకలు సైతం స్పష్టంగా మీరు చూడగలగాలి
సాలిడైర్‌లో మీరు చూడగలుగుతున్నట్టుగా బొమ్మ అంత
స్పష్టంగా కనపడాలని మీరు పట్టుబట్టాలి సాలిడైర్ ఉన్న
ఎవరినైనా కూడా అడగండి ఈనాడు అందరూ ఆ టీవినే
ఎందుకు కావాలనుకుంటున్నారో అప్పుడు మీకు అర్థమవుతుంది



Solidaire

-that seldom fails!

Insight DE 189

మైనస్ ఇంటూ మైనస్...?

శ్రీమతి అయ్యగారి వెంకట సత్యవతి

అది రోహిణికార్తె పగలు పదకొండు గంటల సమయం సూర్యభగవానుడు తన తీక్షణమైన దృక్కులను నలువైపులా ప్రసరించేసరికి భయపడిన మానవాళి రోడ్డు యెక్కేందుకు వెనకాడుతూ, తప్పని పరిస్థితిలో ఒకటీ, అరా, బయటపడుతూ, మొత్తానికి నిర్మానుష్యంగానే ఉందనిపిస్తున్నారు

వెంకట్రామయ్యగ్గారు దేవుని గదిలో జపం చేసుకుంటున్నారన్న మాటేగానీ ఆయన మనస్సు వ్యాకులపాటుతో కలవరపెడుతూ ధ్యానాన్ని చెదరగొడుతోంది ఎంత వద్దనుకున్నా మాటి మాటికీ తను చేసిన తప్పిదం తనని వెక్కిరిస్తూ పరిహాస నృత్యం చేయడంతో తల్లడిల్లి పోతున్నారాయన ప్రస్తుత పరిస్థితిలో తను చేయవలసిందేదో, చేయకూడనిదేదో తెలియని అయోమయంలో కొట్టుకుపోతున్నారు ఆయన మనఃక్లేశాని కంతటికీ కారణభూతురాలయిన కాగితం సావిడి గదిలో బల్ల మీద రెప రెపలాడుతోంది ఆయన మనస్సులాగే ఇంక తనవల్ల కాదని నిర్ధారణకొచ్చిన వెంకట్రామయ్య గారు చప్పున పీట మీంచి లేచి భుజాన కండువా దులిపి పూజ గదిలోంచి బయటపడ్డారు ఆ కాగితం తనని చూచి నవ్వుతున్నట్టనిపించి పెద్ద పెద్ద అంగలతో సావిడి గదిలోకి ప్రవేశించి ఆ కాగితాన్నందుకుని చింపి ప్రోగులు పెడదామనుకునేంతలో బార్య సరస్వతమ్మగారు ప్రక్కింట్లోంచి రావడం, చేతిలో కాగితాన్ని ప్రశ్నార్ధకంగా చూసిన అవిడ, బర్త వింత వైఖరి గమనించి, తెల్లబోతూ చింపబోతున్న ఆయన చేతులని చటుక్కున ఆపి వేసి కాగితాన్నందుకుని చరచర వంటింటికేసి నడవడం క్షణాలలో జరిగిపోయింది

కొంగు చాటున అప్పుగా తెచ్చిన గిన్నెడు బియ్యం క్రింద పెట్టి, అదిరే గుండెలతో ఆ వుత్తరాన్ని చదువుతున్న సరస్వతమ్మ గారి పెదవులు అదురుతూంటే, కళ్ళు శ్రావణ మేఘాలే అయ్యాయి మసకబారుతున్న వుత్తరాన్ని పదే పదే చదువుతూ వణికే చేతులతో బాధగా ఆ కాగితాన్నే తన కుమారునిగా బావించి నిమురుతూ బాబూ ఎందుకిలా చేశావూ? మేమేమయి పోవాలనుకున్నావురా? నీ ఒక్కడి సుఖంతోనే సరిపెట్టుకో చూసావురా కన్నా! ఇంతటి స్వార్ధం


కరడుగట్టిన పాషాణ హృదయం నీకున్నాయని ముందుగా తెలిసి వుంటే మాకీ క్షోభ వుండునా? మూగగా తనలో తనే కుమిలి రోదిస్తున్న ఆమె భుజంపై వణుకుతున్న చేయి పడటంతో చప్పున కళ్ళు తుడిచేసుకుని లేని నవ్వు తెచ్చి పెట్టుకుంటూ ఒక్క క్షణంలో అన్నం వండేస్తాను మీ కిష్టమని జానకమ్మగారు లేత దొండకాయలు అప్పటికప్పుడు పాదునుండి కోసిచ్చింది అన్నయ్యగారికిష్టం కదా! వండి పెట్టండి అంటూ మీరీలోగా భగవద్గీత పారాయణ చేసుకుంటూండండి అనేసి గబగబ అక్కడ్నించి నిష్క్రమించబోయిందామె భార్యనే నిశితంగా పరికిస్తున్న వెంకట్రామయ్యగారు నిర్లిప్తంగా నవ్వుకున్నారు

సరసూ ఎందుకొచ్చిన దాగుడుమూతలే యివి? నీ మనస్సు సముద్ర ఘోష పెడుతూంటే ప్రశాంత వదనాన్ని యెలా వ్యక్తం చేయగలననుకున్నావు? పిచ్చిదానా మనం మానవ మాత్రులం మన ముఖమే మన మనస్సుకి దర్పణం వంటిదని తెలీని పసివాళ్ళమా మనం ఒకర్నొకరు మభ్యపెట్టుకో జూడటం అనవసరం మనస్సు విప్పి బాధ వెళ్ళగ్రక్కుకుంటే తెరిపిన పడతామనే యిలా నీ కోసం వంటింట్లోకి పరుగెట్టుకు వస్తే నీవేమో పలాయన మంత్రం పాటిస్తున్నావేమిటే ఆర్ద్రత నిండిన స్వరంలోంచి గాద్గదికంగా మారుతున్న ఆయన మాటలు విని చివ్వున తలయెత్తి బర్త ముఖంలోకి బేలగా చూస్తూ ఏమండీ! అంటూ సుడిగాలితో ఆయన వడలిన బాహువల్లరిలోకి దూరిపోతూ చిన్నపిల్లలా వెక్కి వెక్కి యేడ్చింది అవిడ బార్యని సముదాయిస్తూ మౌనంగా దుఃఖాన్ని దిగమ్రింగుకున్నారాయన కొద్ది క్షణాలు గడిచాయి తేలికపడ్డ హృదయం స్థానే రోషం వుక్రోషం పెల్లుబికిరావడంతో భర్త కౌగిలి నుండి విడివడి రుద్రకాళే అయింది ఆవిడ

ఆ వెదవ ఆ త్రాష్టుడు ఎంత ద్రోహం చేశాడండి తల్లి రొమ్మును తన్నిన దౌర్భాగ్యుడు ఏనాడయితే మనం లేమనుకుని వాడి దారి వాడు చూసుకున్నాడో అదే క్షణాన వాడు మనకు చచ్చినట్లే లెక్క ఎంత తెలివితక్కువగా మనం బాదపడ్డామో తల్చుకుంటుంటే రోత పుడుతోంది పాముకి పాలు పోసి పేంచిన చందాన వాడిని పెంచాము వాడ్ని గురించి దిగులుపడటం అవివేకం అంటూ పూనకం వచ్చిన దానిలా ఆవేశపడుతున్న ఆమెనిమందలిస్తున్నట్లు ఆవిడ నోటిపై చేయి వుంచేరు

సరసూ! తెలివి మీదే మాట్లాడుతున్నావా! ఎంత చెడ్డావాడు మన బిడ్డ మన రక్తం పంచుకు పుట్టిన పుత్రుడు వాడి క్షేమం కోరవలసింది పోయి నోటికి వచ్చినట్లు తిట్టటం సబబుగా వుందా? నిజం చెప్పు మనకు 'వాడు చచ్చినట్లే లెక్క' అని మనస్ఫూర్తిగా అనగలుగుతున్న మాటలేనా అవి తప్పు పిల్లల అబివృద్ధి నాకాంక్షించే తల్లిదండ్రులనవలసిన మాటలు కావవి ఒకనాడు కన్ను మిన్ను కానని దురహంకారంతో హద్దులు మీరి కన్న కూతురినే నోటికి వచ్చినట్లు తూలనాడిన నన్ను ఏ తండ్రీ అనకూడని మాటలతో దుర్భాషలాడిన నన్ను ఛీదరించుకున్నావు నా కూతురు ఏహ్య బావంతో ఒక్క చూపు విసిరింది మర్చిపోయావా సరసూ! ఎవరయితే నెత్తి మీద రాయి పెడతారని బావిస్తూ వున్నదంతా వూడ్చి పెట్టి అంచెలంచెలుగా శిఖరాగ్రానికి ఎక్కించానో ఆ సుపుత్రుడు మనలని అగాదంలోనే వుంచి నవ్వులపాలు చేశాడు పైగా 'అత్తవారింటికి పోయే కూతుళ్ళని ఆదుకోవలసిన ఆర్ధికంగా ముచ్చట్లు జరిపించాల్సిన పని లేదంటూ అదంతా బూడిదలో పోసిన పన్నీటి ప ... న దండగ' అని నిర్లక్ష్యం చేసి గాయపరచేనో ... నకింక గతి 'అయ్యారు ఇదిగో ఇంకో వుత్తరం ... పదిలంగా, అపురూపంగా, యింకా చెప్పాలంటే ప్రాణ సమానంగా బొడ్లో దోపుకున్నాను ఈ వుత్తరం ఎక్కడ్నుంచో తెలుసా? ఆనాడు తూట్లు పొడిచే మాటలతో నేను గాయపరచిన నా కూతురు శారద తల్లి దగ్గర్నుండి అంటూ మరొక్క క్షణం అక్కడ నిలువలేనట్లు షర్ట్ వేసుకుని చెప్పులు తొడుక్కుని గబగబ వీదిలోకి వెళ్ళిపోయారు వెంకట్రామయ్య గారు నిశ్చేష్టురాలై వెర్రిగా చూస్తుండి పోయిన సరస్వతమ్మ యీ లోకంలోకి వచ్చినట్లయి చేతిలో బర్త కుక్కి వెళ్ళిన మరో


వుత్తరాన్ని ఆతృతగా చదువుకోసాగింది అక్షరాల వెంట కళ్ళు చకచక పరుగు తీస్తుంటే ఉద్వేగానికి తట్టుకొనేరక మనస్సు యెగిరెగిరి పడుతోంది శారద వుత్తరంఆసాంతం చదివిన సరస్వతమ్మ గారు గాడంగా నిట్టూర్చారు ఒక చేతిలో కూతురి సుదీర్ఘ వుత్తరం మీకేం పర్వాలేదు నేనున్నానంటూ ధైర్యం చెబుతూంటే వుబ్బి తబ్బిబ్బవుతున్న ఆవిడకి క్రిందనే అతి గారాబంగా పెంచిన ఒక్కగానొక్క ముద్దుల తనయుడు శేఖర్ వుత్తరం కంటకప్రాయంగా తోచి చటుక్కున దాన్ని అందుకుని ముక్కలు ముక్కలు చేశారు వుత్తరాన్నయితే ముక్కలు చేయగలిగారు కానీ అందులోని విషయాలని తుడిచి పెట్టలేకపోయారు వద్దనుకున్న కొద్దీ శేఖర్ వుత్తరం మనస్సులో మెదులుతూ కకావికలయిపోతున్నారు ఆవిడ



కాన్పూరు
12 10 84

పూజ్యులైన నాన్నగారికి!

శేఖర్ నమస్కరించి వ్రాయునది నేనిక్కడ మా మానేజింగ్ డైరెక్టర్‌గారి కూతురు సుషమా అగర్వాల్‌ని వివాహం చేసుకున్నాను మీ ఆమోద ముద్ర యెలాగూ వుండదన్న నమ్మకంతో నా మనస్సును ముందుగా పాడు చేసుకో నిచ్ఛగించక మీకు ముందుగా తెలియపర్చలేకపోయినాను నేనేదో కృతఘ్నుడ్ని అనీ, మిమ్మల్నేదో అన్యాయం చేశానని తలపోస్తే దానికి నేను బాధ్యుడ్ని కాను నన్ను అష్టకష్టాలు పడి, వున్న యిల్లు అమ్మి ఐ ఐ టి లో చేర్పించి నన్నొక ఇంజనీర్‌ని చేశారు కాదనను అయితే ఒక వ్యక్తి పురోబివృద్ధికి కారణం కేవలం అవకాశాలు వుండగానే సరిపోదనీ, దానికి తగ్గ కృషి వుంటేనే రాణిస్తాడనీ మీకు చెప్పనవసరం లేదు మీరు యింటిని అమ్మి చదివించినందుకు బాధపడవలసిన పనిలేదు ఏమంటే చివరికి ఆ యిల్లు నాకే చెందుతుంది కదా! అది ముందుగా నా భవిష్యత్‌కి బంగారు బాట నేర్పరిచేందుకు వుపయుక్త మయింది కనుక మీరిందులో పెద్దగా విచారించవలసిన పనేముంది? అది మీ దర్మం కూడ నామీద యేదో పెట్టుబడి పేట్టేసి దానిమీద జీవితాంతం లాభం గడించేయాలన్న వుద్దేశ్యం



శ్లాఘనీయమయింది కాదు నా జీవితం నాకు నచ్చిన రీతిలో మలుచుకునే స్వాతంత్ర్యం, హక్కు నాకున్నాయి ఒకరి యిష్టాలకి కట్టుబడి నా మనస్సుని చంపుకోనేరను మా మానేజింగ్ డైరెక్టర్‌కి


నా మీద మంచి గురి వుంది భవిష్యత్తులో మంచి పురోభివృద్ధిని సాధించగల బ్రిలియంట్‌ననే విశ్వాస మేర్పడింది దానికి తగ్గ రాచబాట నేర్పరచేందుకే ఆయన తన కూతుర్ని నాకిచ్చి వివాహం జరిపించారు నేనిక్కడ యెక్కువ కాలం వుండబోను ఫారిన్ కంట్రీస్‌కి పంపే వుద్దేశ్యంలో వున్న మా మామగారి ఆశయాలకు ప్రతీకని స్వార్థపరుడ్నని తిట్టుకున్నా నాకేం బాధలేదు ఈ లోకంలో స్వార్థం లేని జీవి లేదు మీ కొచ్చే పెన్షన్‌తో మీ యిద్దరి జీవితాలు వెళ్ళమార్చటం కష్టం అనే సంగతి నాకూ తెలుసు ప్రస్తుతం మంచి హోదాగల వుద్యోగంలో వున్నా– నాకు డబ్బు చాలా అవసరం నా ఆశయం నెరవేరి నిలద్రొక్కుకున్న నాడు మీ ఋణం వుంచుకోను అప్పటి వరకూ మీ యిద్దరి జరుగుబాటుకి కాగల ఖర్చుని అక్క శారద, చెల్లెలు వసుంధర భరించే యేర్పాటు చేసుకోండి అది అప్పుగానే తీసుకోండి అణాపైసలతో సహా తర్వాత నేను తీరుస్తాను అయితే మీ శేష జీవితాన్ని నా దగ్గర వెళ్ళమార్చుకునే అవకాశాన్ని మీకు కలిగించలేక పోతున్నానని తెలియపర్చుటకు విచారిస్తున్నాను కారణం నా భార్య పరభాషది కావడమే అనుకుంటే అది పొరపాటు ఒక తరానికి మరో తరానికి భేదాభిప్రాయా లుండటం అతి సహజం ఒకర్నొకరు తమ వ్యక్తిత్వాలను చంపుకుంటూ తలఒగ్గుతూ బ్రతకడం నా దృష్టిలో

మైనస్ ఇంటు మైనస్....?

హేయకరం నావల్ల యిదైనా ఆశాభంగం పొందివుంటే క్షంతవ్యుడ్ని

ఇట్లు,
మీ కుమారుడు,
చంద్రశేఖర్

విరక్తిగా నవ్వుకుంది సరస్వతమ్మ 'బాబూ!కన్నబాబూ! బాగా బుద్ధి చెప్పావురా! నీదంతా ఆధునికత ఒంట బట్టించుకున్న యువకరక్తం మా వయస్సు వచ్చిననాడు, మేము దేనికోసం తపించిపోయామో గ్రహించిననాడు, నీ కంటికి కనబడమన్నా కనిపించని లోకాలను చేరుకుంటామురా! మా యిద్దరి కడుపులు నింపుకుందుకి 'దేహి' అని అల్లుళ్ళని యాచించమని యిచ్చిన నీ సలహాకి జోహార్లు బాబూ! 'కన్న తలిదండ్రుల ఋణం తీర్చేసుకుంటాను అది కూడ అప్పు తీర్చి' అంటున్న నీ అతి తెలివికి నవ్వాలో యేడవ్వాలో అర్థమవడం లేదురా నాన్నా! అనుకుంది కంట తడిపెడుతున్న తల్లిని చూసి ఎందుకమ్మా బాధపడుతున్నావు? మేము లేమూ? కూతుళ్ళ నెందుకమ్మా వేరుగా తలుస్తారు? అని ఆవేదన చెందుతూ పూరడిస్తున్న శారద ఉత్తరం లోంచి కనిపించి, జాలిగా చూసినట్లనిపించి వులిక్కిపడ్డారు ఆవిడ



అమలాపురం
16–10–84

పూజ్యులైన నాన్నగారికి!

శారద నమస్కరించి వ్రాయునది ఉభయకుశలోపరి నాన్నా! ఈసరికి 'కన్నబాబు' వ్రాసిన వుత్తరం మీకు అంది వుంటుందని, మనఃక్లేశంతో తల్లడిల్లి పోతూంటారనీ గ్రహించి యిది వ్రాస్తున్నాను శేఖర్ చేసిన పని పెద్ద షాక్‌లాంటిది కాదనను కాని నాన్నా! నేను సమయానికి దెప్పుతున్నానేమోనని భావించక ఒక్కటి గుర్తు తెచ్చుకోండి ఒకానొక సమయంలో మీ పరుష వాక్యాలని సహించనేరక, శేఖర్ మీద నేను వెలిబుచ్చిన అభిప్రాయం నేడిలా నిజరూపం దాల్చడం నాకేమంత ఆశ్చర్య మనిపించలేదు అతి గారాబంతో, ఒక్కగా నొక్క మగపిల్లడన్న వెర్రి మమకారంతో, శేఖర్‌లోని మనిషిని మీరు గుర్తించకున్నా, చిన్నప్పట్నుంచీ వాడిలోని చురుకుతనం, తెలివి తేటలతో బాటు పెంచుకుంటున్న స్వార్థపు టాలోచనలని అక్కగా గుర్తించ గలిగాను ఏది ఎలా జరగాలో చూస్తుండటం మినహా చేయగలిగింది లేదన్న నిస్సహాయ స్థితిలో వున్న ఆడకూతురిని ఆడపిల్లంటేనే చిరాకుతో కూడిన ఏవగింపుతో ఆమడదూరం పరుగెట్టే, మీకు, నా మనస్సు విప్పి చెప్పగలిగేటంత చనువుని పెంచుకోలేకపోయాను పుట్టుకతోనే 'మైనస్' అని ముద్రింపబడిన మా అక్కా చెల్లెళ్ళు మీ చెంతకు చేరేందుకు భయపడటంలో వింత లేదు ప్రతీ నిమిషం లాభనష్టాల బేరీజుతో మగ, ఆడపిల్లలని వ్యత్యాస దోరణిలో పెంచుకొచ్చిన మీ ముందు పెదవి కదప సాహసించలేకపోయాను

నాన్నా! జరిగిందేదో జరిగిపోయింది కూతుళ్ళు తమ బిడ్డలనే గుర్తించి, వారిని పరాయి వారుగా చూడక, వారి సంపాదన వాడేందుకు వారి ఆలనా, పాలనలో జీవితం వెళ్ళబుచ్చేందుకు సంకోచించక నిరభ్యంతరంగా, నిర్భయంగా మనుగడ సాగించిననాడు ఆ తలిదండ్రు లిలాంటి మనోవేదనకి గురికావలసిన అగత్యం వుండబోదని చెప్పగలను అప్పుడింక మగ, ఆడ వ్యత్యాస దోరణి నవలంబించవలసిన పనిలేదు ఎవరి పరిస్థితనుకూలంగా వుంటే వారు నిస్సంకోచంగా తలిదండ్రులను వృద్ధాప్యంలో ఆదరించవచ్చును దానికి కేవలం మగ బిడ్డడే బాధ్యుడన్న నియమం సడలిననాడు మన మనో దౌర్బల్యం సమూలంగా నాశనమవగలదు ఇంతకీ ఇదంతా యెందుకు వ్రాస్తున్నానో మీరు గ్రహించే వుంటారు శేఖర్ చేసిన పనికి మీ అల్లుడు చాల బాధపడ్డారు అంతేకాదు, మిమ్మల్ని మా అత్త మామలలో చూసుకుంటు వినయ విధేయతలతో నడుచుకుంటున్న నేనంటే వారికి ప్రాణం అందుకే


మళ్ళీ మళ్ళీ తిరిగి చూస్తారు జనం
సూపర్ రిన్ తో తళతళలాడే
ఆ తెల్లదనం
SUPER
RIN
STRIKES WHITER
సూపర్ రిన్ తో తళతళలాడే తెలుపు
మరే ఇతర డిటర్జంట్ బిళ్ళ లేదా బార్ కంటే తెలుపు.
హిందుస్థాన్ లీవర్ వారి విశిష్ట ఉత్పత్తి

వెంటనే మీ యిద్దరినీ వచ్చెయ్యమనీ 'కలిగినంతలో నే కలో గంజో త్రాగుదాం మా ముసలాళ్ళకి ముసలాళ్ళు తోడు, కాలక్షేపం' అన్నారు మా అత్త గారు, మావగారు బగవత్ కృపవల్ల తలదాచుకునేందుకో పెద్ద యిల్లు, తినేందుకో నాలుగెకరాల మాగాణీ పొలం వున్న యింట నేనున్నానంటే దానికి కారకులు మీరేకదా! మనకే లోటులేదు వాడి అమ్మా నాన్నలం మేమున్నట్లే, మీ అమ్మా, నాన్న లిక్కడ వుంటే వచ్చే నష్టమేముంది?

సరదాగా మేము నలుగురం కలిసి తీర్థయాత్రలకి పోయివస్తాము ఒంట్లో ఓపిక వున్ననాడే నాలుగూ చుట్ట బెట్టాలి ఆ తర్వాత యెటూ కదలలేం కదా! అంటూ ఒకటే హడావిడి పెట్టేస్తున్నారు మీ అల్లుడయితే ఏమోయ్ వ్రాశావా రమ్మనమని? నీకేకాదు అత్త మామలని కంటికి రెప్పలా చూడటం వచ్చునుకునేది నాకూ వచ్చు అంటు ఆయన నన్ను నిలవనీయడం లేదు కాబట్టి యీ వారంలో ఆయన పని తెములుచ్చుకున్న వెంటనే మేమే బయల్దేరి వస్తున్నాము కూతురి యింట శేష జీవితం గడపాల్సి వచ్చిందనే న్యూనతా బావాన్ని చెరిపి వేయండి కృతఘ్నుల్లాంటి కొడుకు లున్నచోటే మానవత్వం గల అల్లుళ్ళూ వుండగలరు నాన్నా! మనం జన్మ నిచ్చిన సంతానమందరూ సమానమే అనుకుంటే సిగ్గు పడవలసిన అవసరమే రాదు కూతురి యింట గడిపేందుకు

నాన్నా! మరో చిన్న విషయం చెల్లి వసుంధర ప్రేమించి పెళ్లి చేసుకుని మీకు దూరమయినా నా కెప్పుడూ సన్నిహిత్వంగానే వుంది అది కూడా యిక్కడే వుందని మీకూ తెలుసు ఈ కాలంలో ఇంకా యీ లేనిపోని పట్టింపులు ఎందుకు నాన్నా! 'శాఖ' వేరన్న మాటేగానీ మీ రెండో అల్లుడూ మన కులంవాడే కదా ఆ మాటకి వస్తే వర్ణాంతర వివాహాలని కూడా ఆమోదించే వారున్నారు కాదా! శేఖర్ యేకంగా భాషాంతర వివాహాన్నే చేసుకుని మనల్నందర్నీ కాదనుకుని వదిలించుకు పోయేడే వాడికంటే వసుందర నయం కదూ! మనకోసం ముఖ్యంగా మీకోసం ప్రాకులాడుతోంది దురదృష్టవంతురాలు అటు అత్త మామలు కూడ లేరు దానికి వున్న ఒక్క వదినగారు 'దుబాయ్'లో వుంటోందిట మేము ఆసరాగా వున్నా మిక్కడ పదిరోజుల క్రితమే పండంటి బాబుని కన్నది ఆఫీసుకి శలవు పెట్టేసింది అతను అంటే మీ చిన్న అల్లుడు వంట, ఆఫీసు పనితో సతమత మవుతూంటే చూడలేక మా అత్తగారు మందలించి యింటినుంచి కారియర్ పంపే యేర్పాటు చేసేరు అసలు మా యింటికే వచ్చెయ్యమని పిలిస్తే అబిమానం గల వాళ్ళిద్దరూ ససేమిరా రామన్నారుట మా పాట్లేవో మేము పడతాం పిన్నిగారూ! కావలసిన మా అత్త మామలే వదులుచ్చుకుంటే మీ కెందుకండీ బాబూ మా

మైనస్ ఇంటు మైనస్....?

అవస్థలు అమ్మ, నాన్నలని , చిన్నతనంలో నే పోగొట్టుకున్న దురదృష్ట వంతుడికి పెన్నిధిలా దొరికేరు మీరు, బాబాయిగారు , మీ ఆదరాభిమానాలు చాలు అంతకంటే అత్యాశకి పోను అన్నాడుట కృష్ణమూర్తి నాన్నా! నీవు నిజంగా అదృష్టవంతుడివి నిన్ను, అమ్మని, పువ్వుల్లో పెట్టి చూసుకునేందుకు రెండు కళ్ళల్లాంటి యిద్దరు ఆడపిల్లలం వున్నాము రత్నాల్లాంటి యిద్దరు అల్లుళ్ళు వున్నారు మీ స్నేహం కోరుతూ తపించిపోతున్న మా అత్తమామ లున్నారు ఇంకేం కావాలి నాన్నా? నీ కింక లోటేమిటి? ఒక్క శేఖర్ కాదన్నాడని కృంగిపోవలసిన దౌర్భాగ్యం మీకు లేదు వాడినుండి పైసా ఆశించవలసిన నికృష్ట పరిస్థితి మీకు లేదు అప్పుగా మిమ్మల్ని పోషించమని సలహా యిచ్చిన నీచుడి గురించి బెంగటిల్లవలసిన ప్రారబ్ధం మనకి లేదు వాడి బాగు వాడు చూసుకున్నాడు వాడి బ్రతుకు వాడిది వెనక్కి తిరిగి మనల్ని చూడలేదని వాపోవడమన్న అవమానకరమైన ఆలోచన మరొకటి లేదు అమ్మకి కూడా యివే మాటలుగా చెప్పండి మాతో వచ్చేందుకు తయారుగా వుండమని - ప్రార్థిస్తూ

మీ కూతురు,
శారద

అవిరామంగా కారే కన్నీటిని ఒత్తుకుంటూ గబగబా లేచి వంట కుపక్రమించేరు సరస్వతమ్మగారు వంట అయిందనిపించి బయటపడేసరికి లోని కడుగు పెడుతున్న బర్త వెంకట్రామయ్యగారిని చూసి గతుక్కుమన్నారు తొంభయ్ యేళ్ళ వార్థక్యం మీదపడినట్లు కృశించి పీక్కుపోయిన ముఖం నీరసంతో సత్తువే లేనట్లు పడక్కుర్చీలో సోలిపోతున్న తీరు ఆవిడలో గాభరా పుట్టించాయి పరుగున ఒక్క అంగలో బర్తని చేరి ఏమండీ అంటూ ఆదుర్దాగా కుదిపేయ సాగారు మెల్లగా కళ్ళు విప్పిన వెంకట్రామయ్యగారు పేలవంగా నవ్వుతూ –

సరసూ! నాకేం కాలేదు బయపడకు నీరసంతో కళ్ళు తిరిగినట్లయి కుర్చీలో వాలానంతే ఆఁ వంటయిందా? అన్నారు మాట మారుస్తూ

అయిందండీ! మీ కిష్టమని దొండకాయ పులుసుపెట్టి కూర వండేను త్వరగా లేవండి అన్నారు దుఃఖాన్నదిమిపెడుతూ

వెంకట్రామయ్యగారు లేచి మౌనంగా మడిబట్ట కట్టుకుని, కాళ్ళు చేతులు కడుక్కు వచ్చేసరికి సరస్వతమ్మగారు పీటవాల్చి, విస్తరిలో అన్నం వడ్డించి సిద్ధంగా కూర్చున్నారు సరసూ! నీవు కూడ నాతోబాటు బోజనం చేయి అంటున్న బర్త కేసి మతిపోయిన దానిమల్లె చూస్తుండి పోయారు

ఆవిడ యిన్నేళ్ళ వైవాహిక జీవితంలోను భర్త భుజించిన విస్తరి మీద మరో విస్తరి పరచుకుని భుజించడమే యెరుగును కానీ సహ పంక్తిలో కూర్చుని తిని యెరుగదేమొ బర్త ఏంత ధోరణి అంతుబట్టక తికమకపడ్డారు


సరసూ! నాతో సహకరించి నా నీడలా వుంటూ నాకు కష్టం కలిగించకుండ నడుచుకుంటూ మెప్పించిన నా సరసువేనా నీవు? నా మాటకి యెదురాడని నీకు నా మాట లర్థం కాలేదా? నాతో సహపంక్తిని భోజనం చేయమని వేడుకుంటున్నాను గంభీరంగా వున్న ఆయన కంఠంలోని ఆప్యాయతకి చలించిపోయిన ఆవిడ తొందర తొందరగా మరో విస్తరి తెచ్చుకుని ఆయన ప్రక్కనే చతికిలబడుతూ ఏమండీ మీకేమయిందండీ యివాళ ఎందుకిలా మాట్లాడి నన్ను బాదిస్తున్నారు? మీరు వేడుకోవడ మేమిటండీ నా ముఖం? మీ రెప్పటికీ రీవిగా ఆజ్ఞాపిస్తూ వుండాలండీ! అంతేగానీ యిలా డీలాపడి పోతున్న మిమ్మల్ని చూడలేకున్నాను అబ్బాయి 'బాబు' వెళ్లేకదూ మీరు యింతగా బెంబేలు పడిపోతున్నది? మన కిద్దరు ఆణిముత్యాలవంటి ఆడపిల్ల లుండగా మనకేం కొరత చెప్పండి ఆ వెదవ గురించి మీరిలా అయిపోతే నాగతేం కాను? గొంతు పూడుకు పోవడంతో మరి మాటలు పెగలక నిశ్శబ్దంగా రోదిస్తూండి పోయారు

సరసూ! అన్నం పరబ్రహ్మ స్వరూపం ఇది గతిలేక అప్పుగా ప్రక్కింటి నుంచి బియ్యం తెచ్చి వండేవు నిండు యింట్లో అన్నం ముందు కూర్చుని యిలా దుఃఖించ వచ్చునా ? నాకేం కాలేదని చెబితే వినవేం? ఎందుకో సరదా వేసి నాతో భోంచేయి అన్నందుకే యింత ఏడుపా? సరసూ! నీ వన్నట్లు ఆణి ముత్యాల్లాంటి పిల్లలుండగా నాకేం దిగులు? శేఖర్ని తల్చుకుని నేనిప్పుడు బాధపడటం లేదు వాడన్నట్లు మన కర్తవ్య నిర్వహణ మనం కానిచ్చేము దానికి జీవితాంతం కొడుకు నుండి యేవేవో ఆశించడం అనుచితం కాదూ! ఇల్లు అమ్మేసేము దాచిపెట్టిన సొమ్ము వాడేసేము నీ ఒంటిమీది బంగారం కరిగించేసేము అంటే యిదంతా మనం క్రొత్తగా పెట్టిన దేముంది? మన తదనంతరం యెలాగూ వాడికి చెందవలసినదేగా! కాకపోతే అడ్వాన్స్‌గా యిచ్చేశాము అంతకు వంద రెట్లు సంపాదించుకునే స్థితిలో వున్నాడు వాడు అది గర్వించతగ్గ కారణమే కదా! ఎటొచ్చీ నా బాధంతా ఆడపిల్లల కన్యాయం చేసేనే అని దురపిల్లుతున్నాను వాళ్ళు నా నుండి యే ఆచ్చటా ముచ్చటాకి నోచుకోలేక పోయారని దుఃఖిస్తున్నాను పుట్టింట అడుగిడి మొదటి కాన్పుకి వచ్చిన శారద తల్లిని 'మీరంతా నామీదపడి దోచుకు తినడానికి దాపురించిన శని ముఖా'లని

యీసడించిన సంఘటన నన్ను మెలిపెట్టేస్తోంది నెలలు నిండిన గర్భిణీ కూతురు నిండుగా నట్టింట నడయాడుతూంటే తిరస్కారంగా తప్పుకు తిరిగేను వుద్యోగస్థురాలవ బోతున్న చిన్న కూతురి సంపాదనపై ఆశతో పెండ్లి చేసేందుకు విముఖుడ్ని అయ్యేను నాకున్న అప్పులు శేఖర్ కోసం చేసిన అప్పులు వసుందర సంపాదనతో తీర్చి గట్టున పడాలన్న వుబలాటంతో యే తండ్రీ ఆలోచించని రీతిలో ప్రవర్తించేను సరసూ! నా పాపానికి ప్రాయశ్చిత్తం లేదు నరకం అంటే యెక్కడో లేదు సరసూ! యిక్కడే యిప్పుడే మనం చేసిన పాపకర్మల ఫలం అనుభవించి మరీ పోతాము నా ప్రస్థుత వ్యధకి కారకుడు శేఖర్ కాదు వాడు నా కళ్ళు తెరిపించి జ్ఞానోదయం చేసిన మహాపురుషుడు వాడికి చేయెత్తి నమస్కరించాలని పిస్తోంది అ(అన్నట్టు యింక వారం రోజులే వుంది దీపావళి ఈ పండుగ అందరం కలిసి సరదాగా చేసుకోవాలన్న మంచి బుద్ధి పుట్టి శారద – రామారావులనీ, వసుందర – కృష్ణమూర్తులని శారద అత్తగారు, మామగార్లతో సహా రమ్మనమని వ్రాసి పోస్ట్ చేసి వస్తున్నాను అలా తెల్లబోయి చూస్తున్నావేం? సుదీర్ఘ వుపన్యాస మిచ్చి ఆయాసం తీర్చుకుంటూ చిరునవ్వులు చిందిస్తున్న భర్త కేసి మూఢురాలివలె గుడ్లప్పగించి చూస్తున్న సరస్వతమ్మగారు తేరుకుంటూ మరి మరి ఖర్చులకి డబ్బు? అని మెల్లగా గొణిగారు వసుందర భర్తనీ పిల్లవాడిని చూడాలనీ ఆవిడకీ తహతహగా వుంది లోలోన

అనుకున్న రోజు రానే వచ్చింది మళ్ళీ చాల కాలానికి వెంకట్రామయ్యగారి యిల్లు కళకళలాడి పోతోంది సరస్వతమ్మగారి ఆనందాని కవదు ల్లేకపోయింది పిండి వంటల హడావిడితో అల్లుళ్ళకి కావలసినవి చూడండంటూ కూతుళ్ళని పురమాయించడంలో సతమతమయి పోతూనే బిక్కు బిక్కుమని చూస్తున్న శారద పిల్లలిద్దరినీ పసిగుడ్డు వసుంధర బాబునీ మధ్య మధ్య పలుకరిస్తూ ముద్దాడుతూ ఆనందబాష్పాలు తుడుచుకుంటున్నారు శారద మామగారిని తీసుకుని అలా బజార్లోకి వెళ్ళొస్తానేవ్ అంటున్న వెంకట్రావుగారిని కళ్ళ నిండుగా చూసుకుంటూ అలాగే వెళ్ళి చప్పున వచ్చేయండి అంది సరస్వతమ్మ

రిక్షా నిండుగా సామాన్లతో వచ్చిన తండ్రిని తెల్లబోతూ చూస్తుండి పోయారు శారద, వసుంధరలు రామారావు, కృష్ణమూర్తి పరుగున యెదురెళ్ళి నొచ్చుకుంటూ ఏమిటండి మామగారు యిప్పుడీ ఖర్చంతా? అంటుంటే రాక రాక వచ్చేరు నా సంతోషాని కానకట్ట వేయకండి అందులో చిన్నల్లుడు మొట్టమొదటిసారిగా అత్తింట అడుగు పెట్టేడాయిరి ఈ మాత్రమేనా చేయకపోతే యెలాగోయ్ అనేసి ఏమోయ్ సరసూ! తొందరగా వడ్డన కార్యక్రమాలు చూడు సాయంత్రం అయ్యేసరికి చిట్టి చిట్టి చేతులని పట్టుకుని బాణా సంచా కాల్పించాలి కూడాను అంటున్న ఆయన మాటలకి ఇదిగో అయిపోయింది క్షణంలో వడ్డించేస్తాను అని సరస్వతమ్మ జవాబిచ్చింది అందరి బోజనాలు ముగియడంతో అందరినీ వరుసగా కూర్చోబెట్టి పేరు పేరునా రెడీమేడ్ బట్టలు పెడుతూ సాయంత్రం కట్టుకోవాలందరూ అని అల్టిమేటమ్ జారీ చేశారు అందరికీ వెంకట్రామయ్యగారి ధోరణి వింతగా అనిపించసాగింది 'వద్దు వద్దు' అంటున్న కూతుళ్ళనీ, అల్లుళ్ళనీ, వియ్యంకుడు–వియ్యపురాలిని నన్ను బాదపెట్టడం మీకబిమతమా! అంటూ నోరు నొక్కేసారు 'ఇంత డబ్బు యెలా వచ్చిందీయనకు?' అన్న ఆలోచనలతో తల మునకలవుతూ మౌనంగా బట్టలు కట్టుకున్నా రందరూ కుతూహలం అపుకోలేని కూతుళ్ళిద్దరూ తల్లిని అడగనే అడిగేశారు అమ్మా! ఎక్కడిదే యింత డబ్బు? ఎందుకింతలా ఖర్చు పెడుతున్నారు? అంటూ ఏమో నాకేం తెలుసే తల్లీ! నాకేమన్నా చెబుతారా పెడతారా? అంటూ నిండుగా నవ్వుతున్న తల్లిని అయోమయంగా చూస్తుండిపోవడం మినహా మరి తర్కించలేక పోయారు ఎంతో సందడిని తెచ్చిన దీపావళి సంతోషంగా గడిచిపోయింది ఒక్కొక్కరూ లేచి



దంతదావనం ముగించు కొచ్చినా యింకా లేవని సరస్వతమ్మగారిని లేపేందుకు శారద వెళ్ళడం చూసిన ఆమె అత్తగారు నిన్న రోజంతా బొంగరంలా పనిచేసి అలసి నిద్రపోయారు పోనీ పడుకోనీయరాదుటే ఆ కాఫీ యేదో నీవు, వసుందర కలపొచ్చుగా అంటున్న అత్తగారితో అలాగే అనేసి వంటింటికేసి నడిచింది అక్కా! ఏమండీ అంటూ పెద్దగా ఆర్తనాదం చేసిన వసు కంఠానికి అందరూ అటు 'ఒక్క వుదుటున పరుగెట్టేరు అక్కడ పడక గదిలో ఒకరి చేతిలో ఒకరి చేయి పెనవైచుకుని మందస్మిత వదనంతో శాశ్వత నిద్రపోతున్న వెంకట్రామయ్య– సరస్వతమ్మ గార్లని చూసి అందరూ హొల్లుమన్నారు

వెంకట్రామయ్యగారి మంచం ప్రక్క స్టూలుమీద ఎగురుతున్న కాగితాన్ని చప్పున రామారావు అందుకుని పైకే చదివేశాడు రుద్ధ కంఠంతో

అమ్మా శారదా! వసూ!

వస్తాం తల్లీ! శారదా! శాశ్వతంగా నీయింటే మా యిద్దరి జీవితాలు చల్లగా గడచిపోగలవనీ దానికి మీ కుటుంబ సభ్యులందరి మహోన్నత వ్యక్తిత్వపు ఛాయ వుందనీ, వారి ఆదరణ ఆహ్వానం మాకు సదా లబించగలవని పూర్తి నమ్మకం వున్నా యింతటి మమతాను రాగాలు, ఆప్యాయతనీ కూడ మనిషి తట్టుకోలేడు తల్లీ! నిజంగా మీ యిల్లొక దేవాలయం నీవారు అందరూ దేవతా స్వరూపులే నాలాంటి నికృష్టుడు మీ ముందు తలెత్తుకు తిరగ గలడా తల్లీ! నీ మనస్సెంత క్షోభ పెట్టేనో, అది తల్చుకుని నేనెంత మనఃక్షోబ ననుబవించేనో ఆ బగవంతుడి కెరుక చిన్నపిల్ల వసుందర పిల్ల పాపలతో కళకళ లాడుతోందంటే అది నీ చలవ మీ అమ్మ చలువ నా పాపిష్టి ఆలోచన లెంతమటుకు దాని సంపాదన తింటూ కన్యగానే మిగిల్చేయాలన్న దుర్బుద్దే కదా! అటువంటి దుర్మార్గుడు మీ ముందు యెలా నడయాడ గలడనుకున్నావు తల్లీ! శారదా? నా దృష్టిలో ఆడపిల్ల మహావరం తలిదండ్రుల మనస్సెరిగి లాలించే తల్లి వంటిది నాలో యింకా పూర్వకాలపు రక్తం ప్రవహిస్తోందమ్మా! అందుకే అబిజాత్యాన్ని, అహంకారాన్ని వదులుకోలేక, శేష జీవితాన్ని మీతో గడిపే ప్రయాణ సన్నాహం చేయ సాహసించక, అంతిమ ప్రయాణమయి వెళ్ళిపోతున్నాను అమ్మను తీసుకుని కొడుకు లేడన్న బాద మాకిద్దరికీ లేదు మా అంతిమ ప్రయాణ సన్నాహాలు అల్లుళ్ళ చేతులమీదుగా జరిగి పోవాలని మా కోరిక ఇంత డబ్బు ఎక్కడిదో చెప్పనా? మీ అమ్మ మంగళ సూత్రాలు అమ్మగా వచ్చినది మిగిలిన డబ్బు దేవుడి పటం ముందువుంది దహన సంస్కారాలకి వినియోగించండి

ఇట్లు,

అదృష్టవంతుడైన మీ నాన్న □

ప్రశ్నావళి

కె రామలక్ష్మి

ఏ ఆర్ మందస

★ సున్నితమైన హృదయానికి దెబ్బ తగిలాక దాల్లో శాంతి మందిరాన్ని నిర్మించడం సాధ్యమౌతుందా?

● పిచ్చిగోల! ప్లాస్టిక్ గుండె చేస్తున్న ఈ రోజుల్లో యిదేం గోల బాబూ!?

పి హెచ్ ఆర్ విజయవాడ

★ కొందరు కాలం మారుతుందని కాదు మనుషులే మారుతారని కొందరు ఏది సరైనది?

● నిలకడ లేనిదే కాలం దాని వేగంలో అంతా దానితో పాటు పరుగులు తీయవలసిందే అందుకే– మనిషిలో మార్పు కాలంతో పాటు వచ్చి తీరుతుంది

ఎన్ ఎ కె పొద్దుటూరు

పొగ తాగడం నేరం అంటారు కదా? మరి ఇది వాడండి అది వాడండి అంటారు మరి తయారు చేయడం ఎందుకు?

● ఇంకా పొగ తాగడాన్ని నేరం'గా గుర్తించలేదు ఆరోగ్యం పాడవుతుందన్న హెచ్చరిక చేస్తున్నారంతే ఈ దేశంలో విషం విరివిగా అమ్మినా- ఉత్పత్తి చేసే వ్యాపారులు పంచే మార్కెటింగ్ సౌకర్యాలు, కొనే పిచ్చి మూక వుంటుంది!

వెంకట్ ఉరవకొండ

★ ఆడదానిని అబలగా, అసహాయిరాలిగా, ఆట వస్తువుగా భావించి వేలెత్తి చూపే యీ సమాజం మారేది ఎప్పుడో?

● మగవారి దృక్పదం మారినప్పుడు ఆడది సాటి మనిషిగా గుర్తించడం ప్రారంభమైనప్పుడు

★ నిరాశ నిస్పృహలతో ఆశల ఆరాటంలో జీవన పోరాటం సాగిస్తూ అలసి సొమ్మసిల్లిన మా వంటి అభాగ్యుల జీవితాల్లోకి సుమసౌరభాల పన్నీటి జల్లు ప్రశ్నావళి అంటే అతిశయోక్తి కాదనుకుంటాను

● కాదు హైపర్ బోల్! అయినా ఇలాంటిదే పరిస్థితిలో వుంటే– ఇక్కొ చదివే ఓపిక కూడా వుండదు ఉత్సాహం తెచ్చుకోవాలి– లేకున్నా

పి ఎమ్ శ్రీకాకుళం

★ ఆడవాళ్ళు సమాన హక్కు అంటూ ఉద్యోగాలు చేస్తున్నారు కదా?వారి తోటి మగ ఉద్యోగస్తులకు ఎందుకు లొంగుతుంటారు?

● పరిస్థితుల ప్రభావం వల్ల పిరికితనం వల్ల కొన్ని సందర్భాలలో అతితెలివి వల్ల, అమాయకత్వం వల్ల

★ ఆడవాళ్ళు నాగరికత అంటూ అర్థనగ్నంగా ఆకర్షిస్తుంటే మగవాడికి శిక్షా? సృష్టిది కాదా?

● సృష్టి నగ్నమే కద? అయినా నగ్నతని చూసి రెచ్చి పోవడం– నాగరికత కాదే!


★ మగవాడు తన జన్మ రహస్యం మరచి భార్య వచ్చాక తల్లిని మరిచి పోతాడెందుకు?

● సృష్టికి మూలం స్త్రీ గాని తల్లి కాదు – అతని దృష్టిలో భార్య రాకకు ప్రత్యేకత వుండడం సహజమే కొడుకు బాగుండాలి కోడలు ముండా మొయ్యాలనుకునే తల్లులు చాలా అరుదు

సి హెచ్ కె ఆర్ – కపిలేశ్వరపురం

★ ఈనాటి చలన చిత్రాలపై మీ అభిప్రాయం?

● అవి అభిప్రాయం ఏర్పరచుకోతగ్గవిగా వుంటున్నాయి? 'చెడు అంతా హీరో సబ్బక్కు, 'పడి' వుండడం అంతా హీరోయిన్ సబ్బక్కు వీటి మధ్య యీనాడు రివల్యూషన్ నలుగుతోంది చెప్పుకుంటే సిగ్గుచేటు □


రోజూ స్కూలు అయిపోగానే, మా స్నేహితులతో కలిసి, గ్రౌండ్‌కి వెళ్ళి ఫుట్ బాల్ ఆడుకుంటాను. ఒకసారి గ్రౌండ్‌లోకి వెడితే, అలిసిపోయి, కదలలేనంత వరకు ఆడతాము. అయితే ఏం? ఇంటికి వెళ్ళగానే మా అమ్మ నాకు ఒక కప్పు హార్లిక్స్ యిస్తుంది. అహా, శక్తినిచ్చే పానీయం, హార్లిక్స్! నిజంగానే బలే రుచిగా ఉంటుంది.
మాల్టెడ్ బార్లీ, వెన్నతో కూడిన పాలు, బంగారు వన్నె గోధుమలలోని పోషక శక్తుల మంచితనమంతా చక్కగా రంగరించబడిన హార్లిక్స్ ఎంతో రుచికరమైన పానీయం.
పోషక శక్తిని సమకూర్చేందుకు ఉత్తమ మార్గంగా అందరు నమ్మేదాట. 100 సంవత్సరాలకు పైగా ప్రపంచమంతటా లక్షలాది కుటుంబాలు హార్లిక్స్‌ని నమ్ముకున్నాయంటే ఆశ్చర్యం ఏముంది?
Horlicks
The Great Nourisher
కొత్త సమయం, కొత్త రూపం
మంచి పుష్టికరమైనది
HTD-HMM-8074 TEL

పడమట సంధ్యారాగం

ఆదూరి సావిత్రి

(గత సంచిక తరువాయి)

చివరకు సుదీర్ కోరుకున్న ఏకాంతం దొరికింది కాలింగ్ బెల్ శబ్దం విని తలుపు తీసింది చాయ సుదీర్‌ని చూడగానే ఆమె ముఖం తెల్లగా పాలిపోయింది తప్పించుకోలేని దానిలా నిస్సహాయంగా చూడసాగింది తనను చూడగానే వికసించిన ముఖంతో ఛెంగున దగ్గరకొచ్చే చాయ అలా నిర్లిప్తంగా నిలబడిపోవటం తన రాక ఇష్టం లేనిదానిలా చూడటం సుదీర్ మనసును గాయపరచింది

లోపలికి రావచ్చా? అన్నాడు సూటిగా చూస్తూ

రండి బలవంతంగా నవ్వుతూ అన్నదామె

ఇద్దరూ ఎదురెదురుగా కూర్చున్నారు

ఏం మాట్లాడాలో తెలీనట్లు మాటలే కరువైనట్లు ఒకరికొకరు ఏమాత్రం పరిచయంలేని కొత్త వ్యక్తులైనట్లు పీలౌతున్నారు

చాయ తల ఒంచుకుని చేతి గోళ్ళను శ్రద్ధగా చూసుకుంటోంది

ఇదివరకు తాము ఇలాగే వుండేవారా?

చాయా మీకు నన్ను పెళ్ళి చేసుకోవటం ఇష్టంలేకపోతే ఆ సంగతి ఫ్రాంక్‌గా నాతో చెప్పేయ్యొచ్చు ఇలా తప్పించుకు తిరగక్కర్లేదు

ఏదైనా ఒక వస్తువు చూస్తాం దాన్ని స్వంతం చేసుకోవాలనుకుంటాం అంతకన్నా నాణ్యమైన వస్తువు అందుబాటులోకొస్తే మొదటి వస్తువును పక్కకు నెట్టేసి రెండో దానికే ప్రిపరెన్సిస్తాం

ఇది జీవన న్యాయం జీవిత బాగస్వామిని ఎన్నుకోటంలో కూడా ఈ సూత్రం వర్తిస్తుంది

దీనిలో మీరు 'కించపడాల్సింది గానీ బయపడాల్సింది గానీ ఏం లేదు నన్ను చూసి పారిపోవాల్సిన అవసరం కూడా లేదు

కానీ నాకు ఈ సంగతి మీరు చెప్పి నా నుంచి దూరంగా జరిగితే సంతోషించేవాడిని ఎంతైనా ఒకప్పటి స్నేహితుడ్ని అంతకన్నా దగ్గర కావాలనుకుని ఆశపడ్డవాణ్ణి నిష్టూరంగా అన్నాడు సుదీర్

ఏమిటి మీరనేది? ఒణుకుతున్న కంఠంతో అన్నది చాయ

ఇంకా వివరంగా చెప్పాలా?

మీరన్నీ ఉట్టి అపోహాలు

అదే నిజమయితే నా కంతకన్నా కావలసిందేం లేదు

చాయ లేచి వచ్చి తనను అనునయిస్తుందనుకున్నాడు సుదీర్

కానీ ఆమె అలాగే కూర్చుండిపోయింది ఏమయింది చాయకి?

మీ రెందు కలా ఉన్నారు? అన్నాడు సుదీర్

తనకు తెలీకుండానే ఆమెను బహువచనంతో సంబోదిస్తున్నాడు!

తమ మద్య దూరం పెరగటానికిది నాందీయా?!

ఎలా ఉన్నాను? నెమ్మదిగా అన్నది చాయ

ఆమెకు సుదీర్‌ను చూసినా బయంగానే ఉంది అతను వెళ్ళిపోతే బాగుండుననిపిస్తోంది

ఆమె మనసంతా శవాలుతో మండుతున్న స్మశానమంత బయంకరంగా ఉంది

ఆ విషయం తెలిస్తే ఆ పోటోలు చూస్తే ఇంతగా తనకోసం తపిస్తున్న ఈ సుదీర్ కూడా తనను విపరీతంగా అసహ్యించుకుంటాడు

తనిక్కడనుంచి వెళ్ళిపోవాలి వీళ్ళందరికీ దూరంగా పారిపోవాలి వీళ్ళ మద్య ఉండి ఈ మెంటల్ టార్చర్ తను బరించలేదు

కానీ ఎక్కడికి పోతుంది? ఇంకో ఊరికి ట్రాన్స్ఫర్ చేయించుకు పోవటానికి ఇది గవర్నమెంటు కాలేజీ కాదు రిజైన్ చెయ్యాలి

అంతే!

అంతకన్నా పరిష్కారం లేదు

అమ్మను రాజీవ్ దగ్గరకు పంపేస్తుంది

తను?

తనూ రాజీవ్ దగ్గరే

సుదీర్?

సుదీర్ లేకుండా తనెలా బ్రతగ్గలదు?

కానీ అతను మగవాడు మగవాడిలాగే ఆలోచిస్తాడు తనను అర్థం చేసుకోడు హేళన చేస్తాడు తనను దూరం చేస్తాడు ష్యూర్!

అందుకే తనే అతన్నుంచి దూరంగా పారిపోవాలి అతని ద్వారా ఆ అవమానాన్ని ఎదుర్కొనే శక్తి తనకు లేదు

మన పెళ్ళి విషయం మీ అమ్మగారితో మాట్లాడతాను సుదీర్ స్వరం ఆమె ఆలోచనలను చీల్చుకుంటూ పోయింది

ఒద్దు ఇప్పట్లో మన పెళ్ళి జరగదు మీరు మాట్లాడొద్దు

ఎవర్నయినా ప్రేమించారా?

కళ్ళెత్తి అతని వేపు చూసింది చాయ

ఆ కళ్ళలో నిండిన నీళ్ళను చూసి విచలితుడయ్యాడు సుదీర్

నాతో చెప్పు చాయా ఏమిటి నీ ప్రాబ్లం? ఏం జరిగింది? ఎందుకు చెప్పొద్దు? నా దగ్గర కూడా నీకు దాపరికమేనా? నేను సుదీర్‌ని కాదూ? చెప్పు ఛాయా ప్లీజ్! అనుకోకుండా అతని కంఠం మెత్తగా పలికింది

జరిగిన కథ–11 – ఇందుకూరు కాలేజీలో ఛాయ లెక్చరర్‌గా చేరింది ఆమె వెంట తల్లి అన్నపూర్ణమ్మ, తమ్ముడు రాజీవ్ ఇందుకూరు వచ్చేసారు ఛాయ కుటుంబానికి విజయ కుటుంబానికి సన్నిహితం ఏర్పడింది ఛాయ వాళ్ల మేడమీద గదిలో ఉండే సుదీర్ ఆమెను ప్రేమిస్తాడు పెళ్ళైన అనసూయ రాజీవ్‌కి ప్రేమలేఖ రాసింది రాజీవ్ అనసూయకు రాసిన ఉత్తరం ఆమె తండ్రి చేతిలో పడింది అనసూయ వాళ్ళు ఇల్లు ఖాళీ చేసి వెళ్ళిపోయారు చాయ తన స్టూడెంటు లీల పడే కష్టాలు చూసి జాలి పడుతుంది అన్నపూర్ణమ్మ మరిది కొడుకు శ్రీనివాస్ వచ్చాడు శ్రీనివాస్ లీలల పెళ్ళి ఇందు కూరులో జరిగిపోయింది సుధీర్ ఛాయ నోటి వెంటే ఆమె కూడా తనని ప్రేమించిన సంగతి వినగలిగాడు రాజీవ్ కాలేజీ ఎలక్షన్లలో పోటీ చేసి ప్రెసిడెంట్‌గా నెగ్గాడు వనభోజనాలకు వెళ్ళినప్పుడు ఛాయకు కాబోయే బర్తగా సుదీర్‌ను అందరికీ పరిచయం చేసింది విజయ సుధీర్‌తో సినిమా కెళ్ళిన ఛాయ పాంచజన్యను అక్కడ చూసి సినిమా పూర్తి కాకుండానే ఇంటికి వచ్చేసింది పాంచజన్య ప్రవర్తన ఛాయని కృంగ తీసింది ఒక రోజు పోస్టులో రెండుఫోటోలు, ఉత్తరం ఛాయకు వచ్చాయి ఆరోజు నుంచి ఆమెలో తెలీని బయం ప్రవేశించింది సుధీర్‌ని తప్పించుకొని తిరగటం ప్రారంబించింది ఈ విషయం సుధీర్‌కి బరించలేని చిరాకు కలుగ చేసింది

ఆ పోటోలు చూస్తే ఈ ప్రేమంతా ఒక్క క్షణంలో తుడిచిపెట్టుకు పోతుంది

నేను ఆలోచించుకోవాలి సుదీర్ నాకు కొంత వ్యవధి కావాలి

రెండు సంవత్సరాల వ్యవధి తీసుకున్నావు

అయినా ఇప్పుడొద్దు

ఆల్ రైట్! నీ ఇష్టం నిర్లిప్తంగా లేచి తలుపు తీసుకుని వెళ్ళిపోయాడు సుదీర్ ఆమెకూ తనకూ మధ్య ఈ తెర ఎలా ఎప్పుడు జారిపడిందో అర్థంకావటంల్లేదతనికి

అతనెళ్ళిపోయాడు తమ మధ్యనున్న బంధం బలహీనమయిపోయింది ఏ క్షణంలోనయినా అది తెగిపోతుంది అలా తెంపేస్తున్న శక్తి ఏదో తనకు తెలుసు దాన్ని తను ఎదిరించలేదు.



తన జీవితంలో అతి ముఖ్య పాత్ర వహించి తనను బంధ విముక్తురాల్ని చేసి, తను లతలా పెనవేసుకోటానికి ఆదారంగా నిలబడ్డ సుదీర్‌ను ఆ శక్తి ఒక్క తోపుతో అవతలకు గెంటేసింది

కడుపులో దావాలనంలా చెలరేగుతున్న మంటలనణుచుకోటం సాధ్యం కావటల్లేదు చాయకు

ముఖ్యంగా సుదీర్‌ను పోగొట్టుకుంటున్నదనే బాధ ఆమెను క్రూరమృగంలా నమిలెయ్యసాగింది

ఒక్కొక్క రోజు గడుస్తుంటే ఒక్కో యుగం గడుస్తున్నట్లుంది చాయకు జీవితంలో స్థిరపడబోయే సమయానికి హరాత్తుగా వచ్చి చుట్టబెట్టుకున్న ఈ ఆపద ఆమెను వివశురాల్ని చేస్తోంది దీన్ని ఎలా పరిష్కరించుకోవాలో అర్థం కావటంలేదు

పడమట సంధ్యారాగం

కళ్ళ మీద చేతులుంచుకుని వెల్లకిలా పడుకున్నాడు సుధీర్. ఎంత ఆలోచించినా ఛాయ ప్రవర్తన కర్థం తెలీలేదతనికి ....

"బాబూ ... సుధీర్ ... సుధీర్ ..." అన్నపూర్ణమ్మ గొంతు కింద నుంచి వినిపిస్తుంటే ఒక్క ఉదుటున లేచి వెళ్ళాడు సుధీర్ "ఏమయిందండీ?" అంటూ. ఆవిడ కళ్ళలో నీళ్ళు తిరుగుతున్నాయి....

"ఛాయ పడిపోయింది నాయనా ... పిలిస్తే పలకటంలేదు. నెమ్మదిగా మంచం మీద పడుకోబెట్టి నీళ్ళు చల్లాను. అయినా కళ్ళు తెరవటల్లేదు." అన్నదావిడ దుఃఖంతో.

సుధీర్ వెళ్ళి డాక్టర్ని తీసుకొచ్చాడు.

డాక్టర్ ఛాయను పరీక్ష చేసి "ఏంలేదు జనరల్ వీక్‌నెస్. ఈ టాబ్లెట్స్ వాడండి." అంటూ రాసిచ్చాడు.

ఒక ఇంజక్షన్ చేశాక నీరసంగా కళ్ళు తెరచి అయోమయంగా చూసింది ఛాయ.

"షి ఈజ్ ఆల్‌రైట్. నే వెడతాను. అవసరమయితే కబురంపండి." అంటూ వెళ్ళిపోయాడు డాక్టర్.

"సుధీర్. నువ్వు ఛాయ దగ్గరుంటావా? నేను కాసేపు భగవత్ధ్యానం చేసుకుని, విబూది తెచ్చి దానికి పెడతాను." అన్నది అన్నపూర్ణమ్మ.

"నా దగ్గరెవరూ ఉండక్కర్లేదు. నేను బాగానే ఉన్నాను." నీరసంగా, భయంగా అన్నది ఛాయ.

"మీరెళ్ళండి. నేనుంటాను." అన్నాడు సుధీర్.

అన్నపూర్ణమ్మ పూజ గదిలోకెళ్ళింది....

"నా ఉనికిని భరించటం ... అంత కష్టంగా ఉందా?" నెమ్మదిగా అన్నాడు సుధీర్ గాయపడ్డ మనసుతో.

మౌనంగా ఊరుకుంది ఛాయ.

ఆ మౌనం అతన్ని మరీ బాధపెడుతోంది ...

"ఛాయా ... పదే పదే నిన్ను వేధిస్తున్నానని చులకన చెయ్యకు. ఒకప్పుడు నువ్వు నన్ను ప్రేమించావు. ఇప్పుడు నువ్వే కాదు పొమ్మంటున్నావు. అలా అనటానికి గల కారణాన్ని వివరించటం సభ్యత. నువ్వు దాన్ని కూడా పాటించటంలేదు.

ఆడదాన్ని మగవాడే కాదు... మగవాళ్ళి ఆడదికూడా దారుణంగా వంచించగలదు. అయితే అది రచ్చకెక్కదు. ఇలా కామ్‌గా జరిగిపోతూ ఉంటుంది.

.... నువ్వెందుకింతగా బాధపడటం ... నలిగిపోవటం? నువ్వు ఇష్టపడ్డవాణ్ణి చేసుకోడానికి నీకు అడ్డం ఏముంటుంది? అతను నిన్నిష్టపడటంలేదా?"

"అతనెవరు?"

"నువ్వు ప్రేమించినవాడు."

ఛాయ కళ్ళల్లోంచి నీళ్ళు జారి జుట్టులో ఇంకిపోతున్నాయి. భరించలేని మానసిక సంఘర్షణ ఆమె ముహంలో స్పష్టంగా కనుపిస్తోంది....

ఆమె వేపే చూస్తున్నాడు సుధీర్. అతనిలో తెచ్చిపెట్టుకున్న కఠినత్వం మాయమయింది.

ఆమె జుట్టు నిమురుతూ "ఛాయా ... నీ బాధేమిటో నాకు చెప్పు. నువ్వు నాదానివైనప్పుడు ... నీ కష్టం కూడా నాదే. నీలో నువ్వే కుమిలిపోతే నాకేం తెలుస్తుంది? హఠాత్తుగా నువ్వు నన్ను నమ్మటం మానేశావెందుకు?" అన్నాడు సుధీర్.

ఛాయ పెదవి విప్పలేదు.

ఆమె మొండితనం అతని సహనాన్ని తినేస్తోంది.

"ఆడదాని ప్రతి సమస్యకూ మగాడే కారణం కాదు. సగానికి సగం స్వయంకృతాలే."

"నాకు ఒంట్లో బాగోలేదు" అస్పష్టంగా అన్నది ఛాయ.

"ఏమయింది?"

"తలనొప్పి."

నవ్వొచ్చింది సుధీర్‌కి ....

"తలనొప్పి వస్తే ... ఇలా ఎవరూ కుమిలి కుమిలి ఏడవరు 'నాకు తలనొప్పిగా ఉంది... అందుకని నిన్ను పెళ్ళిచేసుకోను.' అని ప్రేమించినవాడికి చెప్పరు. ఏదో పోగొట్టుకున్నట్లు శూన్యంలోకి చూస్తూ నిట్టూర్పులు విడవరు." అన్నాడతను వ్యంగ్యంగా.


అన్నపూర్ణమ్మ పూజ అయిపోయిందనటానికి చిహ్నంగా గంట మోగింది.

"నువ్వు నాకు చెప్పాల్సిందేం లేదా?" అన్నాడు సుధీర్.

"ఏంలేదు." అన్నదామె.

విబూది తీసుకుని అన్నపూర్ణమ్మ వచ్చింది. ఛాయ నుదుట కాస్త పెట్టి, కొద్దిగా నోట్లో విదిలించి, మిగిలింది పొట్లం కట్టి ఆమె దిండు కింద పెడుతూ "ఏ గాలో ధూలో సోకినట్లుందయ్యా దీన్ని. సరిగ్గా తిండి తినదు... నిద్రపోదు. అదేమంటే... "భయమేస్తోంది." అంటుంది. ఒక్కోసారి "నీకెందుకు? ఏం లేదంటే వినవేం?" అని కసురుతుంది. ఈ వారం రోజుల్లోనే చూశావా ఎలా చిక్కి శల్యమైపోయిందో ?!" అన్నదావిడ.

ఇటీవల భోపాల్‌లో ఆంధ్ర సాంస్కృతిక పరిషత్‌వారి ఆధ్వర్యంలో జరిగిన సన్మాన కార్యక్రమంలో జానపద గేయ కళాకారుడు శ్రీ ఎమ్. నరసింహమూర్తిని పరిషత్తు తరఫున సన్మానిస్తున్న శ్రీ వి. నారాయణని చిత్రంలో చూడవచ్చు.



భువనేశ్వర్ ఆంధ్ర సాంస్కృతి సమితివారు శ్రీరామనవమినాడు హరికథా కాలక్షేపం ఏర్పాటు చేసిన సందర్భంగా భాగవతారిణి శ్రీమతి వై. శ్యామసుందరిని పరిచయం చేస్తున్న సమితి కార్యదర్శి శ్రీ ఎస్. ఎస్. రావు.





జుట్టు అద్భుతంగా ఉండేటట్టు చేసేది రీటా. దానిలో అటువంటి శక్తి, సువాసనా ఉన్నాయి - శిరోజాలు సహజంగా, చక్కగా పెరగడానికీ, చల్లదనానికీ, దానికదే సాటి

రీటా వాడి మీ కురుల సౌభాగ్యాన్ని వృద్ధి చేసుకోండి మీ శిరోజాలు ఏపుగా, ఒత్తుగా పెరిగి నిగనిగలాడుతూ మెత్తగా ఉంటాయి

రీటా

నేడే ఒక సీసా కొనండి
ప్రతిచోటా దొరుకును



దురదృష్టం

పంచమంబున పికములు పాడుచుండ
నీల కంఠాలు షడ్జమందాల పింప
తేటి కొదమలు శ్రుతులను తెలుపుచుండ
రాగముల్ పాడ లేనైతి మూగనౌట

కులుకు నడకల నడచెను కోనలో ని
హిమ జలమ్ముల చిరు సెలయేటి కలికి
చెంగు చెంగున పరుగిడె జీవనదము
కూలిపోయితి భువిని నేకుంటి నౌట

చలువ వెన్నల గురిసెను కలువ కనులు
కాంతి వర్షించె రాజీవ కాంత కనులు
జంకు గొంకుల తెల్పెను జింక కనులు
కుమిలి పోయితి జగతినే గ్రుడ్డినౌట

శత్రు సైన్యాల దునుమాడె ఝూన్సిలక్ష్మి
దగ్ధ మొనరించె రిపుల రుద్రమ్మదేవి
కత్తి చేబట్టి పోనైతి కదనమునకు
కడిమి చెడి మంచమెక్కిన బడుగు నౌట

కావ్య కన్య కమోముకం గాంతుతీన
కమ్మ కస్తురి బొట్టిడె కాళిదాసు
పూల గ్రైసెసె బమ్మెరపోతరాజు
ఏమియుం జేయ చదువులు లేనికతన

— కనమలూరు వెంకట శివయ్య

పడమట సంధ్యారాగం

సుదీర్ చూపులు చాయ చూపులతో పెనవేసుకుని విడిపోయాయి

మౌనంగా లేచి వెళ్ళిపోయాడతను చాయ తన మనశ్శాంతిని తినేస్తోంది ఆమె ఎందుకో తనను నమ్మటంలేదు ఈ విషయమే కొత్తగా బాదగా అనిపిస్తోందతనికి అతను పైకి వచ్చేసరికి కుర్చీలో తండ్రి కూర్చుని ఉన్నాడు ఆయన పేరు పరందామయ్య

ఎప్పుడొచ్చారు నాన్నా? సంభ్రమంగా అన్నాడు సుధీర్

వచ్చి పది నిముషాలయింది తలుపులు బార్లా తీసి పెట్టి ఎక్కడికెళ్ళావ్? అన్నాడాయన

కింద పోర్షన్‌లో వాళ్ళమ్మాయికి బాగాలేదని వాళ్ళు ఖంగారు పడుతుంటే వెళ్ళాను ఇంటి దగ్గరంతా బావున్నారా?

ఆ

స్నానం చెయ్యండి నాన్నా భోజనం చేసొద్దాం

ఆయన లేచి తువ్వాలు తీసుకుని బావి దగ్గరకెళ్ళి స్నానంచేసి వచ్చాక ఇద్దరూ కలిసి హోటలుకెళ్ళి భోజనం చేసొచ్చారు పరందామయ్య ఇంతక్రితమెప్పుడూ ఆ ఊరికి రాలేదు

అదేం బోజనంరా?! ఎలా తింటున్నావ్? కూరకు, పచ్చడికీ బదులు అందులో పచ్చిమిరపకాయలు తప్ప, నాకేం కనపళ్ళా ఇలా అయితే ఆరోగ్యం కాస్తా ధ్వంసమయి ఊరుకొంటుంది రూంకొచ్చాక అన్నాడు పరందామయ్య

దుప్పటి దులిపి సరిగ్గా వేస్తూ నాకు అలవాటయిపోయింది అన్నాడు సుదీర్

విశ్రాంతిగా పక్కమీద పడుకుని, జేబులో నుంచి ఓ ఫోటో తీసి సుధీర్‌కిస్తూ ఈ అమ్మాయి ఎలా ఉందో చెప్పు అన్నాడాయన

స్నిగ్ధంగా మనోహరంగా బాపూ బొమ్మలా ఉన్నదా అమ్మాయి

బావుంది 'ఫోటో తండ్రికిచ్చేస్తూ అన్నాడు సుదీర్

ఆ అమ్మాయిని నీకిస్తామంటున్నారు మాకు అన్నివిధాలా ఆ సమందం నచ్చింది నువ్వు ఊఁ అనటమే తరువాయి ఏం? నువ్విష్టపడ్డట్టేగా?

దేనికి?

ఆ పిల్లను చేసుకోటానికి

సారీ నాన్నగారూ అంటున్న సుదీర్ వేపు ఆశ్చర్యంగా చూశాడు పరందామయ్య ఇంత అందమైన పిల్లను ఒద్దంటున్నాడే వీడు! ఏమన్నా మతి చలించిందా?'

పెళ్ళి చేసుకోకుండా ఇలాగేఉండిపోతావా? అన్నాడాయన తేరుకుంటూ

సుదీర్‌కేం చెప్పాలో ఎలా చెప్పాలో అర్థం కావటల్లేదు చాయ తనను చేసుకోటానికి సుముఖంగాలేదు తనకు ఆమే కావాలి ఇంకెవర్నీ భార్యగా తను అంగీకరించలేడు ఆమె రిజైన్ చేసి, వెళ్ళిపోవాలనుకుంటోంది అనికూడా తెలిసింది

ఇదంతా దేనికి నాంది? తననుంచి ఎందుకు దూరంగా పారిపోవాలని కోరుకొంటోంది? ఆఖరుకు ఉద్యోగం కూడా ఒదిలేస్తోందంటే తనమీద ద్వేషం అవదులు లేనంతగా ఉందన్న మాట! ఏం జరిగిందో ఆమె చెప్పదు చెప్పందే తను తెలుసుకోలేడు

ఈ పరిస్థితిలో తండ్రికేమని చెప్పాలి?

కొన్నాళ్ళాగండి నాన్నా తరువాత చెపుతాను అన్నాడు

ఇంకెన్నాళ్ళు? అసలీపాటికి పెళ్ళి చేసుకుని ఇద్దరు బిడ్డలకు తండ్రివవాల్సింది నువ్విలా వాయిదా వేస్తే ఇహ వూరుకునేది లేదు అవతల ఆ అమ్మాయి తల్లిదండ్రులు తొందరపడుతున్నారు" విసుగ్గా అన్నాడు పరందామయ్య

ఎప్పుడు పెళ్ళి సంగతి తెచ్చినా ఇలా వాయిదా వేస్తూనే వస్తున్నాడు వీడు అసలు పెళ్ళి చేసుకోడా? లేక

ఎవర్నయినా ప్రేమించావా? అన్నాడాయన మళ్ళీ

మన కులమేనా?

ఊఁ!

కట్నం ఎంతిస్తార్ట?

ఏమీ ఇవ్వరు

ఏమీ ఇవ్వరూ?!

ఇవ్వరు

దిక్కుమాలిన సమంధం

నాకు కట్నం తీసుకోవటం ఇష్టంలేదు

నాయనే! నాకూ ఇష్టంలేదు నీ చెల్లికూడా ఇలాంటి ఆదర్శవంతుడు దొరుకుతాడేమో చూడు అప్పుడు నాకేం అభ్యంతర ముండదు శుభ్రంగా రెండు పెళ్ళిళ్ళూ కాయితాల మీద జరిపించేస్తాను వెటకారంగా అన్నాడాయన

అలాగే మీరు కుండమార్పిడి అని వంక పెట్టి ఎగరగొట్టకుండా ఉంటే సంధ్యకి సంబంధం రెడీగానే ఉంది

సరే నాకు పిల్లనీ చూపించు

పిల్లా డిక్కడ లేడు ఆ అమ్మాయిని చూపిస్తాను ఇద్దరూ డెక్కలాగే ఉంటారు ఆమె ఇక్కడ కాలేజీలో లెక్చరర్‌గా, ఉద్యోగం చేస్తోంది అన్నాడు సుదీర్

ఆ సాయంత్రం పెరట్లో కొచ్చిన చాయను పైనుంచి చూపించాడు సుదీర్

పిల్లబాగానే ఉందిగానీ మరీ ఏడుపు మొహం దానిలా ఉందేమిటి? ప్రపంచంలో ఉన్న విషాదమంతా తనొక్కతే మోస్తున్నట్లు ఊగి ఊగి పోతోంది

ఆ అమ్మాయి హుషారుగా నవ్వుతూనే ఉంటుంది

అయితే ఈ రోజు అమావాస్యగదా అందుకని అలా ఉందా? సుదీర్ ముఖం ఎర్రబడింది

మీరు మరీ అన్యాయంగా మాట్లాడకండి నాన్నా ఆమెకు ఒంట్లో బాగో లేదు

ఏం పాపం?'

తండ్రి వెటకారం చూసి మొహం ముడుచుకున్నాడు సుదీర్

మీరు అమ్మను ప్రేమించి పెళ్లి చేసుకున్నారు తాతగారు ఎన్ని అడ్డు పుల్లలేసినా పరిస్థితుల కెదురు తిరిగి ఆమెను చేపట్టారు నా దాకా వచ్చేసరికి మీరూ తాతగారిలాగే ప్రవర్తిస్తున్నారు అలిగినట్లుగా అన్నాడు సుదీర్

నేను ప్రేమించాను కాబట్టి నువ్వూ ప్రేమిస్తున్నావా? కవ్వింపుగా అన్నాడు పరందామయ్య

నేను ఆ అమ్మాయిని నిజంగా ప్రేమిస్తున్నాను

నేను మీ అమ్మను అబద్ధంగా ప్రేమించానా?

నాన్నా

వాళ్లిద్దరూ తండ్రీ కొడుకుల్లా ఉండరు మంచి స్నేహితుల్లా ఉంటారు

సరే' ఆ అమ్మాయి తరుపు వాళ్ళ నెవర్నన్నా ఒచ్చి నాతో మాట్లాడమను అన్నాడు పరందామయ్య

దాంక్స్ నాన్నా ఒక్క నెలరోజులు వ్యవది ఇవ్వండి నేను సక్సెస్ కాలేకపోతే మీరు చెప్పిన సమందమే చేసుకుంటాను అన్నాడు సుదీర్

అదేంటీ? వన్‌వే ట్రాపిక్కా?

కాదు హఠాత్తుగా ఎందుకో పరిస్థితులు తిరగబడ్డాయి

ఎవరి వేపు నుంచి?

ఆ అమ్మాయి వేపునుంచే

ఇంతకన్నా మంచి చాన్స్ దొరికిందేమో

మీ అమ్మ అలాకాదు ఆమె కూడా నా తరఫున పోట్లాడింది అయినా ఆ అమ్మాయిని బలవంతంగా నీ దార్లోకి లాక్కోవాలని చూడటం సరైన పద్ధతి కాదు

బలవంతమేం లేదు నాకు నెల రోజులు టైమివ్వండి అన్నట్లు ఈ సంవత్సరం పొలాలు ఎలా పండాయి? మామిడి చెట్లు ఈ ఏడు కాపు కొస్తాయా? పెరట్లో కుంకుడు కొయ్యకు నిండా కాయలు కాశాయా? మీరు నాటిన పోక చెట్లు బతికాయా?

సుదీర్‌కు ఇహ ఆ అమ్మాయి గురించి మాట్లాడటం ఇష్టంలేదని గ్రహించిన పరందామయ్య ఆ టాపిక్ అంతటితో క్లోజ్ చేసేసి ఇతర విషయాలు మాట్లాడటం మొదలుపెట్టాడు

ఈ మద్యన ఎర్రావు ఈనింది జున్ను తిన్న మూడు రోజులూ నిన్నే తలుచుకున్నాం ఎవరో పనసపండు పంపారు అరిచెయ్యంత తొనలు' నువ్వు లేవని 9ప్రాణం ఉసూరు మందనుకో దగ్గరా దాపా' ఎక్కడ ఏలూరు ఎక్కడి ఇందుకూరు' అంటూ తనూ మాట మార్చేశాడాయన

అన్నట్లు అమ్మ పూత రేకులు పంపింది కాసిని విజయకు పంపి, కాసిని నువ్వు తిను సాయంత్రం అలా వాళ్లింటి కెడదాం అన్నాడాయన


అలాగే ఇప్పుడు నాలుగు దాటింది అయినా ఎండగానే ఉంది బాగా చల్లబడ్డాక ఆరింటి కెడదాం అన్నాడు సుదీర్

రెండు రోజులుండి వెళ్లిపోయాడు పరందామయ్య

(ఇంకా ఉంది)


సుభాషితాలు

వృథావృష్టిః సముద్రేషు
వృథా తృప్తస్య భోజనమ్'
వృథా దానం సమర్థస్య
వృదా దీపో దివాపి చ''



సముద్రాలలో పడే వర్షం వ్యర్థమైనది, ఆకలి లేని వానికి అన్నం పెట్టడం వ్యర్థం, సంపాదించగల సమర్థుడికి దానం చేయడం వ్యర్థం పగలు దీపం వెలిగించడం వ్యర్థం

జనితా చోపనేతా చ
యశ్చ విద్యాం ప్రయచ్ఛతి'
అన్నదాతా భయత్రాతా
పంచైతే పితరః స్మృతాః''



తన్ను కన్నవాడు ఉపనయనం చేసినవాడు, విద్యాదానం చేసినవాడు, అన్నం పెట్టినవాడు, బయమేర్పడినప్పుడు రక్షించిన వాడు ఈ ఐదుగురూ తండ్రులే (ఉపనయనం చేసిన వాడు మొదలగు నలుగురు కూడా తండ్రితో సమానమైన వారేయని బావము)

అబ్బుడు

– సింహాప్రసాద్



శనివారం సాయంత్రం.

అంటే అండాళ్ళమ్మగారింటికి బోజనాని కెళ్లాలన్నమాట

అద్దంలోకి చూస్తూ తల దువ్వుకుంటూ అనుకున్నాడు మూర్తి, శరీరమంతా నిస్తేజం వ్యాపించింది

లావుగా ఎత్తుగా భారీగా వుండి నుదుట రూపాయి బిళ్ళంత బొట్టు పెట్టుకుని మెడనిండా ఆబరణాలు దిగేసుకుని ఎప్పుడూ రేడియోలా ఖంగున మ్రోగుతూ అమ్మోర్లా అన్పించే అండాళ్ళమ్మగారి రూపం అద్దంలో కన్పించిందతనికి

పోనీ మానేస్తే?

అంతక్రితం వారం ఆవిదన్న మాటలు గుర్తొచ్చాయి వచ్చేవారం తప్పకుండా రా మూర్తీ కాస్త పెందరాళే రా సుమా కొంచెం ముఖ్యమైన పనుంది మర్చిపోయేవు సుమా

ఆవిద చెప్పే పన్లేమిటో తెలుసు తనకి బజారు కెళ్లి సరుకులు తేవడం, పిండి కారం లాంటివి మిల్లుకి తీసుకెళ్లి ఆడించడం, వూళ్లోనే వున్న బందువులకి ఏమైనా తినుబండారాలో పచ్చళ్లో అందించడం పూజలూ వ్రతాలూ చేస్తుంటే వ్రత కథలు చదవటం వగైరాలు

ఆవిడేకాదు తను వారాలు తింటున్న అందరూ ఏవో పనులు చెబుతూనే వుంటారు కానీ అంతా అర్థించడమో నొచ్చుకుంటూ అడగటమో చేస్తారు అంచేత తనేమీ ఫీలవకుండా ఆయా పనులు చేసి పెడుతూంటాడు కాని అండాళ్ళమ్మగారు ఏపని వాడికో చెప్పినట్టు ఆజ్ఞా పిస్తూంటుంది తనెంత వారాలబ్బాయి అయినా డిగ్రీ చదువుతున్నవాడూ అభిమానవంతుడూ గనుక ఆవిద మాటలకి బాధ కలుగుతూంటుంది అలా అని ఆ ఇల్లు వదలి ఇంకో ఇల్లు చూసుకుందామంటే అదంత తేలికైన పనికాదే, అదిక ధరల రోజుల్లో

బావుండదన్పించి అయిష్టంగానే బయల్దేరాడు గదికి తాళంవేసి

దారిలో శారదా హాలు దగ్గర క్లాస్‌మేట్ శ్రీదర్ ఎదురయ్యాడు ఏం గురూ – సినిమాకా? అన్నట్టు నువ్వు సినిమాలు చూడవుకదూ బోజనానికా?

తలూపాడు

ఎవరింటికేమిటి?

అండాళ్ళమ్మగారింటికి

ఓహో తాటకి ఇంటికా ఆవిడేం పెడుతుంది పిండాకుడుగాని ఇంకేదైనా ఇల్లు చూసుకోక పోయావా

చూడాలి పైకి అలా అన్నాడన్న మాటేగాని వుదారంగా వారానికి ఒక్క పూటైనా పెట్టేవాళ్ళు చాలా అరుదుగా వుంటారన్న సత్యం అతడికి తెలీంది కాదు

ఆ హిడింబితో పాపం ఆ నరమానవుడెలా వేగుతున్నాడో ఏమోరా నువ్వు మాత్రం జాగ్రత్త సుమా ఎప్పుడో గట్టిగా కోపం వచ్చి ఒక్క టేసిందంటే అప్పడమైపోతావు అసలే అర్భకుడివి '

నువ్వుతూ ముందుకి నడిచాడు మూర్తి అతడి క్కాస్త సంతోషం కలిగింది కూడానూ

నిజానికి శ్రీదర్ అండాళ్ళమ్మగార్నెప్పుడూ చూళ్లేదు మూర్తే మొదట్లో ఆవిడరూపం గురించీ ఆమె భర్త అవతారం గురించీ చెప్పేడు చిలవలు పలవలుగా స్నేహితులకి దాంతో వాళ్లావిడ్ని గయ్యాళి సూర్యకాంతంగా చిత్రించి జోకు లేస్తూంటారు తనూ ఆ జోకుల్ని ఎంజాయ్ చేస్తుంటాడు తప్ప చాలామంది కన్నా ఆవిడ భోజనం బాగా పెడుతుందన్న సంగతి మాత్రం ఎన్నడూ ఎక్కడా బయటపెట్టలేదు!

ఇంతలో ఎవరో పిలిచినట్టన్పిస్తేనూ తలత్రిప్పి చూశాడు డాబా మెట్లమీద నిలబడి పిలుస్తోంది సరస్వతి

లోపలి కెళ్లేడు

దేవుళ్లా కన్పించావబ్బాయ్ కొంచెం మా బంధువుల్ని బస్సెక్కించొద్దూ అందావిడ


తలూపేడు మూర్తి

ఈ అబ్బాయెవరూ? బంధువులావిడ అడిగింది

వారాలబ్బాయి మనింట్లో తింటూ చదువు కుంటున్నాడు మంచి తెలివైన కుర్రాళ్ళండి తండ్రి ఆయన వారాల పేద బ్రాహ్మడు మీరు రెండు ముద్దలు పెడితే చదువు కొనసాగిస్తాడని వీళ్ళ నాన్న బ్రతిమాల్తేనూ మీ అబ్బాయిగా రొప్పు కున్నారు

చేసిన పుణ్యం వూరికే పోదులేమ్మా చేసుకున్న వాళ్ళకి చేసుకున్నంత మహదేవ అన్నారు అంటూ లేచి, "అబ్బాయ్ ఈ సంచీలందుకో నాయనా అందావిడ

రిఫ్రిజిరేటర్లన్నీ ఒకే పద్ధతిలో తయారుకాలేదు



జపాన్ సాంకేతిక పరిజ్ఞానం వల్లనే ఆల్విన్‌కు ప్రత్యేకమైన ప్రత్యేకత ఏర్పడింది.

ఆల్విన్ 2000 ఎస్ ఎల్ అద్వితీయమైనదంటే అతిశయోక్తి లేదు. ఇది పనిచేసినట్టు ఏదీ చేయదు. ఏళ్ళ తరబడివాడినా దీనికిదే సాటి. ఎటువంటి ఇబ్బందీ కలిగించదు. భారతదేశంలో తయారయ్యే వాటన్నిటిలో ఆల్విన్ రిఫ్రిజిరేటర్ ఒక్కటే నిశ్శబ్దంగా, నిశ్చలంగా సమర్థవంతంగా పని చేస్తుంది. జపాన్ సాంకేతిక పరిజ్ఞానం ఈ గ్యారంటీనిస్తుంది.

ఆల్విన్ రకరకాల సైజులలో లభిస్తుంది. సింగిల్‌డోర్ 85, 165, 300 లీటర్లు, డబుల్ డోర్ 165, 300, 380 లీటర్లు మీ ఇంటికి ఇందులో ఏదో ఒకటి తప్పక సరిపోతుంది. ఆల్విన్‌లో మీకు లభించేదేమిటో చూడండి.

హిటాచి మూలాధారం!
ఆల్విన్ కంప్రెస్సర్ హిటాచితో చేసుకున్న ఒప్పందం ప్రకారం తయారు చేయబడింది. సరళంగాను, నిబ్బరంగాను దక్షతతోను పనిచేస్తుంది.

వోల్టేజి స్టెబిలైజరు అవసరం అసలు ఏమిటి ?
విద్యుచ్ఛక్తిలో 150 నుంచి 260 వోల్ట్సు వరకు జరిగే హెచ్చు తగ్గులను ఆల్విన్ తానంతట తానే సరిచేసుకుంటుంది. అందువలన వోల్టేజి స్టెబిలైజరు అసలు అవసరంలేదు.


చిటికెలో ఐస్ సిద్ధం
ఆల్విన్‌లో ఉన్నటువంటి రోల్‌బాండ్ ఫ్రీజర్ అతిస్వల్పకాలంలో ఐసును తయారు చేయడమే గాక అందులో నిలువ చేసుకునే ఆహార పదార్థాలు రోజుల తరబడి చెడిపోకుండా చేస్తుంది.

సాధారణంగా వచ్చే పెద్దమొత్తాల విద్యుచ్ఛక్తి బిల్లుకు విముక్తి
మహోన్నతమైన జపాన్ సాంకేతిక పరిజ్ఞానం కారణంగా ఆల్విన్ 10 శాతం తక్కువగా విద్యుచ్ఛక్తిని వినియోగించుకుంటుంది.

డీఫ్రాస్టింగ్ ఇంతతేలికగా ఎప్పుడూలేదు.
సులభంగా డీఫ్రాస్టింగ్ చేయడం కోసం నీరు దానంతట తనే తోడి వేసుకునే ఏర్పాటు, లోపలి భాగాలు అతి నునుపుగా వుండటం కోసం దిట్టమైన పాలిస్టైరిన్ ఎ బి ఎస్ లైనింగ్స్ ఏర్పాటు చేయడం జరిగింది.

ఆల్విన్ అనీ అనకముందే సర్వీసు.
ఆల్విన్‌కు మిక్కిలి పెద్దదైన సర్వీసు కేంద్రాల వ్యవస్థ వున్నది. వాటితో మీకు పని ఉండక పోవచ్చు. అయినా అవసరమనుకుంటే ఫోను చేస్తే చాలు మీకు ఎలాంటి సహాయమైనా లభిస్తుంది.


ప్రపంచంలో దేనికీ తీసిపోని రిఫ్రిజిరేటర్
ఎప్పటి కప్పుడు మార్పు చెందుతూ వుండే సాంకేతిక పరిజ్ఞానాన్ని మీ ముందుంచడం కోసం కర్మాగారాన్ని యంత్ర పరికరాలను ఆధునీకరించడానికి రూ. 8 కోట్లను ఆల్విన్ వెచ్చించింది.



IS : 1476
ISI

7 సంవత్సరాలు గ్యారంటి

ఆల్విన్ 2000 ఎస్‌ఎల్ రిఫ్రిజిరేటర్లు



హిటాచి వారి నుండి లైసెన్సు పొందబడినది
HITACHI

అన్ని సమయాలకు ఆల్విన్

అల్లుడు

రెండు సంచుల్నీ అందుకోక తప్పలేదు మూర్తికి అందుకున్నాక తెలిసొచ్చింది వాటి బరువు!

వస్తానమ్మా సరస్వతమ్మా బ్రతికి బాగుంటే మళ్ళీ అంతర్వేది తీర్థానికొస్తాను అంది

మంచిదండి జాగ్రత్తగా వెళ్ళిరండి

జాగ్రత్తలు తీసుకోవడానికి నా దగ్గరే ముందనీ నా బొంద! అన్నట్టు అబ్బాయి నమ్మదగ్గవాడే కదా' మెల్లగా అడిగిందావిడ అయినా అవి మూర్తి చెవిలో పడ్డాయి

బంగారం అనుకోండి మీరలాంటివేం పెట్టుకోకండి

అనుకున్నాన్లే – వస్తానమ్మా

దారి పొడవునా ఆవిడ తన సొదా తమ గత కాలపు గొప్పలూ చెబుతూనే వుంది అసహనంగా వింటూ అనుసరించాడు ఓ ప్రక్కన చేతులు లాగేస్తున్నాయి మరో ప్రక్క ఆవిడ సుత్తి కార్యక్రమం కొనసాగిస్తోంది

తమ శాఖ, గోత్రాల వగైరాలు కనుక్కుని ఎగిరి గంతేసిందావిడ మా వాడివేనే అలా చెప్పు పిల్లాడు బావున్నాడూ అనుకుంటున్నాను ఇందాకట్నుంచీనూ మా వాడివి గనుకే అలా అన్పించిందన్నమాట ఒరే మా చెల్లెలి కూతుర్నిప్పిస్తానూ పెళ్ళి చేసుకోరా వాళ్ళూ బ్రతికి చెడ్డవాళ్ళేగాని మరీ మీలాటి వాళ్ళుకాదులే మీ నాన్నతో మాట్లాడి కాళ్ళుముక్కలాయి కళ్ళకద్దుకుని చేసుకోవాల్సిన సంబంధం అని చెప్పు కట్నం ఇవ్వరని ఇదవ్వకు రెండువేల్దాకా ఇప్పిస్తాన్లే ఎంత ఇదైనా మగపిల్లాడివాయె! '

రోషంతో మూర్తి ముక్కుపుటాలదిరాయి బలవంతాన నిగ్రహించుకుంటూ చప్పుడు కాకుండా పళ్ళు నూరుకున్నాడు

తను వారాలబ్బాయి అయినంత మాత్రాన తననంత హీనంగా లెక్కగడతారా? తను మగాడు బుద్ధిమంతుడు ఆపైన ఫైనల్ ఇయర్ డిగ్రీ స్టూడెంటు! తను వూఁ అంటే పదివేలు కట్నం మిస్తామంటూ జనం క్యూ కట్టరూ?

హుఁ, అసలీ అవమానాలూ, అవహేళనలూ అన్నీ తండ్రి వల్లే వస్తున్నాయి వాళ్ళింటి దగ్గరా వీళ్ళింటి దగ్గరా అడుక్కుతింటూ చదువుకునే బదులు చదువు మానేసి వుద్యోగ ప్రయత్నాలు చేస్తానంటే వినకుండా డిగ్రీ లేకుంటే రెండు పూటలా అన్నం పెట్టే వుద్యోగం దొరకదంటూ కాలేజీలో చేర్పి వారాలు కుదిర్చాడు!

మాట్లాడవేంరా వారాలు తింటున్నా టిక్కు తగ్గలేదు ఒకవిసురు విసిరింది

చేతుల్లోని సంచుల్తో ఆవిడ నెత్తి మీద బాదాలన్పించిందతడికి నువ్వు చేస్తున్న పనేమిటి మహాతల్లీ? తెలిసిన వాళ్ళింట్లోనూ తెలీని వాళ్ళింట్లోనూ పదీ పాతికా భియ్యం అపరాలూ అడుక్కోవడం కాదూ? అని చెప్పాలన్పించింది

ఆవిడ నోట్లో నోరు పెట్టడం ఇష్టంలేక పెద్ద పెద్ద అడుగులెయ్యసాగాడు

'అయ్యో అయ్యో ఆ పరుగేవిటీ ఇప్పుడు నేనేమన్నాననీ, బలేవాడివేనే అందుకే మింగ మెతుకు లేకుండా పోయింది

నలుగురికీ విన్పించేలా గొణుగుతూ అతడా సంచుల్తో ఎక్కడ మాయమవుతాడో నన్న భయంతో గబగబా నడవసాగింది ఆయాస పడ్తూనే

ఆవిడ్ని బస్టాండులో వదిలేసి బస్సెప్పుడొస్తుందో కనుక్కోమని ఆవిడ అంటున్నా విన్పించుకోకుండా వచ్చేశాడు మూర్తి

మనస్సంతా వికలమయ్యింది అండాళ్ళమ్మ గారింటికి వెళ్ళామా వద్దా అని ఒక్కక్షణం తటపటాయించాడు ఆవిడ తప్పకుండా రమ్మని మరీమరీ చెప్పడం గుర్తొచ్చి అటు అడుగు లేశాడు అయిష్టంగానే

గేటు తీస్తోంటే స్కూటరొచ్చి ఆగింది

ఎక్కడి కెళ్ళేవోయ్ నువ్వు రాలేదని కంగారు పడుతూ తీసుకు రమ్మని పంపితేనూ నీ గది కొచ్చేను తాళం వేసుంది అన్నారు స్కూటర్‌కి స్టాండు వేస్తూ అండాళ్ళమ్మగారి భర్త కోటేశ్వర్రావుగారు

ఫ్రెండ్స్ రూమ్ కెళ్ళానండి తనని వెదుక్కుంటూ ఆయనొచ్చినందు కాశ్చర్యపోతూ అన్నాడు

ఇంకా అక్కడే నిలబడ్డావేం మూర్తీ రారా ఇవాళ పెందలకాడే రమ్మని చెప్పేనుగా ప్రొద్దుటపూట కూడా భోజనానికి రమ్మందే కుదరదన్నావాయె సరి సర్లే బాత్‌రూమ్‌లో కెళ్ళి స్నానం చేసిరా దడదడమని వాన కురిసినట్టన్నారు అండాళ్ళమ్మగారు

ఇబ్బందిగా చూశాడతడు కానపుటికేఆమె లోపలి కెళ్ళిపోయింది

ఆ తువ్వాలు తీసుకెళ్ళవోయ్ కోటేశ్వర్రావుగారన్నారు

మరి చేసేది లేక 'ఎందుకొచ్చాన్రా బాబూ' అని తిట్టుకుంటూ బాత్‌రూమ్ కెళ్ళాడు మూర్తి

తలారా చెయ్యి మూర్తీ షాంపూ సీసా లోపలే వుంది చూసుకో మళ్ళీ విడిచిన బట్టలు కట్టుకోకుండా తువ్వాలు కట్టుకున్రా అని కేక పెట్టిందావిడ

కసిదీరా ఆవిడ్నీ ఇలాటి ఇల్లు కుదిర్చిన తండ్రినీ తిడుతూ స్నానం చేసొచ్చాడు

దేవుడి గదిలోకి తీసుకెళ్ళి నుదుట బొట్టు పెట్టిందావిడ కొత్త ఫాంటూ షర్టూ అతడి చేతుల్లో పెట్టింది

అదిరి పడ్డాడతడు తన కళ్ళని నమ్మలేకుండా వున్నాడు మూర్తి

ఆవిడ కళ్ళల్లో నీళ్ళు!

అతడి గుండెలు కరిగి నీరయ్యాయి

బట్టలు కట్టుకో బాబూ కళ్ళు తుడుచుకుంటూ బయటి కెళ్ళి పోయిందామె

ఇది కలో నిజమో తేల్చుకో లేకుండా వున్నాడు మూర్తి

సరిగ్గా సరిపోయిన రెడీమేడ్ దుస్తుల్ని తొడుక్కుని ఫేన్ దగ్గర తలార బెట్టుకున్నాడు అండాళ్ళమ్మగారిలో వచ్చిన మార్పు గురించే ఆలోచిస్తూ

మూర్తీ నీ భర్తనీ భోజనానికి పిలిచిందావిడ

పాయసం గారెలు బంగాళాదుంప కుర్మా కొబ్బరి పచ్చడి

అన్నీ తన కిష్టమైనవే ఆనందంతో వుబ్బి తబ్బిబ్బవుతూ అండాళ్ళమ్మ గారి వంక చూశాడు

వెన్నెల చూపుల్తో కన్నతల్లిలా కన్పించింది

తన గుండెల్నెవరో వుక్కు హస్తాలతో పిండినట్టు బాధపడ్డాడు మూర్తి ఇలాటి అమృతవల్లి గురించా తనేదేదో అనుకుంటూ విషప్రచారం చేస్తున్నాడు?

పొల మారింది

ఆవిడ గబుక్కునొచ్చి తల మీద తట్టింది ఆప్యాయంగా

ఆమె మొఖంలోకి చూడలేక తలొంచుకుని భోంచేశాడు తృప్తిగా

వక్కపొడి ఇచ్చింది

కోటేశ్వర్రావుగార్తో కబుర్లు చెబుతూ కూర్చున్నాడు కాస్సేపు

అండాళ్ళమ్మగారు పది నోటు తెచ్చిస్తూ సినిమా కెళ్ళు బాబూ ఇవాళ మా పెద్దాడి పుట్టిన్రోజు బ్రతికి బట్టకట్టి వుంటే నీ అంతే నీలాగే వుండేవాడు అనేసి గిరుక్కున వెనుదిరిగిందామె కన్నీళ్ళు కనబడకుండా

నిశ్చేష్టుడయ్యాడు మూర్తి

తనవామె కొడుకులానే చూస్తూ తనవాడిలానే మాట్లాడుతూ తన వారికి చెప్పినట్లే పనులు చెబుతోంటే తను కృతఘ్నుడై

తిండిబట్టా సంపదా లేనివాళ్ళు హీనులు కాకపోవచ్చు

అనురాగాల్ని అర్థం చేసుకోలేనివాళ్ళు దౌర్భాగ్యులు కాకపోవచ్చు

కాని –

ప్రేమాభిమానాల్ని అపార్థం చేసుకున్న వాళ్ళు మాత్రం నిశ్చయంగా హీనులూ, దౌర్భాగ్యులూ నికృష్టులూనూ!

నీళ్ళు నిండిన కళ్ళతో బాధగా ఆర్తిగా ప్రాధేయ పూర్వకంగా చూశాడు మూర్తి

ఆమె మాతృదేవతలా కన్పిస్తోంటే క్షమించమన్నట్టు చూశాడు మూర్తి

బిడ్డ తప్పుల్నెన్నైనా క్షమించగల మాతృమూర్తిగా ప్రసన్నంగా చూసిందామె □

బాంబినో ఒక అద్భుతమైన వెర్మిసెల్లిని. పరిశుభ్రమైన పద్ధతిలో ఆధునాతన ఇటాలియన్ యంత్రములతో తయారు చేయబడినది. మిక్కిలి ప్రొటీన్లు కలిగి యుండి క్రొవ్వు పదార్థములు లేకుండుటయే బాంబినో విశిష్టత. వండినప్పుడు కాని, తరువాత కాని ముద్దగా కాకపోవుటమే బాంబినో ప్రత్యేకత. నిమిషములలో బాంబినోతో ఎన్నో రకములైన, నోరూరించే వంటకాలు, ఫలహారాలు తయారు చేయవచ్చును. ఇంకా బాంబినోతో ఎంతో పొదుపు కూడా. నేడే వాడి చూడండి. మీకేతెలుస్తుంది.

బాంబినో ఉప్మా :–

బాంబినోను నేతిలో వేయించి ప్రక్కన పెట్టుకోండి. బాణలిలో 2 చంచాల నూనె వేసి కాచండి. దానిలో ఆవాలు, కరివేపాకు, పచ్చిమిర్చి, ఎండుమిర్చి వేసి అరనిమిషం వేయించండి. తర్వాత ఉల్లిపాయ ముక్కలు వేసి ముదరరంగు వచ్చేంత వరకు వేయించండి. తర్వాత వేడినీళ్ళు పోసి, బాంబినోను, ఉప్పును కలపండి. బాంబినో ఉడికేంత వరకు కలిపి మూత పెట్టండి. తర్వాత రుచికి నిమ్మకాయ రసం, క్రొత్తిమీరి కలిపి వేడి వేడిగా తీసుకోండి.




ఉచితం

బాంబినో వంటల విధానం తెలిపే పుస్తకం, ప్రతీ బాంబినో డీలరు వద్ద.



వెర్మిసెల్లిని

తీపైనా ఖారా అయిన బాంబినోతో రుచే రుచి!



IS:1485 ISI

associated/85-1

బయోగ్యాస్ పరిచయం-6

బయోగ్యాస్ – సమస్యలు

బయోగ్యాస్ టెక్నాలజీ సంతృప్తికరమైన స్థాయిలో ఉంది ప్రభుత్వ ప్రోత్సాహం బాగానే వుంది కాని ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయడానికి స్థానిక సామాజిక ఆర్థిక పరిస్థితులు సాంకేతికంగా చిన్న లోటుపాట్లు ప్రభుత్వాధికార్ల మందకొడి చర్యలతో పాటు బయోగ్యాస్ ప్లాంట్ల గురించి పూర్తి అవగాహన లేకపోవటం మొదలగు కారణాల వల్ల ఆటంకాలు ఏర్పడుతున్నాయి పలితంగా బయోగ్యాస్ ప్లాంట్ల వ్యాప్తి కార్యక్రమం మెల్లగా సాగుతోంది

చాల తక్కువ శాతం కుటుంబాలే కటుంబ సైజు ప్లాంట్లకు కావలసిన పశువులను కలిగియున్నాయని తెలుసు మిగతావారికి 'కమ్యూనిటి బయోగ్యాస్ ప్లాంట్లు తోడ్పడుతాయి కాని సముదాయక పనులు విజయవంతంగా నడవాలంటే గ్రామస్థులు చురుకుగా పాల్గొనడం సహకరించడం అయువుపట్టు

బయోగ్యాస్ కార్యక్రమాన్ని అమలు చేసేందుకు ఏళ్ళ నుండి ఉన్న అదికార వర్గాన్నే ఉపయోగించారు కొందరు బయోగ్యాస్ గురించి కనీస జ్ఞానం లేని వారు కార్యక్రమాన్ని నడుపుతున్నారు జీవితంలో ఒక్కసారి ప్లాంటుని చూడని వారొక చోట ఉంటే బయోగ్యాస్ ప్లాంటంటే అదో రకమైన మొక్క అనుకునేవారు మరొక చోట ఉన్నారు అప్పటికే ఎక్కువ పనితో సతమతమవుతున్న అదికారులకు ఈ కొత్త బయోగ్యాస్ కార్యక్రమం మరొకటిగా వారి పనుల జాబితాకు చేరింది. కావలసిన వస్తువులు (ఇటుకలు, సిమెంటులాంటివి) సరిగ్గా ఉపయోగిస్తున్నారా – వివిధ సైజులకు నిర్ణయించినట్లుగా సిమెంట్‌ను వాడుతున్నారా – నిర్మాణ సమయంలో పర్యవేక్షణ జరుగుతుందా – శిక్షణ పొందిన మేస్త్రీలే ప్లాంటు నిర్మిస్తున్నారా – అన్న ప్రశ్నలకు సంతృప్తికరమైన జవాబులు దొరకవు. ఫలితంగా ప్లాంట్ల నిర్మాణంలో నాణ్యత లోపిస్తుంది. ఈ కార్యక్రమంలో గ్రామస్థులు (కట్టించుకునేవారు) కూడా ఆసక్తిని చూపాలి. కొందరు దీన్ని అప్పు లేక సబ్సిడీ పొందే వస్తువుగా చూస్తారు కానీ దీనివల్ల కలిగే లాభాలను అంతగా పట్టించుకోరు. డబ్బును, మంజూరు చేయబడ్డ సిమెంటును ఇతర పనులకు లేక ఇంటి నిర్మాణంలో వాడడం వల్ల బలహీనమైన అస్తవ్యస్తమైన ప్లాంటు రూపం పోసుకుంటుంది

ఇలాంటి చర్యలు మిగతా రైతు సోదరులకు బయోగ్యాస్ ప్లాంటంటే నిరుత్సాహపరుస్తుంది చక్కగా సవ్యంగా పని చేసే ప్లాంటు నలుగురు రైతులను ప్రోత్సాహపరిస్తే పని చేయని ప్లాంటు పదిమంది ఆసక్తిగల రైతులను నిరుత్సాహపరుస్తుంది

ఒక్కొక్కసారి లక్ష్యాన్ని పూర్తిచేసే ప్రయత్నాలలో విచిత్రాలు జరుగుతాయి ఒక చోట పూర్తి సబ్సిడీ కార్యక్రమంలో పశువులు లేని నలుగురు హరిజనులకు ప్లాంట్లు కట్టించినట్లు తెలిసింది ఇది యజమానికి ఏ విధంగా తోడ్పడుతుంది 'దీంట్లో ఏమి వేసి ఉపయోగిస్తారు? చివరికది ఒక ప్రదర్శన వస్తువుగా లేక ఎల్లలు దాగుడుమూతలు ఆడుకోడానికి తోడ్పడుతుంది కాని కాగితాలపై ఇన్ని ప్లాంట్లు ఇంతవరకు నిర్మించాం – ఇంతవరకు సాదించాం అని అందంగా నివేదికలలో రాసి అల్మారాలను అలంకరిస్తాం అందువల్ల ఆశించిన పలితాలు కనీసం ఆమడ దూరంలోనైనా అగుపించవు

ప్లాంట్లు నిర్మించగానే బాద్యత పూర్తి కాకూడదు

నిర్మాణ లోపం వల్ల పగులుని చూపుతున్న డైజెస్టర్



అవి సక్రమంగా పనిచేస్తున్నాయా లేదా తెలుసుకోడానికి తరచుగా తనిఖీ అవసరం చిన్న చిన్న సమస్యలతో రైతులతో ఒక్కొక్కసారి గాబరా పడిపోతారు వీటినీ చూడటానికే కొత్తవారిని నియమించి రైతుల సమస్యలను పరిష్కరించేట్లు చూడాలి

కొన్ని రాష్ట్రాలలో సంఘ సేవా సంస్థలు ఎంతో ఆసక్తితో పనిని చేబట్టి కార్యక్రమాన్ని ముందుకు నడుపుతున్నాయి వ్యవసాయ విశ్వవిద్యాలయాలు కూడ ఈ పనిలో పాల్గొంటున్నాయి ఆసక్తికరమైన కాలేజీలు కూడా ఈ పనిని చేపట్టవచ్చు ముఖ్యంగా 'నేషనల్ సర్వీస్ స్కీమ్'ను ఉపయోగించుకోవచ్చు తమిళనాడులోని శ్రీ పరాశక్తి మహిళా కాలేజీ దీని (యన్ యస్ యస్) ద్వారా 2000 ప్లాంట్లను స్థాపించారంటే దీనిలో చదివే మహిళా విద్యార్థులు ఎంత చురుకుగా పాల్గొన్నారో తెలుస్తుంది అక్కడి అద్యాపకవర్గం మరియు ప్రతిబాశాలి అయిన ప్రిన్సిపాల్ కుమారి బగీరటీ నిరంతర పరిశ్రమ గ్రామీణాబివృద్ధికి ఎంతో తోడ్పడుతున్నాయి ఇక్కడ దాదాపు పదివరకు మహిళా బయోగ్యాస్ సూపర్‌వైజర్లు కూడ ఉన్నారు

ఆసక్తి గలవారు ఎవరైనా బయోగ్యాస్ ప్లాంట్ల వ్యాప్తి కార్యక్రమానికి చెయూతనియ్యవచ్చు గ్రామస్థులకు బయోగ్యాస్ ప్లాంటు చేసే చమత్కారాన్ని తెలియజేసి ప్రోత్సహించి దరకాస్తులను నింపి అదికారలకు చేర్చి, సబ్సిడీలను – ఋణాలను పొందడంలో, నిర్మాణంలో చేయూతనివ్వడంలో ఏ కొంత చేసినా గ్రామ వంట ఇంధనాల రంగానికి వ్యక్తిగతంగా ఎంతో సేవ చేసినవారవుతారు ఇలా ఉత్తేజపరచి నిర్మింపబడిన ఒక్కొక్క ప్లాంటుకు మూలకారకుడయిన మనిషికి ఇంకా ప్రోత్సహించడానికిగాను డబ్బు రూపంలో పారితోషికం కూడా ప్రభుత్వం ఇస్తుంది

పేడను గృహ కార్యాలయాలలో శుభప్రదమైన పదార్థంగా వాడటం ఏళ్ళ నుండి వస్తున్న సంప్రదాయం పేడను ప్లాంటులలో ఉపయోగించడానికి ఎలాటి సమస్యలు లేవు కాని మనిషి మలవిసర్జన పదార్థాల నుండి వెలువడే

స్వార్థం

ఒక స్త్రీలోని స్వార్థం
తల్లి తండ్రి తో బుట్టువులనుండి
పురుషుడ్ని విడదీస్తుంది
వేరొక స్త్రీలోని స్వార్థం
కోడలునుండి కొడుకుని వేరు చేస్తుంది

—కో వేంకట పాపారావు

గ్యాసును ఉపయోగించడంలో చిత్రవిచిత్రమైన సమస్యలు ఎదురౌతాయి ఎక్కువ గ్యాసును పొందటానికి మరియు పరిసరాలను అభివృద్ధి పరచటానికి లాట్రిన్‌లను బయోగ్యాస్ ప్లాంటుకు కలుపుతారు విసర్జన పదార్థాలు వాటంతట అవే డైజస్టర్‌లోకి చేరుకొనేటట్లు ఏర్పాటుచేస్తారు ఈ పదార్థాలు కంటికి ఎక్కడా అగుపడవు అయినా మానసిక మరియు దురభిప్రాయాల కారణంగా ఊహించని సమస్యలు తలెత్తుతాయి దీనికితోడు నిరక్షరాస్యత కొంతవరకు పాత్ర వహిస్తుంది లాట్రిన్ కలిపిన బయోగ్యాస్ ప్లాంటు నుండి వచ్చిన గ్యాస్‌ను వంటకుపయోగించడానికి గృహస్తురాలు ముందు వెనుక ఆలోచిస్తుంది మొదలే ఒక విదమైన చెడు అభిప్రాయం ఉండడంవలన వచ్చే గ్యాస్‌ను మండించినప్పుడు దూర్వాసన (రానేరాదు) వస్తుందని ఫిర్యాదు చేస్తారు ఎలాటి సందేహం లేకుండా ప్రతి రోజు (లాట్రిన్ కలుపబడ్డ ప్లాంట్ నుండి) వెలువడే గ్యాస్‌ను వాడే ఓ డాక్టర్ కుటుంబం తమిళనాడులో పండగలనాడు లేక శుభకార్యాలనాడు మాత్రం అసలే వాడరు దేవుడికి నైవేద్యం పెట్టాల్సి వస్తుందని కారణం చెపుతారు కర్ణాటకలో ఓ కుటుంబం ఒక శుభ కార్యక్రమ సందర్భాన అతిథుల్ని ఆహ్వానించారు కబుర్లాడే సందర్భంలో ఆ యింటిలోని బయోగ్యాస్ ప్లాంటుకు లేట్రిన్ కలిపినట్లు ప్రస్తావన వచ్చింది ఇంకేం' తక్షణమే ఒకరి తర్వాత ఒక్కొరు మెల్లిగా, తెలివిగా వండిన పదార్థాలను తినవలసి వస్తుందని రకరకాల కారణాలు చెబుతూ నిష్క్రమించారు నిరుత్సాహకరమైన మరియు శోచనీయమైన పరిస్థితి ఒక వైపున ఉంటే ఒక్క గుజరాత్‌లో నే దాదాపు 4500 లకు పైగా బయోగ్యాస్ ప్లాంట్లు లేట్రిన్‌తో కలుపబడి పనిచేస్తున్నాయి ప్రోత్సాహకరమైన ఫలితాలను చూపుతున్నాయి అక్కడి ప్రజలు ఈ పద్ధతిని సంతోషంతో స్వీకరించారు గ్యాస్ మరియు ఎరువుల పట్ల ఎలాటి అనుమానాలు, సందేహాలు, అయిష్టం అన్నది లేదు మహారాష్ట్రలో కూడ యిదే పరిస్థితి ఉంది ఇక్కడైతే తెలివైన గృహస్తురాలు రెండు లెట్రీన్ రూమ్‌లను కలిపి ప్లాంటు నిర్మించింది ఒక రూమ్‌ను తమకుటుంబం మాత్రమే ఉపయోగిస్తుంది రెండవ రూమ్‌ను చుట్టుప్రక్కల నివసించే లేట్రీన్ రూమ్ వసతి లేని వారి నుండి ప్రతి నెలా ఒక్కొక్కరి నుండి 5 రూపాయలు తీసుకుంటు ఉపయోగించుకోనిస్తుంది ఈ విధంగా తమ కుటుంబానికి సరిపడే వంటను వచ్చే గ్యాస్‌పై తయారుచేయడమే గాక ప్రతి నెల డబ్బు రూపంలో ఆదాయం మరియు ఎరువు లభిస్తుంది మలవిసర్జన పదార్థాలను గ్యాస కొరకు ఉపయోగించడం మరియు ఉపయోగించకపోవటం పట్ల తమాషా ఉదాహరణలున్నాయి గ్రామస్తులకున్న దురభిప్రాయాలన్నింటిని పారద్రోలేందుకు అధికార్లు, సంఘ సేవకులు మరియు ఆసక్తి గలవారు తీవ్రమైన కృషి చేయాలి ప్రతి కుళ్ళిపోయే లక్షణమున్న వ్యర్థ పదార్థాన్ని బయోగ్యాసు ప్లాంటు బంగారంగా మారుస్తుందన్న నగ్న సత్యాన్ని వాళ్ళ నుండి మస్తిష్కాలలోకి చొప్పించి స్థిర పడిపోయేటట్లు చేయడం నిజంగా ఒకపెద్ద సవాలే'

ఆహార రంగంలో హరిత విప్లవాన్ని సాధించిన మనం దృఢ ఆశయాన్ని ముందుంచుకుని కఠిన పరిశ్రమ చేస్తే త్వరలో నే వంట ఇందనాల రంగంలో 'బయోగ్యాస విప్లవం తీసుకురావటంలో సందేహంలేదు దానికి మీరు ఏ విదంగా చేయూత నిస్తారో ఆలోచించుకోండి మరి'

(అయిపోయింది)

వ్యాసం, ఫోటో టి సంపత్‌కుమార్

జిగి-బిగి

ఎమ్.హరా



"ఎక్స్క్యూజ్ మీ.... మీ పేరు అమ్మాయిగారా"

వొంటరిగా వున్న యువతులని పలుకరించి పరిచయం చేసుకునే సవాలక్ష మొగ వేషాల్లో యిదో పద్ధతని, తనని ప్రశ్నిస్తున్న అతని వంక కొండంత కోపంగా చూస్తూ పిసరంత దూకుడుగా అంది అమ్మాయి–

"మీ పేరు అబ్బాయిగారా"

"కరక్టుగా చెప్పేశారు నా పేరు మీకు తేలుసే" అంటూ అందమైన ఆమె సోగ కళ్ళని కవ్వింపుగా చూస్తూ, హడావిడిగా తన శక్తికి మించి సంబరపడుతూ, చెక్కు చెదరని తన క్రాఫ్‌ని అతి నాజూగ్గా సరిచేసుకున్నాడు అబ్బాయి.

అంతే అతని ధోరణికి ఆమె హారతి కర్పూరంలా గుప్పుమని మండింది

మీ పేరే కాదు మీ వూరు వునికీ జాతకం గట్రా అంతా నాకు తెలుసు యింకొంచెం సేపట్లో చలిజ్వరం రాకపోయినా మీరు వొణికిపోతారు బోధి వృక్షం లేకపోయినా ఈ బస్‌స్టాప్ నీడలో మీకు జ్ఞానోదయమవుతుంది అందామె వీలైనంత ఉద్రేకంగా వూగిపోతూ అందమైన తన అవయవు వొంపుల్ని ఎగజిమ్ముతున్న చిన్ని చిన్ని పూల గ్రీన్ కలర్ సిల్కు శారీని చురుగ్గా సవరించుకుంటూ, హూ ఈజ్ హు పుస్తకాన్ని చేతులు మార్చుకుంటూ

ఆమె మాటలకీ చేష్టలకి పిసరంత ఉలిక్కిపడినట్టు అతని కుడి కాలు బెణికింది అయినా అతనేమాత్రం తొణక్కుండా మీరు చాలా తొందరగా తొందరపడుతున్నారు మీ పేరు అమ్మాయిగారు కాకపోయినా నాపేరు అబ్బాయే యిప్పుడే రోడ్డు మీద దొరికిన ఈ హాల్ టికెట్ కవరు మీది కాకపోతే అంటూ బుడి బుడి దీర్ఘాలు తీస్తూ తన చేతిలోని కవరుని ఆమెకి చూపించసాగాడు

అది బస్టాప్ అక్కడ వాళ్ళిద్దరే వున్నారు నిండు యవ్వనంతో మిడిసపడుతున్నాడు సూర్యుడు రోడ్డుపై జనసంచారం అంతగా లేదు

బాగా మొనతేలిన ముక్కు చివర్ని తర్జనితో మృదువుగా వెనక్కి నెట్టి ఆమె గబ గబా ఒక్క క్షణం ఆలోచించి గబుక్కున హూ ఈజ్ హు పుస్తకాన్ని దులిపింది ఆరు శవాలు క్రింద పడ్డాయి రెండు చీమలు రెండు నల్లులు రెండు

దోమలు హాల్ టికెట్ కవరు కనబడనందుకు ఆమె కంగారుపడింది చేతి గాజులు సుమదుర సంగీతం ఆలపించగా పుస్తకంలో పేజీలు త్రిప్పుతూ దొంగ చూపులతో అతని వంక చూడసాగింది

ఫుల్ హాండ్స్ వైట్ కలర్ టకప్‌లో ట్రిమ్‌గా హీ మాన్‌లా వున్న అతన్ని చూడగానే ఆమె మదురంగా మథనపడింది ఆమె వయస్సుని అతి క్రూరంగా హింసించసాగింది మనసు అతని అందాన్ని అంతవరకు గమనించనందుకు తనని తాను తనవితీరా గుర్తుకు వచ్చిన తిట్లతో తిట్టుకోసాగింది

గుచ్చి గుచ్చి చూస్తున్న అతని చూపులకి తట్టుకోలేక గబాల్న మందహాసపు మల్లెలు కురిపిస్తూ ఆ కవరు నాదే నా పేరు అమ్మాయే మీకెక్కడ దొరికింది థాంక్స్ థాంక్స్ టూ మచ్ అంటూ రెప్పపాటు కాలంలో అతి లాఘవంగా అతని చేతిలో నలుగుతున్న కవరుని అందుకుంది అమ్మాయి

టూ మచ్ మెన్షన్ నాట్ చూశారా మీరెంత వేగంగా తొందరపడ్డారో ఈ తప్పు మీది కాదు ఈ స్పీడ్ యుగానిది అనుమానం ముందు పుట్టి ఆ తరువాత ఆడది తీరిగ్గాపుట్టిందంటారు

మీరు నాతో చాలాసేపు మాట్లాడాలని ముచ్చట పడుతున్నట్టున్నారు నాకు వినే సహనం లేదు అర్జంట్‌గా పరీక్ష కెళ్ళాలి మీ సహాయానికి మరొక్క సారి థాంక్స్

వొట్టి థాంక్స్ రిపీట్ చేసి మీరు చేతులు దులుపుకుని వెళ్ళిపోతున్నారు నేను నిండా కష్టాల్లో మునిగి వున్నాను మాది బక్కపాలెం ఎం ఏ ని మాత్స్‌తో ఉద్ధరించాను నేనీ వూరికి కొత్త ఈ వూరి ఎల్లలు తెలియవు నేనూ మీలా నిరుద్యోగినే మీరు వెళ్తున్న పరీక్షకే నేను వెళ్ళాలి ఎగ్జామినేషన్ సెంటర్‌కి దారి తెలియదు మీకు అభ్యంతరం లేకపోతే మీ వెంట వస్తాను

అతని మాటలకి పూరించే ఆనందమూ అనుమానమూ అమ్మాయిని అటూ యిటూ లాగుతున్నాయి

ఏమిటీ ఆలోచిస్తున్నారు? నేను మీకీ కవరు యివ్వకపోతే రిటెన్ టెస్టు వ్రాయలేరు మీరీ పరీక్ష రాయకపోతే ఉద్యోగం రాదు జాబ్ రాకపోతే ఈ జీవితమింతేలే' బాపతు రికార్డులు వేయమని వివిదభారతికి కార్డులు రాసి రేడియో ముందు బాసి పీట వేసుకుని కూర్చోవలసిన కర్మ మీకు పట్టేది అటువంటి కష్టం రాకుండా మీకు హాల్ టికెట్ యిచ్చాను మీరేమో సింపుల్‌గా థాంక్స్ చెప్పి తప్పుకుంటున్నారు

అతని మాటలు వింటూ ఆమె చకచకా ఆలోచిస్తున్నది

తానీ ఉద్యోగంపై ఎన్నెన్నో ఆశలు పెంచుకుంది గత ఋతువంతా శెలవు రోజులు మినహాయించి ప్రతి రోజూ లైబ్రరీకి వెళ్తూ పంచకూళ్ళ కషాయంలాంటి జనరల్ నాలెడ్జిని కాలకూటవిషంలా మ్రింగింది తానిప్పుడు వెళ్తున్నది కాంపిటిటీవ్ ఎగ్జామ్స్‌కి పోటీ పరీక్ష ఎవరికి ఎక్కువ మార్కులు వస్తే వాళ్ళకి ఉద్యోగం వస్తుంది తానా బి ఏ గట్టు ఎక్కింది ఈ అబ్బాయి యింకో మెట్టు ఎక్కి ఎం ఏ అయిందనిపించాడు పైగా బ్రిలియంట్‌లా కనపడుతున్నాడు అతనికన్నా తనకి తక్కువ మార్కులు వస్తే ఉద్యోగం రాకపోవడానికి అవకాశాలు అరుదుగా లేవు అయినా వేలాదిమంది అపియర్ అవుతున్న పరీక్షకి యితను వస్తే తనకి ఉద్యోగం రాదా? ఏమో

ఏది ఏమైనా పోటీ పోటీనే ఒకడు తగ్గినా తగ్గినట్లే తాను రోడ్డు మీద పారేసుకున్న హాల్ టికెట్ కవరు యివ్వడానికి అవసరానికి మించి మాటలు పెంచాడు యిప్పుడు తన వెంటపడి యింకేం అల్లరి చేస్తాడో ఈ అబ్బాయిని దారి తప్పించాలి దారి తెలియని ఈ బాటసారిని వీలైనంత త్వరగా వదుల్చుకోవాలని నిర్దాక్షిణ్యంగా నిశ్చయించుకుంది అమ్మాయి

మీరు నా వెంట రావడానికి నాకెటువంటి అభ్యంతరం లేదు నేనిప్పుడు స్వాములవారి ఆశ్రమానికి వెళ్తున్నాను స్వామీజీని మనసారా సేవించి ఆశీస్సులు పొంది పరీక్ష రాస్తాను నావెంట వస్తే పరీక్షకి లేటుగా వెళ్ళవలసి వస్తుంది నాకైతే పరవాలేదు స్వామీజీ శక్తివల్ల పరీక్షని ఈజీగా బరిక పారేస్తాను మీకు అనవసరపు శ్రమ మిగులుతుంది అంది అమ్మాయి స్వామీజీ



జిగిబిగి

పేరెత్తగానే అతను వెంట పడడని ఆమె పేరాశ

స్వాములన్నా, పాములన్నా బాబాలన్నా, అమీబాలన్నా, అమ్మలన్నా, కొమ్మలన్నా నాకు కరువులేని భయం భక్తి ప్రేమా వున్నాయి ముఖ్యంగా ప్రసాదమంటే నాకు చాలా యిష్టం ఈ వూరి స్వామీజీ గురించి నేనెక్కడా వినలేదే అన్నాడతను ఆమెకి ఏమాత్రం తీసిపోకుండా

ఖంగుతిన్న అమ్మాయి దొంగ దగ్గు దగ్గి అమాయకంగా చూస్తూ అంది

మా స్వామీజీ గారి ఘనత పేపర్లకెక్కేంతగా ముదిరిపోలేదు అయినా వారు సర్వసంగపరిత్యాగులు పబ్లిసిటీ అంటే పెడముఖం పెడతారు శ్రీవారికి నా అనే వారు లేరు పైసా ఆస్తి లేదు అప్పులేదు కనీసం స్వంత భార్యకూడా లేదు

అయినా శ్రీవారు పులిహోరా, చక్రపొంగలి కొబ్బరి ముక్కల ప్రసాదం పెట్టరు ఎందుకంటే ఆయన అనారోగ్యం ఎటూ పారిపోకుండా, బి పీ, డయాబిటిస్ అజీర్ణం వగైరాలు ఎల్లవేళలా కాపలా కాస్తూ వుంటాయి ఉప్పు, కారం తీపి, పులుపు, వలపు ఆయనకి ఆమడ దూరంలో వుంటాయి స్వామీజీ గుప్పెడు మట్టిని ప్రసాదంగా యిస్తారు ఆ మట్టిని గులకరాళ్ళతో సహా కరకరా నమిలి మింగడం ఎంత కష్టమో రోజూ తింటున్న నాకు తప్ప యింకెవరికీ తెలియదు మీలాంటి అందమైన హేండ్‌సమ్ పర్సనాలిటీ నోట మట్టిగొట్టడం నాకు సుతారామూ యిష్టంలేదు

అందుకని మీరు బుద్ధుడి కజిన్‌లా కాసేపు యిక్కడ నిల్చోండి ఏడో నెంబర్ బస్ వస్తుంది ఆ బస్సెక్కి నార్త్ స్ట్రీట్‌లో దిగండి అక్కడ మళ్ళీ మూడో నెంబర్ ఎక్కి తూర్పు బజారులో దిగండి ఆ బస్‌స్టాప్‌కి ముక్కు సూటిగా పది అడుగులు వేస్తే చాలు మన పరీక్షసెంటర్ కాలేజీ దెయ్యంలా కనపడుతుంది

అతను మాట్లాడడానికి ఎటువంటి అవకాశం ఇవ్వకుండా గడగడా వాగేసి గాఢంగా గాలి పీల్చసాగింది అమ్మాయి

మట్టిని ప్రసాదంగా స్వీకరించగల భక్తుల్ని చాలామందిని చూశాడు అబ్బాయి గుప్పెడు మట్టిని గుటకలు వేస్తూ తినగల గాఢమైన భక్తి లేదతనికి ఆమె అంతగా వద్దంటున్నప్పుడు వెంటపడడం జయం కాదనుకున్నాడు ఆమె మెప్పు పొందడానికి బుద్ధిమంతుడైనాడు అబ్బాయి

రెండో నెంబర్ బస్ వచ్చింది బాబాని సేవించి వస్తాను కాలేజీలో కలుద్దాం బై బై అంటూ చూడముచ్చటగా ముంగురులు సవరించుకుంటూ బస్సెక్కింది అమ్మాయి

సియూ అంటూ ఆమెకి సెండాఫ్ యిచ్చాడు అబ్బాయి బస్సెల్లిపోయింది ఈ అమ్మడితో రెండో అధ్యాయం పరీక్ష హాల్లో ప్రారంభించాలని, వూపిరి ఆడనంత ఉత్సాహంతో కలలు కంటున్నాడు అబ్బాయి

అతను ముప్పావు గంట వెయిట్ చేసిన తరువాత వచ్చిన ఏడో నెంబర్ బస్సెక్కి అరవై నిముషాలు ప్రయాణం చేసి నార్త్ స్ట్రీట్‌లో దిగాడు అక్కడ అరగంటసేపు తచ్చాడి చివరికెలాగైతేనేం మూడో నెంబర్ ఎక్కి తూర్పు బజారులో దిగాడు యదాలాపంగా టైం చూసుకున్నాడు అప్పటికే పరీక్ష మొదలెట్టి అరవై నిముషాలు దాటిందని అతని బుద్ధికి తట్టగానే ప్రేమ మైకం పూర్తిగా తొలిగిపోయింది తిన్నగా ముక్కు సూటిగా నడవసాగాడు అతనికి కాలేజీ కనబడలేదు గానీ మైలు రాళ్ళూ పంట పొలాలు కనబడినాయి

అతన్ని ఆవేశం, తిక్కా తగు పాళ్ళలో ఆవహించాయి అమ్మడు మాటలు నమ్మి మూగగా గుడ్డిగా వూరి పొలిమేరలు దాటిపోతున్నందుకు అవమానంతో వుడికిపోయాడు

ఆ అవమానాగ్నిని భరించలేక చల్లబడడానికి రోడ్డు ప్రక్కనున్న దిగుడు బావి దగ్గరికి వెళ్ళాడు కాళ్ళూ చేతులూ ముఖం కడుక్కుని కాసిని నీళ్ళు త్రాగుదామనుకున్నాడు కానీ అతని కాళ్ళు ముందుకు సాగలేదు దిగుడు బావి దగ్గర యిక్కడ ఆత్మహత్యలు చేసుకోరాదు' అనే బోర్డు అతన్ని వెక్కిరించింది

ఏందబ్బాయ్ యింకా ఆ బోర్డుని సదవడం పూర్తికాలేదా? వొక్కడుగు ముందుకు వేస్తే కాళ్ళిరగగొడ్తా పరీచ్చలప్పుడు సదువూ సట్టుబండలు లేకుండా సిల్క్ స్మితా, జయమాలిని సినిమాలు అర్ధరాత్రి షికార్లు లాడ్జీలు బుడ్లు, పరీచ్చ తప్పగానే బావుల్లో దూకడం పొలాల మందులు మింగడం– అంటూ అచ్చోసిన ఆబోతులా వస్తున్న దిగుడు బావి కాపలావాడిని చూడగానే వెనక్కి తిరిగి చూడకుండా వూళ్ళోకి పరిగెత్తాడు అబ్బాయి

* * * . * *

యిక రాయలేక పోయింది అమ్మాయి పరీక్ష ఫీజు క్రింద పాతిక రూపాయలు వసూలు చేశారన్న కసితో పది అడిషనల్ షీట్స్ తీసుకుంది

చాలా కాగితాలు తీసుకుంటున్నారు కొంప తీసి సీరియల్ నవల రాస్తున్నారా అంటూ వెకిలి నవ్వు చిలకరించి గొణిగాడు ఇన్విజిలేటర్ ఏమాత్రం అవకాశమున్నా సరే ఆడదాన్ని అల్లరిపెట్టాలనే యింగితమున్న మొగవాడు

అవును నవల రాస్తున్నాను ఎటువంటి అభ్యర్ధన లేకుండా నాకు కావలసిన రిఫరెన్స్ పుస్తకాలు సప్లై చేసిన మీకు కృతజ్ఞతలని కూడా రాస్తున్నాను అంది అమ్మాయి సన్న సన్నగా పాము బుసలా

తల్లీ అంతంత మాటలనకు నా ఉద్యోగం హుష్ కాకి అవుతుంది పెళ్ళాం ఎల్లలు లేని వాణ్ని కట్నం బేరం యింకా సెటిల్ కాలేదు నన్నిలా గుమస్తాలా బ్రతకనీ– అంటూ చేతులు జోడించినంత పని చేశాడు ఇన్విజిలేటర్

యికనైనా బుద్ధిగా వుండు అన్నట్లు అతన్ని కళ్ళతో కోప్పడి చిరునవ్వుతో క్షమించేసింది రెట్టించిన ఉత్సాహంతో మూడు గంటల పేపరుని గంటన్నరలో ఆన్సర్ చేసి తుది మెరుగులు దిద్దుతోంది అమ్మాయి

అంతలో పరీక్ష హాల్లోకి ఓ పెద్ద ఆఫీసర్ వచ్చాడు పొట్టని సవరించుకుంటూ టైని క్రిందికి లాక్కుంటూ ఫాంట్‌ని పైకి తోసుకుంటూ ఆపసోపాలు పడుతూ ఉపన్యాసం ప్రారంభించాడు


పరీక్ష రాస్తున్న అభ్యర్థులకి చిన్న గమనిక మీరందరూ సీనియర్ క్లర్క్స్ పరీక్షకి వచ్చారు చాలాసంతోషం మీకో చిన్న విషాద వార్త చెప్పడానికి విపరీతంగా చింతిస్తున్నాను కొన్ని అనుకోని అవాంతరాల వల్ల ముఖాతఃచెప్పలేని కారణాల వల్ల జూనియర్ క్లర్క్స్‌కి ఉద్దేశింప బడిన క్వశ్చన్ పేపర్లు మీకివ్వబడినాయి మీకివ్వ వలసిన ప్రశ్నా పత్రాలు పొరపాటున జూనియర్ క్లర్క్స్‌కి యివ్వ బడినాయి ఈ పొరపాటు చర్య అదిక ఆలశ్యంగా నా దృష్టికి వచ్చినందుకు నేను గాడంగా సిగ్గు పడుతున్నాను మీరిప్పుడు రాసిన పరీక్ష కాన్సిల్ చేశామని చెప్పడానికి విచారిస్తున్నాను మీరు ఎటువంటి ఫీజు చెల్లించకుండానే, మళ్ళీ సీనియర్ క్లర్క్స్ పరీక్ష వ్రాయడానికి వీలైనంత త్వరలో అంటే మూడు లేక ముప్పై మాసాల్లో ఏర్పాటు చేస్తామని హామీ యివ్వడానికి సంతోషిస్తున్నాను

ఆయన ఉపన్యాసం కొనసాగలేదు పరీక్ష హాల్ యుద్ధరంగంలా మారింది తిట్టండి గిల్లండి రక్కండి కుమ్మండి యిత్యాది కేకలతో కాండిడేట్స్ ముందుకు వస్తున్నారు ఇన్విజిలేటర్లు పెద్ద ఆఫీసర్ వెనకాల దాక్కున్నారు పెద్దాఫీసర్ ముందు పోలీసులు నిల్చున్నారు యుద్ధం ప్రారంభమయింది

నెత్తిపై రెండు చేతులు పెట్టుకుని కుతితీరా కసిగా ఏడ్వాలనుకుంది అమ్మాయి ఆ రణరంగంలో తన రోదన రక్తికట్టదని బయటికి వచ్చింది ఆమెకి బక్కపాలెం అబ్బాయి గుర్తుకు వచ్చాడు అతన్ని మోసం చేసినందుకు తనకి శాస్తి జరిగిందని ఉడుక్కుంది సంతోషించింది తూర్పు దిక్కుకి దణ్ణం పెట్టి యింటికి బయలు దేరింది అమ్మాయి

బక్కపాలెం అబ్బాయి ఆచూకీ కోసం రోడ్డంతా కలియజూస్తూనే యింటికి చేరింది అమ్మాయి

ఆ యింటిముందు 'ప్రజాసేవ కంపెని' అనే బోర్డు వ్రేలాడుతున్నది రోడ్డు





మీద నుంచి చూస్తే ఆ యిల్లు బీదగా కనబడుతున్నా అది లంకంత కొంప అయింటి యజమాని అటు రాముడికీ యిటు రావణుడికి దగ్గర వాడైన విబీషణుడు కాదు అటు కాని వారికి యిటు అయిన వారికి ఆనందం కలిగించే ఉబయానందానిదాయిల్లు

అయింటి వరండాలో లెక్కకి అందే బెంచీలున్నాయి ఆ బెంచీలపై లెక్కకి అందని జనం కిక్కిరిసి కూర్చున్నారు ఎవరి అవసరం వారిది ఎవరి స్వార్థం వారిది సేవ చేయించుకోవడానికి వొక్కరొక్కరే లోపలి గదిలోకి వెళుతున్నారు వస్తున్నారు లోపలిగదిలో రివాల్వింగ్ చైర్‌లో కూర్చున్న ఉబయానందం ఉచితంగా ప్రజాసేవ చేయడం లేదు అందుకు సాక్ష్యాలు అయింట్లో వున్న సోపాలు ఫ్రిజ్, ఎయిర్ కూలర్ ఐరన్‌సేవ్ పోన్ వగైరాలు

అయ్యా నాపేరు లక్ష్మీపతి గజలక్ష్మికి స్వయానా బర్తని ఏదో మా శ్రీమతి దయవల్ల పెద్ద బిజినెస్ చేస్తూ యిలా టై కట్టి బ్రతికేస్తున్నాను మా బేబీని లోయర్ కే జీ లో చేర్పాలి రేపు కాన్వెంట్‌లో పేరెంట్స్ ఇంటర్వ్యూ వుంది మా గున్న ఏనుగు సారీ మా బార్యామణితో స్కూల్‌కి వెళ్తే మా బేబీకి సీటురాదు పైగా బరింపరాని అవమానం వస్తుంది మా ఆవిడకి అరవం, కన్నడం ఇంగ్లీషు హిందీ మళయాళమే గాక తెలుగులో కూడా చదవడం రాయడం రాదు చెక్కులపై చేవ్రాలు మాత్రం చేయ గలదు అందుకని రేపు ఇంటర్వ్యూలో నాకు బార్యగా యాక్ట్ చేయడానికి యాక్టివ్‌గా ఇంగ్లీషు మాట్లాడే స్మార్ట్ గరల్ కావాలి కిరాయి ఎంతైనా సరే అంటూ నల్లటి పది వేళ్ళకున్న ఎనిమిది ఉంగరాలని సవరించుకుంటూ అనీజీగా సోపాలో కదిలాడు లక్ష్మీపతి

మీ కష్టాన్ని అర్థం చేసుకున్నాను గజపతి గారూ మీకోసమే కదండీ నేనీ ప్రజాసేవ కంపెనీ పెట్టింది శుభం మీ బేబీకి కాన్వెంట్‌లో సీటు వస్తుంది ఇంటర్వ్యూ టైంలో మాత్రం మీకు భార్యగా యాక్టు చేయడానికి అప్ట్ డేట్ అమ్మాయిని పంపిస్తాను టకటకా ఎక్కాలు అప్పచెప్పినట్టు ఇంగ్లీషు మాట్లాడే పడుచు పిల్లని పంపిస్తాను కేవలం ఇంటర్వ్యూ నిమిత్తం అమ్మాయి అద్దె రెండు వందలు యికపోతే కిరాయి రౌడీల కూలీ మూడు వందలు వెరసి అయిదు వందలివ్వండి అంటూ ఫారిన్ (పరాయి రాష్ట్రపు) బీడీ వెలిగించాడు ఉభయానందం

కిరాయి రౌడీలా ఎటువంటి అరమరికలు లేకుండా దడుచుకున్నాడు లక్ష్మీపతి

అవును ఏదో రోజులు గడవక మిడిల్‌క్లాసు ఫామిలీ లేడిస్ ఈ పార్ట్‌టైం జాబ్‌లకై ఎగబడుతున్నారు వాళ్ళ ఆర్థిక అవసరాలు ఆసరాగా తీసుకుని పేట్రేగి పోతున్నారు డబ్బున్నవాళ్ళు అందుకే కిరాయి శాడీలు మీరు మంచిగా వుంటే శాడీలు మీ జోలికి రారు పిచ్చి పిచ్చి పడకింటి వేషాలు వేస్తే మాత్రం మిమ్మల్ని పార్సిల్ చేసి పుత్తూరు పంపిస్తారు

నేనటువంటి వాడిని కాదు నాలుగు లక్షల కట్నమిచ్చి నన్ను కొనుక్కున్న మా ఆవిడ సదా నీడలా నన్ను వెంటాడుతూనే వుంటుంది నా శీలాన్ని శంకించకండి నేను శ్రీరాముడి లాంటి వాణ్ని మూడు వందలిస్తాను అమ్మాయిని పంపించండి అంటూ తన చేతులు కాళ్ళు లెక్క పెట్టుకో సాగాడు లక్ష్మీపతి

నేను నమ్మను మనకిప్పుడు రాజులేడు యధా మంత్రి తధా వోటరన్నారు మీరు తల్లక్రిందులుగా తపస్సు చేసినా శ్రీరాముడు కాలేరు ఎందుకీ అనవసరపు తర్జన భర్జన బయట చాలా మంది వున్నారు వేగిరం డబ్బు యివ్వండి లేదా బయటికి వెళ్ళండి అంటూ తొందర చేసి లక్ష్మీపతి దగ్గర అయిదు వందలు దండుకుని లక్ష్మీ లాల్చీ జేబులో కుక్కేసి 'నెక్స్ట్' అంటూ బెల్ కొట్టాడు ఉభయానందం

స్ప్రింగ్ డోర్స్ తెరుస్తూనే ఉభయం నువ్వు అభయ మిస్తే గాని ఈ హరిదాసు ప్రాణం నిలువదు అంటూ గాలి వానలా వచ్చిన హరిదాసు సోఫాలో కుప్పలా కూలిపోయాడు

మళ్ళీ ఏమొచ్చిందయ్యా మీ మావ గంటయ్య క్షేమమేనా అంటూ తన జులపాల జుట్టుని సరిచేసుకున్నాడు ఉభయం

యిప్పటి వరకు క్షేమమే యిక కొన్ని గంటలే మా మావ గంటయ్య గాలి పీలుస్తాడని, తమ డిగ్రీ సర్టిఫికెట్స్ చూపించి మరీ మరీ చెబుతున్నారు డాక్టర్లు

శుభం ఎంత మంచిమాట చెప్పావయ్యా కంగ్రాట్స్ ఆయన హరీ అనే టైంలో నువ్విలా బలాదూర్‌గా తిరిగితే ఎలా? మీ మావ అసలే అనుమానపు పక్షి ఆస్తి అంతా యింకెవరికైనా రాసి పారేస్తాడు

ఆ రాయడం ఎప్పుడో పూర్తి చేశాడు కన్న కూతురిని ఇల్లరికపు అల్లుడిని చెత్తకుండీ పాలు చేశాడు మా ప్లీడర్ యిప్పుడే వీలునామా యిచ్చాడు చదువు నీకే తెలుస్తుంది అంటూ వీలునామా కాగితాలు యిచ్చాడు హరిదాసు

కళ్ళద్దాలు సవరించుకుంటూ వీలునామా చివరి పేజీని చదవ సాగాడు ఉభయం


–'నా అంత్యక్రియలు అత్యంత వైభవంగా దీపావళి పండుగలా జరగాలి నేను కన్ను మూయగానే కనీసం వంద మందైనా ఘొల్లు ఘొల్లుమని ఏడ్వాలి ఏడుస్తున్న ప్రతీ పది మందిలో వొకరు తప్పకుండా స్పృహతప్పి పడిపోవాలి నా శవాన్ని చూడడానికి జనం విరగబడాలి ఆ తోపిడిలో నాకు తోడుగా వొకరిద్దరు వస్తే నా ఆత్మ శాంతిస్తుంది నా శవానికి అర్ధశాతం సువాసన పూలదండలూ, వొకటిన్నర డజన్ల చెమ్కీ దండలూ, నాలుగు పుంజాల గంధపు మరియు కర్పూరపు దండలు వేయాలి


నేను చచ్చానని ఈ వూరంతా తెలియ డానికి నా శవాన్ని లారీపై వూరేగించాలి



రసనా ప్యాకెట్ విప్పండి.
ఎప్పుడైనా సరే, ఉత్సవ ఉల్లాసం పొంగి పొర్లనివ్వండి.

పార్టీ ఇవ్వడం ఇంతవరకు ఇంత సులభంగా ఎప్పుడూ వుండలేదు. స్నేహితులని ఆహ్వానించండి. ఒక ప్యాకెట్ రసనా విప్పండి. ఇంకో అరరే! బహుకాల దర్శనం అని అనీఅనక ముసుపే అదిగో, ఒక గొప్ప పార్టీ ప్రారంభం! రసనా పార్టీలలో అందరికీ ఇవ్వడానికి దీనికి మించిన సాఫ్ట్ డ్రింక్ లేదు. ఎందుకంటే అందరికీ రసనా అంటే ఇష్టం. రసనా ఎవరికీ ఏది కావాలో అందిస్తుందిగా! సులభంగా తయారు చేసుకోగల 9 వసందైన రుచులు. ఆరెంజ్, పైనాపిల్, లైమ్, కాలాఖట్టా, మిక్స్డ్ ఫ్రూట్, రోజ్, ఖస్, మసాలా మిల్క్, మసాలా సోడా. వలా ఒకటి. పెయిన్ లేక జిన్ మరియు చిరుబుడగలతో పొంగే సోడాతో కలిపి ఎలాగైనా ఇవ్వండి. మజా అద్భుతం! అంతేకాదు. రసనాపై పెద్ద ఖర్చు మరే స్క్వాష్/సిరప్పై పెట్టే ఖర్చులో సగం కంటే తక్కువే. చూస్తారేం, ఆనందించండి!





రసనా
సాఫ్ట్ డ్రింక్ కాన్సెంట్రేట్
ఎంతో రుచి
ఎంతో ఆదా.
ఇప్పుడు రకరకాల రుచులు

ఇచ్చట కూడా లభ్యం: కువైట్, దుబాయ్, బహరీన్, మారిషస్, కైరో, ఖార్తూమ్, లుసాకా, నైరోబీ, జిద్దా, అస్లో, లండన్.

తయారుచేయువారు: పియోమా ఇండస్ట్రీస్, అసర్వా, అహమ్మదాబాద్ 380 016.

Mudra: A-PI-2122 TEL

జిగిబిగి

లారీని కాగితం పూలతో అందంగా అలంకరించాలి వూరేగింపులో బాణా సంచా కాల్చాలి బాండ్ మేళం మ్రోగాలి మంత్రాలతో దద్దరిల్లాలి స్మశానం స్థానిక పత్రికలు ప్రత్యేక సంతాప సంచికలు ప్రచురించాలి

యిలా జరగని పక్షంలో నేనింతకాలం చేసిన ప్రజాసేవని ఈవూరి జనం గుర్తించలేదని అర్థం మునిసిపల్ చైర్మన్‌గా నేనీ వూరికి ఎంత సేవ చేశానో అందరికీ తెలియక పోయినా నా ఆస్తికి వారసులైన మా అమ్మాయికీ అల్లుడికి బాగా తెలుసు వారు తెలివిగా ప్రవర్తిస్తే నా శవం సంతోషిస్తుంది ఆస్తి దక్కుతుంది నా అంత్యక్రియలు పైన సూచించిన విధంగా జరగని పక్షంలో నా స్థిర చరాస్తులని అయిన కాడికి అమ్మేసి, రూపాయి కట్టలుగా మార్చి, నా శవం తోనే తగల బెట్టండి రూపాయిల బూడిద మాత్రం మా అల్లుడు హరిదాసు కివ్వండి –

వీలునామా చదవడం ఆపిన ఉభయం విసుగ్గా అన్నాడు యిదెక్కడ గోలదాసూ బహిరంగ సభలకీ, సన్మాన సంతాప సభలకి జనాన్ని సప్లై చేయగలను గానీ, శవ జాగరణలకీ, హోల్‌సేల్ ఏడ్పులకీ, స్పృహతప్పి పడిపోవడానికీ, చావడానికి ఎవరొస్తారయ్యా

అందుకే నీదగ్గరకి వచ్చింది ప్లీడర్ గుడ్లగూబలా మా మావదగ్గర కూర్చున్నాడు వీలునామాలో వివరించిన 'విధంగా నేను అంత్యక్రియలు చేయలేనని, మా మావ విరోధులు నకిలీ నోట్లతో మా ఆస్తిని కొనడానికి పోటీలు పడుతున్నారు మా మావని చూడడానికి, ఏడ్వడానికి వెంటనే జనాన్ని పంపాలి ఉబయం లేకపోతే నాకు బూడిదే మిగులు తుంది

యింతకీ ఎంత వుంటుందీ మీ మావ ఆస్తి ఇన్‌కమ్ టాక్స్ లెక్కలు చెప్పకు

పది ఆకారాలు వేసుకో

ఫైవ్ పర్సంట్ యిప్పించు యిక చూడు నా తడాఖా అంటూ లేచి నిల్చుని గ్లాస్కో పంచెని సరిచేసుకున్నాడు ఉభయం పంచె దాచలేని నలుపు రంగు డ్రాయర్‌ని చూస్తూ యాభైవేలా' అంటూ మూలిగాడు హరిదాసు

ఎందుకలా కుంగిపోతావు నువ్వేదో కష్టపడి సంపాదించింది యిస్తున్నట్టు ఎందుకలా యిదై పోతావు మీ మావది మాత్రం కష్టార్జితమా? దోచుకున్నదేగా'

పాతిక వేలు తీసుకో న్యాయంగావుంటుంది

నాదగ్గర వొకటే రేటు బేరాలు వుండవు దీపావళి పండుగంత వైభవంగా అంత్యక్రియలు జరగాలంటే మాటలా? త్వరగా తెములు అవతల చాలా మంది నాకోసం వెయిట్ చేస్తున్నారు "

పాతిక తెచ్చాను మా మావ చావగానే మిగతాది యిస్తాను జనం ఘనంగా ఏడ్వాలి అంటూ డబ్బిచ్చాడు

మీ మావ చచ్చిన తరువాత నాకేం యిస్తావు యింకో గంటలోపల పైకం పంపు జనాన్ని యిప్పుడే పంపుతాను మీ మావ చచ్చినా చావక పోయినా రేపీపాటికి మీ గుడ్లగూబ ప్లీడర్ దడుచుకునేట్టు అంత్యక్రియలు జరిపిస్తాను చూస్తావుగా నా తడాఖా అంటూ హరిదాసు యిచ్చిన డబ్బుని చిత్తు కాగితాల బుట్టలో దాచేశాడు ఉభయం అతను వెళ్ళాకాబెల్ మ్రోగించాడు

నా పేరు సీతారామాంజనేయులు అంటూ వస్తున్న అతని వంక చూస్తూ కూర్చోండి అంటూ లాల్చీ దాచలేని ఎరుపురంగు వల బనీనుని సరిచేసుకున్నాడు ఉభయం

అంతలో ఫోన్ మ్రోగింది రిసీవర్ అందుకుంటూ చెప్పండి అన్నట్టు అతని వంక చూశాడు

నేనూ మా ఆవిడా యించక్కా ఉద్యోగస్తులం మా ఆవిడ సెంట్రల్ గవర్నమెంట్ నేను స్టేట్ గవర్నమెంట్ మా పిల్లలు ప్రవేటు స్కూల్లో చదువుతున్నారు అంటూ తన సొద ప్రారంభించాడు ఆంజనేయులు

ఆరాధన

ప్రణయినీ! విహసిత మనోహారిణీ !
నీ వదనము లలిత కోమల విమల కమలము
నీ హృదయము కుసుమిత రాగ వల్లరుల సదనము
నీ నయనాల వెలుగులు శంపాలతిక వన్నెలు
కమనీయ భావ మంజరీ జనిత తుహిన చంద్రికవు
నా బావలతను పల్లవితము చేయు ఆమనివి నీవు
ఆశామరీచికలను జలమయము చేయు కాదంబినివి
ఎదలో పూచిన బావ మల్లికలను జడలో అలవరించనా
నీ కెమ్మోవులపై మదుర శృంగార గీతికలు వ్రాయనా
మదుపమును కాను రాగ విపంచిని మీటు వైణికుడును !

–యు. మురళీధర్

హలో ప్రజాసేవ కంపెనీ ఉభయం స్పీకింగ్

మా యింటి పేరు కాకావారు మాది అంతర్వేది మా అత్తగారిది ప్రొద్దుటూరు అతను తన కథ చెబుతున్నాడు

ఆఁ ఆఁ ఎవరూ శ్రీమతి సాధ్విగారా నమస్కారం ఎవరండీ వచ్చేది రేపు ట్రైన్‌కి వస్తున్నారా సారీ నేను రాలేను నేనీ రాత్రికి బక్కపాలెం వెళ్ళాలి బక్కపాలెం ఆఁ తప్పకుండా పంపిస్తాను సరే అంటూ ఫోన్ పెట్టేశాడు ఉభయం

నాబాంక్ పాస్‌బుక్, మా ఆవిడ రేషన్ కార్డు యివిగోనండి అంటూ తన కధకి మంగళం పాడాడు ఆంజనేయులు

అతని మాటలు పట్టించుకోకుండా 'సౌభాగ్యం సౌభాగ్యం అంటూ కేకలు వేశాడు ఉభయం

అయ్యా నేను ఆఫీసుకి వెళ్ళాలి నా మొర ఆలకించారు గాదు అంటూ నసిగాడు ఆంజనేయులు

మీ యిద్దరి పేర్ల మీద రిజిస్ట్రేషన్ చేయించాలంటారు అంతేగా' అంటూ బీడీ వెలిగించాడు

సార్ మికు మెదడు లేదు కంప్యూటర్ వుంది మీరొక మిషన్ సార్ వొక చెవిని ఫోన్‌కి అప్పగించి రెండో చెవితో నా గోడు విన్నారు మీరింత చెలాకీగా, గొప్పగా, హుషారుగావుండడానికి మీ శ్రీమతి సౌబాగ్యం గారే కారణమంటారా' అంటూ తన మామూలు దోరణిలో కాకాబట్ట సాగాడు ఆంజనేయులు

నోర్మయ్యమంటాను


ఉబయం కసిరేసరికి అతను బిక్క మొహం పెట్టాడు

పిలిచారా బాబయ్యా అంటూ వచ్చింది సౌబాగ్యవతి

ముచ్చటగా మామయ్యా అని పిలవమని నీకిప్పటికి మూడు వేల ఎనిమిది వందల అరవై రెండుసార్లు చెప్పాను నీకీ జన్మకి బుద్ధిరాదు అంటూ అవసరానికి మించి విసుక్కున్నాడు ఉబయం

మా నాన్నగారి తమ్ముడు నాకు మామయ్య ఎలా అవుతాడు బాబయ్యా యింట్లో కూడా ప్రజాసేవ ట్రిక్‌లు ప్లే చేస్తే ఎలా అంటూ కస్సుమంది సౌబాగ్యం

జుట్టు పీక్కుంటున్న ఆంజనేయులుకి చూపూ మాటా కూడా పడిపోయింది



సి హెచ్ ఎన్ ఆర్ - సత్తెనపల్లి

★ త్రీ-డి చిత్రాలను చూచుటవలన కళ్ళకి ఎలాంటి హాని కల్గుతుంది? టి వి లు, వీడియోలు చూసే వారికి మీరిచ్చే వైద్య సలహా ఏమిటి?

లిప్‌స్టిక్‌లు, గోళ్ళ రంగులు మొదలయినవి వాడటంవలన మన శరీరానికి కల్గే అవలక్షణాలు ఏమిటి?

● త్రీ-డి చిత్రాలు చూసినందువల్ల మాత్రమే కళ్ళకి హాని కలుగదు అధికంగా కళ్ళకి స్ట్రెయిన్ కలిగించేటట్టుగా సినిమాలు, టివీలు విడియోలు అదికంగా చూస్తే హానికరమే!

లిప్‌స్టిక్‌లు, గోళ్ళ రంగు మొదలయిన వాటివల్ల అవాంతరాలు అవలక్షణాలు ఏవీ ఇంకా నిర్ధారింపబడలేదు

కె వి ఆర్–మధిర

★ నేను బి ఏ వరకు చదువుతున్నాను వైద్యము పట్ల ఆసక్తి వున్నది వైద్యము నేర్చుకోవాలంటే ఏ రోగమునకు ఏ మందు ఉపయోగించాలి అనే పుస్తకాలు ఏమైనా వుంటాయా? వుంటే వాటి పేర్లు తెలియజేయండి

● పుస్తకాలు చూసి వైద్యం చేయటం మొదలు పెడితే వంటల పుస్తకాలు చూసి వంట చేసినంత కన్నా మోసం ఇది ప్రాణాలతో కూడిన సమస్య అందువల్ల ఈ ఎక్స్‌పెరిమెంటు దయచేసి చెయ్యకండి

ఎం ఆర్ కె– పాతపట్నం

★ నేను చాలా లావుగా ఉంటాను వయస్సు 16 సం లు ఏం చేస్తే లావు తగ్గటానికి వీలుంటుంది

● లావు తగ్గటానికి ఆహారాన్ని చాలా మటుకు తగ్గించి వెయ్యాలి అదే సమయంలో వ్యాయామం చెయ్యటం అవసరం తీసుకొనే మొత్త ఆహార ప్రమాణాన్ని తగ్గించవలసి ఉంటుంది అన్నం మానేసి ఘుష్టుగా టిఫిన్ తినకూడదు

పి ఎస్ ఆర్–కాకినాడ

★ నేను ఒక వారం రోజులు క్రితం ఒక ఆమెతో సంయోగం జరిపాను ఆమె ఒక వేశ్య అప్పటి నుండి నాకు అంగం స్థంబించటం లేదని బయం వేస్తుంది అది పోవాలంటే ఏం చెయ్యాలి

● మీలో అంతరాంతరంగా ఉన్న పాపబీతి ఇందుకు కారణం అంగం మీద ఏ రోగ లక్షణమూ లేకపోతే ధైర్యంగా ఉండవచ్చును అనుమాన నివృత్తికి వి డి ఆర్ ఎల్ మొదలయిన టెస్టులు చేయించండి

ఎల్ వి ఆర్–చీరాల

★ నా వయస్సు 20 సం లు నేను చాలా వీక్‌గా వుంటాను బలానికి మందులు వాడుతున్నాను నాకు 9 నెలల క్రితం పెండ్లి అయినది నా ఋష్ములు రెండు పక్కల బిళ్ళలు లాగ వున్నవి కొంచము నెప్పిగా వుంటుంది ఆ బిళ్ళలు ఇటు, అటు కదులుతున్నాయి.

● దీనిని ఫైబ్రో అడినోమా అని అంటారు సర్జన్లకి చూపి వారి సలహా ప్రకారం శస్త్రచికిత్స చేయించుకోవటం మంచిది □

జిగిబిగి

సంతోషించాంగానీ అమ్మడు యింట్లో వుందా

తాతయ్యకి కషాయం కాస్తున్నది

అమ్మడిని వెంటనే రమ్మను

సౌభాగ్యవతి యింట్లోకి వెళ్ళింది స్పృహ తప్పి సోఫాలో నిద్రపోతున్న ఆంజనేయులు ముఖాన్న నీళ్ళు చిలకరించి తట్టి లేపి కాకా వేషాలు కట్టిపెట్టి విషయంలోకి రండని కొసరి కొసరి కసిరాడు ఉభయం

ఎల్లుండి సరిగ్గా రాహుకాలంలో కొత్త గాస్ కనక్షన్ రిజిస్ట్రేషన్ ప్రారంభమవుతుంది నాకూ, నా బార్యకి క్యూలో నిల్చునే ఓపిక లేదు మా యిద్దరి పేర్ల మీద రిజిస్ట్రేషన్ చేయించాలి అన్నాడతను క్లుప్తంగా కళ్ళు తుడుచుకుంటూ

అరవై యివ్వండి

అప్పరాల్ క్యూలో పదిగంటలు నిల్చోడానికి అరవై కావాలా

కబుర్లు చెప్పకండి రేపటి ఉదయం నుంచి మా మనుషులు క్యూలో కాపురం చేస్తేగాని ఎల్లుండి మీ పేరున గాస్ రిజిస్ట్రేషన్ జరగదు కాపురాలంటే చాలా ఖర్చులుంటాయి అదనంగా యిప్పుడు కుటుంబనియంత్రణ ఖర్చుకూడా భరించాలి యిస్తే అరవై యివ్వండి లేదా దయచేయండి అంటూ బెల్ కొట్టి నెక్స్ట్ అని అరిచాడు ఉభయం

యిక తప్పదని ముడుపు చెల్లించి బయటికెళ్ళాడు ఆంజనేయులు

పిలిచారా బాబయ్యా అంటూ చేతులు తుడుచుకుంటూ వచ్చింది అమ్మాయి

అవునమ్మా నేనీ రాత్రికి అర్జంట్ పని మీద బక్కపాలెం వెళ్ళాలి రేపు సాయంకాలం హాలులో కుమారి అహల్య వస్తున్నారు అంటూ లక్నో లాల్చీ చేతులకున్న ఎంబ్రాయిడరీ డిజైన్లు చూడసాగాడు ఉభయం

ఆవిడెవరు

యిప్పుడే ప్రమాద మండలి అదేనమ్మా ప్రమదా మండలి స్థాపక అధ్యక్షురాలు శ్రీమతి సాధ్వి ఫోన్ చేసి చెప్పింది మిస్ అహల్య గొప్ప స్త్రీ సంఘ సేవకురాలు ప్లస్ రాజకీయ యువరాణి మన వూరి ప్రమదా మండలి అనాధ శరణాలయం విడోస్ హోం గట్రా ఇనస్పెక్ట్ చేసి డొనేషన్లు గ్రాంట్లు వగైరాలు రికమండ్ చేయడానికి వస్తున్నదట

అయితే నేనేం చేయాలి

శ్రీమతి సాధ్వి ప్రవేటు సెక్రెటరీ అబార్షన్ లీవ్‌లో వుంది సాధ్వికి తెలుగు తప్ప వేరే బాష రాదు అహల్యకి తెలుగు తప్ప అన్ని బాషలు వచ్చు వాళ్ళిద్దరి మధ్యా నువ్వు దుబాసీగా వ్యవహరించాలి శ్రీమతి సాధ్వి నీకంతా చెబుతుంది

తాతయ్యకి వొంట్లో బాగుండలేదు

కషాయాలతో రోగాలు తగ్గవు డాక్టర్‌కి చూపించాలి నీ కష్టాన్ని వుంచుకోదు సాధ్వి నీకెంత కావాలో అంత అడిగి తీసుకో నా కమిషన్ సంగతి **మరిచిపోకు డబ్బుంటే తాతయ్యని మంచి డాక్టర్‌కి చూపించవచ్చును అంటూ మాటలు పొగతీశాడు ఉభయానందం.**

మౌనంగా తన అంగీకారం తెల్పింది అమ్మాయి

(ఇంకా ఉంది)



రక్త సిందూరంలో చిరంజీవి, రాధ

సినిమా



"సాగర్-3డి" చిత్రంలో అర్జా జనార్ధనరావు, మాస్టర్ అర్జున్

అక్టోబర్‌లో విడుదల చేస్తాను." ఈ చిత్రంలో శుభలేఖ సుధాకర్, సాయిచంద్, పి. ఎల్. నారాయణ, ఘంటసాల విజయకుమార్, కామేశ్వరరావు, పూర్ణిమ, దేవిక, కృష్ణవేణి ఆదిగాగలవారు పాల్గొంటున్నారు. తాతినేని చలపతిరావు సంగీతం, జి. మోహనకృష్ణ ఛాయ, కె. ఎల్. ధర్ శిల్పం, కె. రాధాకృష్ణ నిర్వహణ, ఆర్. హనుమంతరావు కూర్పు తెర వెనుక హంగులు.

గిరిబాబు దర్శకత్వం, సమర్పణలో కె. కేశవరావు చిత్రం "రణరంగం"

"గిరిబాబు చక్కని నటుడు, కథకుడు అన్న విషయం అందరికీ తెలుసు. డైరెక్టర్‌గా ఆయన ప్రతిభను చాటే చిత్రం 'రణరంగం'. తనకు కావలసిన ఎఫెక్ట్సు ఏమిటో, అది ఎలా రాబట్టుకోవాలో బాగా తెలిసిన అనుభవజ్ఞుని డైరెక్షన్‌లో పని చేసినట్టనిపించింది ఆర్టిస్టులందరికీ. ఎక్కడా కన్‌ఫ్యూషన్ ఉండదు. అంచేత, ఆర్టిస్టులందరూ ఎంతో ఉత్సాహంతో పని చేయడానికి వీలవుతుంది."ఇలా అన్నది హీరో భానుచందర్. గిరిబాబుకి మొదట్నించీ తను రూపొందించే ప్రతి చిత్రంలోనూ ఏదో నవ్యత చూపాలనే తపన. అందుకే ఆయన చిత్రాలంటే కొనుగోలుదార్లు ఎంతో ఆసక్తి చూపుతారు. "రణరంగం"లో కూడా ఎన్నో విశిష్టమైన అంశాలున్నాయి. ఇంతవరకు మూడొంతుల షెగా పూర్తయింది. పతాక సన్నివేశాలను బెంగుళూరు పాలెస్‌లో భారీ ఎత్తున తీస్తున్నాం. అందుకోసం ఆ పేలెస్ చుట్టూ ఎత్తయిన కోట గోడలను అధిక వ్యయంతో నిర్మిస్తున్నాం. అధిక సంఖ్యలో ఆర్టిస్టులు పాల్గొనే

సత్యనారాయణ, కృష్ణ, "వజ్రాయుధం"లో



యు. విశ్వేశ్వరరావు రూపొందించే "పెళ్ళి ... పెళ్ళి ... పెళ్ళి"

ఆంధ్రప్రదేశ్ చలనచిత్ర వాణిజ్య మండలి అధ్యక్షులుగా ఎన్నికైన ప్రముఖ రచయిత, దర్శక నిర్మాత యు. విశ్వేశ్వరరావును అభినందించడానికి వారి స్వగృహానికి వెళ్ళినప్పుడు పూర్ణిమ, ఆమె తండ్రి కామేశ్వరరావు గారు, ఘంటసాల విజయకుమార్‌తో కొన్ని షాట్లు తీస్తున్నారు. అందంగా అలంకరించబడిన అత్యాధునికమైన భవంతి అది. "ఎలెక్ట్రిసిటీ డిపార్ట్‌మెంట్ వారిచే డొమెస్టిక్ పవర్ సప్లయ్ నుంచి కమర్షియల్ పవర్ సప్లయ్‌గా మార్పు చేయించాను.- అంచేత, ఇక్కడ పవర్ ప్రాబ్లం లేదు.... నాకు స్టార్ సిస్టమ్‌తో నిమిత్తం లేదు. ఎంచేతంటే, అనవసరమైన వ్యయం లేకుండా ప్లాన్డ్‌గా చిత్ర నిర్మాణం సాగిస్తాను.... పకడ్బందీ అయిన స్క్రిప్ట్ తయారుచేశాను. క్వాలిటీ బాగుంటే చిన్న ఆర్టిస్టులతో తీసిన చిత్రమైనా మల్టీ స్టారర్ పిక్చర్లకన్నా ఎక్కువే కలెక్ట్ చేసి తీరుతుంది." అంటూ దీప్తి ఇంటర్నేషనల్ పతాకంలో 'పెళ్ళి ... పెళ్ళి ... పెళ్ళి' చిత్రానికి కథ, స్క్రీన్‌ప్లే, మాటలు, పాటలు రచించి, స్వీయ దర్శకత్వంలో నిర్మించే విశ్వేశ్వరరావు ఆ చిత్రం గురించి ఇలా అన్నారు : "ప్రణయ శక్తికి అవధులు లేవు అనేది ప్రధానాంశం... ఒక గ్రామీణ యువకునికి కాలేజీలో సీటు దొరుకుతుంది. అక్కడ సిటీలో ఒక అందమైన అమ్మాయిని ప్రేమిస్తాడు. వివాహ విషయంలో అతని కన్నవారికున్న దృక్పథాలు వేరు. చదువుకు అంతరాయం కల్గకుండా ఆ యువతిని దక్కించుకోడానికి అతగాడు ఎన్నో అడ్డంకులను తట్టుకోవలసి వస్తుంది... వెరైటీ సబ్జెక్టు ...


విశేషాలు

- జి.వి.జి.

...పన్నివేశాలున్నాయి. జూన్‌కల్లా షూటింగ్ పూర్తయిపోతుంది," అంటూ కథ, స్క్రీన్‌ప్లే, దర్శకత్వం వహిస్తూ శ్రీ భ్రమరాంబికా ఫిలిమ్స్ వారి "రణరంగం" చిత్రాన్ని సమర్పించే గిరిబాబు ఇంకా ఇలా అన్నారు : "ఓ పంక నటిస్తూ, మరో వంక సోషల్ పిక్చర్స్‌ను డైరెక్ట్ చేయడం ఓ విధంగా సులువేమోగాని, ఇలాంటి నాఫ్ ఫాంటసీస్, యాక్షన్ పిక్చర్లను డైరెక్ట్ చేయడం కష్టమే. తోటి ఆర్టిస్టులందరూ నాతో ఎంతగానో సహకరించారు. అంచేత, ఎక్కడా రాజీ పడకుండా అందరం సమిష్టిగా కృషి చేశాం. రషెస్ చూసినప్పుడు అద్భుతమైన ఫలితాలను సాధించినందుకు కలిగిన ఆనందం అంతా అంతా కాదు... మంచికి-చెడుకి జరిగే ఘర్షణలో అంతిమ విజయం మంచిదే అని చాటి చెప్పే చిత్రం గనక 'రణరంగం' అని పేరెట్టాం," అన్నారు. భానుచందర్, గిరిబాబు, సత్యనారాయణ, జగ్గయ్య, రమణమూర్తి, చలపతిరావు, రామదాసు, సుమలత, జయమాలిని, నిర్మల వగైరా నటవర్గం. అప్పలాచార్య మాటలు, చక్రవర్తి సంగీతం, విజయ్ ఛాయ, రంగారావు శిల్పం, వీరప్ప కూర్పు, రాజు సాహసాలతో కోగంటి కేశవరావు నిర్మాత.

రోమ్ చలనచిత్రోత్సవంలో "శంకరాభరణం, సాగరసంగమం"

ప్రతిష్ఠాకరమైన చిత్రాలను నిర్మించే పూర్ణోదయా సంస్థకు పరిశ్రమలోనూ, ప్రేక్షకులలోనూ ప్రత్యేకమైన స్థానం ఉంది. వీరి "సాగరసంగమం" చిత్రం రష్యన్ భాషలో డబ్ చేయబడింది. "సిరి సిరి మువ్వ, శంకరాభరణం, సీతాకోక చిలక, సితార" చిత్రాలకు ఎన్నో అవార్డులు లభించాయి.



"సాగర మథనం"లో బిందు

"జూన్ 7న మా డైరెక్టర్ విశ్వనాథ్‌గారూ, నేనూ రోమ్ నగరం సమీపాన పెజారోలో జరిగే అంతర్జాతీయ చలనచిత్రోత్సవంలో పాల్గొని, జూన్ 22న తిరిగి వస్తున్నాం. జూన్ 23న కమలహాసన్, రాధిక జంటతో మా కొత్త చిత్రాన్ని రాజమండ్రిలో ప్రారంభిస్తున్నాం." అని తెలిపారు నిర్మాత ఏడిద నాగేశ్వరరావు.

"రణరంగం"లో గిరిబాబు, భానుచందర్



ధవళ సత్యం దర్శకత్వంలో మాదాల చిత్రం "ఎర్రమట్టి"

"సగం పైగా పూర్తయింది," అన్నారు మాదాల రంగారావు: ఈయన కథ, నిర్మాణ సారథ్యం వహించే నవతరం పిక్చర్స్ "ఎర్రమట్టి" చిత్రంలో ప్రభాకరరెడ్డి, వీరభద్రరావు, జయప్రకాష్‌రెడ్డి, ఎం. పి. ప్రసాద్, రాజ్‌కుమార్, గరగ, పరమానందం, ఎ. వి. కృష్ణమూర్తి, రూప, వాణి, లక్ష్మీప్రియ, జయశీల ఆదిగాగలవారు పాల్గొంటున్నారు. ఎం. జి. రామారావు సంభాషణల కర్త. పార్థసారథి స్వరకల్పనలో కొసరాజు, ధవళ సత్యం, వి. ఎ. వి. ఎస్. వర్మ గీతాలు రాశారు. ఆర్. రామారావు ఛాయ, హనుమంతరావు శిల్పం, శేషు నృత్యాలు, చౌదుల సుబ్బారావు కూర్పు, మణి ప్రొడక్షన్‌తో ధవళ సత్యం దర్శకుడు.

బాలకృష్ణ, జంధ్యాల కాంబినేషన్‌లో కె. మురారి చిత్రం

"బాలకృష్ణ సరసన భానుప్రియ నాయిక. జూలై 5 నుంచి 20, ఆగస్ట్ 11 నుంచి 20, చివరి షెడ్యూల్ నవంబరులో." అన్నారు కె. మురారి. ఈ చిత్రానికి కె. వి. మహదేవన్ సంగీతం, నందమూరి మోహనకృష్ణ ఛాయాగ్రహణంతో జంధ్యాల రచన, దర్శకత్వ బాధ్యతలు వహిస్తారు.



"ఓ ఇంటి కాపురం"లో జయమాలిని

సినిమా

శోభన్‌బాబు చిత్రాలు

రాశీ మూవీస్ "మహారాజు" జూన్ విడుదల. స్వామి పిక్చర్స్ "ఊరికి సోగ్గాడు", జయదేవి ఆర్ట్స్ ప్రొడక్షన్స్ "ముగ్గురు మిత్రులు" విడుదలకు సిద్ధమవుతున్నాయి. జూలైలో సెట్స్‌కు వెళ్ళే కామాక్షి చిత్రవారి చిత్రానికి ఎ. కోదండరామిరెడ్డి దర్శకుడు. రాఘవేంద్ర సినీ క్రియేషన్స్ చిత్రానికి భాస్కర్, ఎ. వి. ఎం. వారి చిత్రానికి కె. బాపయ్య, శ్రీనికేతన్ వారి చిత్రానికి తాతినేని రామారావు, బాబా ఆర్ట్స్ చిత్రానికి ఎ. కోదండరామిరెడ్డి, శ్రీ లక్ష్మి ఫిలిమ్స్ చిత్రానికి తాతినేని రామారావు, నాగార్జున చిత్రానికి కె. బాపయ్య, కృష్ణ ప్రసన్న పిక్చర్స్ చిత్రానికి బోయిన సుబ్బారావు దర్శకులు. ఇంకా సురేష్ ప్రొడక్షన్స్, సంయుక్తా మూవీస్, శ్రీరమా ఫిలిమ్స్, వినయ్ మూవీస్ వారి చిత్రాలలో కూడా శోభన్‌బాబు హీరో.


శోభన్‌బాబు, కోదండరామిరెడ్డి కాంబినేషన్‌లో శ్రీ కామాక్షి కమర్షియల్స్ చిత్రం

"శోభన్‌బాబుది పర్ఫెక్ట్ రోల్," అన్నారు ఎ. కోదండరామిరెడ్డి. ఆయన దర్శకత్వంలో ఎ. శివప్రసాదరెడ్డి నిర్మించే శ్రీ కామాక్షి కమర్షియల్స్ చిత్రంలో సుహాసిని, విజయశాంతి, రావుగోపాలరావు, అల్లు రామలింగయ్య ముఖ్య భూమికలు నిర్వహిస్తారు. గణేశ్‌పాత్రో సంభాషణలు, చక్రవర్తి సంగీతం, సుధాకరరెడ్డి ఛాయ, తరణి శిల్పం, వెంకటరత్నం కూర్పు నిర్వహిస్తారు. "జూన్‌లో పాటలు రికార్డు చేస్తాం. ఫస్ట్ షెడ్యూల్ జూలై 7 నుంచి 20 వరకు జరుగుతుంది," అని నిర్మాత తెలిపారు.

"మాయదారి మరిది"లో మహాలక్ష్మి.



సినిమా



"బుల్లెట్"లో కృష్ణంరాజు, రావుగోపాలరావు

గోమాత ప్రసవం–చిత్రీకరణ

"సోమవారం సుదినం" అనే మలయాళ చిత్రం తయారవుతోంది. ఈ చిత్రంలో ఒక ఆవుకు ప్రధాన పాత్ర ఉంది. నిండు చూలాలైన ఓ గోమాతను డైరెక్టర్ పద్మరాజన్ ఎంపిక చేశారు. ఆ ఆవు ఈనడం కూడా చిత్రీకరించాలనుకున్నాడు. అందుకోసం ఆ ఆవుకు నొప్పులు ప్రారంభమవగానే తన కెమెరామాన్‌ను ఎకాయెకీన పిలిపించి, ఆ ఆవు దగ్గరే కొన్ని గంటల పాటు ఎదురు చూశారు. చివరికి ఆ ఆవు ఈనింది. "మా కెమెరామన్ చాలా అద్భుతంగా పిక్చరైజ్ చేశాడు," అన్నాడు పద్మరాజన్. ఈ చిత్రం త్వరలో కేరళలో విడదలవబోతోంది.

"మహరాజు" లో మారాం

చాప మీద అందరూ కూర్చొనున్నారు. బట్టలు పరిచి ఉన్నాయి. రాంబాబు (శోభన్‌బాబు) ఓ పట్టు చీర తీసి చెల్లెలు కమల (శైలజ) చేతికిచ్చాడు. "చూశావా! లగ్గాలప్పుడు నువ్వు కట్టుకోడానికి పట్టు చీర తీసుకొచ్చాను. ఎట్లా ఉంది?"

కమల నచ్చనట్టు చీరను కింద పడేసింది. రాంబాబు నిస్పృహగా ఆమె వంక చూసి తమాయించుకొని, ఓ చిన్న నగల పెట్టి తీశాడు. అందులోని నగను చూసి, "ఏంటన్నయ్యా, ఇది దారంలా సన్నగా ఉంది?" అంది కమల.

"నాలుగున్నర సవరాలమ్మా అది."

"ఇదేమిటి? గాజులా! మరి సన్నగా ఉన్నాయేంటి?"

"వీటికి ఎడెనిమిది వేలయ్యాయమ్మా...ఏదో నా వల్లనైంది చేశానమ్మా. అంతే. ఇవన్నీ చూసి నువ్వు సంతోషిస్తావనుకున్నాను...నేను కల్యాణ మంటపానికి వెళ్ళి మిగిలిన ఏర్పాట్లు చూస్తాను," అంటూ రాంబాబు బయలుదేరాడు.

రాంబాబు తమ్ముడు రఘు (ఈశ్వరరావు) చెల్లెలి వైపు తిరిగి, "కమలా! అన్నయ్య ఎంత కష్టపడి ఈ పెళ్ళి చేస్తున్నాడో తెలుసా? ఆయిన మొహం మీద కొట్టినట్టు మాట్లాడటం ఏమీ బాగా లేదు." అన్నాడు.

"కావాలనే అన్నాను. అన్నయ్య ఇలా చేయనే చేయడు. ఇదంతా కొత్తగా వచ్చిందే– ఆవిడగారి చేతి చలవ. ఎందుకిలా వెనకా ముందూ చూడకుండా ఖర్చు పెడుతున్నారని అన్నయ్య మనసు మార్చి ఉంటుంది," అని కమల అనడం విన్న లలిత (సుహాసిని) భరించలేకపోయింది.

"ఇదుగో, చూడమ్మా! దేవుడి మీద ఒట్టేసి చెబుతున్నాను. నేనలా ఏమీ చెప్పలేదు. అనవసరంగా నన్ను ఆడిపోసుకోకు...ఇంకో మాట... అలాంటి అన్న నీకు దొరకడానికి నువ్వు పూర్వజన్మలో ఎంతో పుణ్యం చేసి ఉండాలి. ఆయన గొప్పతనం నీకు తెలియదు," అంది లలిత.

"అవును, నాకు తెలీదు. ఇవన్నీ నాకు అవసరం కూడా లేదు," అంటూ నగలను, చీరను విసిరేసి, "అన్నీ మీరే తీసుకెళ్ళండి...మా అమ్మా, నాన్నా బ్రతికుంటే నాకీ గతి పట్టేదా?" అంటూ లేచి, వెళ్ళిపోయిన కమల వంకే కన్నీళ్ళతో చూస్తూ ఉండిపోయింది లలిత.

విజయ బాపినీడు స్క్రీన్‌ప్లే, దర్శకత్వంలో ఎం. నరసింహారావు నిర్మించిన రాశీ మూవీ క్రియేషన్స్ "మహరాజు" చిత్రం త్వరలో విడుదలవుతుంది.

కిశోర్ కుమార్ నిష్క్రమణ

ప్రముఖ గాయకుడు, దర్శక నిర్మాత, ఛాయాగ్రాహకుడు, నటుడు కిశోర్‌కుమార్ ఇంటికి ఏ నిర్మాత అయినా వెళ్తే కొట్టొచ్చినట్టు కనిపించేది 'ఐ వాంట్ మనీ' అనే ఫ్రేమ్ అమర్చిన పెద్ద బోర్డు. బాల్యం నుంచే కిశోర్‌కుమార్ గాయకులందర్నీ అనుకరించేవాడట. "కిశోర్...ఎది.–సైగల్‌లా ఒక పాట పాడు," అని తండ్రి అడిగితే, "ముందు ఒక రూపాయి ఇలా పడేస్తే, ఆనక పాడతా" అనేవాడట.

ఇటీవలే కిశోర్‌కుమార్ సినిమా రంగానికి దూరమై, తన స్వస్థలంలో శేష జీవితాన్ని విశ్రాంతితో గడపడానికి నిశ్చయించాడు. "నేపథ్య గాయకునిగా ఒక్క వెలుగు వెలిగాను. అందరికన్నా ఎక్కువ పారితోషికాన్ని పుచ్చుకున్నాను. ఇంకా ఎంత సంపాదించినా ఆదాయపు పన్ను శాఖ వారికే అర్పించాలి. అంచేత, రెండు హార్ట్ అటాక్‌లు, నాలుగు వివాహాల తర్వాత నా 56వ ఏట నుంచి విశ్రాంతితో గడపడానికి నిశ్చయించాను" అని తెలియజేశారు కిశోర్‌కుమార్. □

"సెన్సార్ కత్తిరింపులు బాగా ఎక్కువగా వుండటం వల్ల సినిమా పేరు అట్లా మార్చాం!"





ఉచితం!
ఒక
ఆకర్షణీయమైన
ప్లాస్టిక్ కంటైనర్
6
సబ్బులతో
Super Power
Regal
Tough on dirt - Soft on clothes
DETERGENT CAKE
A Shaw Wallace Product
ACIL/0900/85-Tel
సూపర్ పవర్
రీగల్
మురికిని నిర్మూలిస్తుంది
బట్టలను కాపాడుతుంది
Shaw Wallace
షా వాలెస్ వారి
విశిష్ట ఉత్పాదన
ఈ సదుపాయం ఆంధ్రప్రదేశ్‌కు మాత్రమే పరిమితం

ప్రేమించవే మనసా......

అడ్డేపల్లి సుచిత్రాదేవి

(గత సంచిక తరువాయి)

సాయంత్రం నీరెండలో సస్య బస్టాపు దగ్గర నిలుచుని ఉంది పది నిముషాలవుతుంది వచ్చి నిలుచుని బస్ రాలేదు విసుగేస్తుంది సస్యకు

ఆటోలో వెళ్ళిపోవాలని ఆటో కోసం రెండడుగులు ముందుకు వేసి చూస్తుంటే బానుతేజ కారు వచ్చి పక్కన ఆగింది

విష్ చేశాడు నవ్వుతో తనూ బదులిచ్చింది సస్య

కమిన్' అన్నాడు తన పక్కన డోరు తెరవబోతూ

నేను యింటికి వెళ్లాలి' అన్నది సస్య

నేనూ అటే రండి డ్రాప్ చేస్తాను' డోరు తెరిచాడు

సస్య కూర్చోగానే మెత్తగా కదిలింది కారు

బర్త్‌డే తర్వాత మీరు మళ్ళీ కనిపించనేలేదు' అన్నాడు

అకేషనేమీ లేదుగా'

అకేషనుంటేనే కలవాలన్న మాట అన్నట్లు విజయ్‌కి మేరేజటగా?

జరిగిన కథ–14 – భువనేశ్వరి శివశంకరంగార్ల కూతురు శిల్ప ప్రేమించిన శ్యామ్ దూరమవడంతో ఆమె బ్రతుకే చీకటయిపోయింది ఆమెను ఆ దిగులు నుంచి మరిపించేటందుకు సస్య శిల్పను తమింటికి తీసుకెళ్ళింది విజ్జూ, సస్య, శిల్ప, సంజయ్, రజియా కలసి యాదగిరిగుట్టకు వెళ్ళి వచ్చారు పెళ్ళి చేస్తే శిల్ప మనసు కుదుటపడుతుందని సస్య తండ్రితో అంటారు శివశంకరంగారు సస్య ప్రకాష్‌లు ప్రేమించుకుంటారు కానీ ఈ మధ్యే ప్రకాష్ మనసులో సస్య తన నసలు ప్రేమిస్తోందా అనే ప్రశ్న ఉదయించింది ప్రకాష్‌లో మార్పు సస్య పసిగట్టింది శ్రీనాధ్ శిల్పల వివాహం జరిగిపోయింది రజియాకు కూతురు పుట్టింది హనిమూన్‌కని వెళ్లారు శ్రీనాద్, శిల్ప బెంగుళూరులో శ్యామ్ తల్లి, చెల్లెలు కనబడ్డారు శ్యామ్ తల్లి మాటలతో శిల్ప మనసు కలత చెందుతుంది మిగతా ప్రోగ్రాం పూర్తి కాకుండానే తమ ఊరికి తిరిగి వచ్చేసారు శిల్ప, శ్రీనాధ్ బానుతేజ తన పుట్టిన రోజుకి శ్రీనాద్ దంపతులను ఆహ్వానిస్తాడు భాను ద్వారా శిల్ప, శ్యామ్‌ల ప్రేమ కథ తెలుసుకుంటాడు శ్రీనాధ్ భువనేశ్వరి శివశంకరంగారు తమ కూతురి కాపురం సాఫీగా సాగడంలేదని తెలుసుకుంటారు అనుకోకుండా విజ్జూ పెళ్ళి జరిగిపోయింది విజ్జూ భార్య కాంతిని తీసుకుని తల్లితో తమఊరుకు వచ్చేసాడు విజ్జూ కాంతిని పెళ్లిచేసుకున్న విషయం విని అందరూ అతనిని సమర్ధించడంతో విశాలాక్షిగారు తృప్తిపడ్డారు

అవును మీ కెవరు చెప్పారు?

తెలిసింది ఏమిటింత అర్జంటుగా యిరవై ఒకటో, రెండో ఉంటాయి అతనికి కదూ అయ్ దింక్ హి యీజ్ టూ యంగ్ టు మారీ'

అబ్బాయికి యిరవై ఒకటి నిండినా చిన్నవాడే అమ్మాయికి పదహారువస్తే స్త్రీ' నవ్వుకుంది సస్య

ఎవరు అమ్మాయి? అడిగాడు బాను

వాళ్ళ మామయ్య కూతురే ఆ అమ్మాయి తల్లి హఠాత్తుగా హార్ట్ ఎటాక్‌తో చనిపోయారీమధ్యే నాన్న విరక్తితో యిల్లు వదిలేసాడు, డాక్టరాంటిని ఆ అమ్మాయికి గార్డియన్‌గా అప్ప చెప్పి ఎటూ తన దగ్గరే ఉంచుకోవాలి పెళ్ళి చేసేస్తే కోడలుగానే ఉండిపోతుంది కదా అని చేసేస్తుండవచ్చు' చెప్పింది సస్య, యిక అతనా విషయంపై మళ్ళీ ఏం ప్రశ్నలు అడక్కుండా

మంచి అయిడియానే' నవ్వాడు

మీ ఫ్రెండ్స్‌లో శిల్పకయిపోయింది విజయ్ కూడా చేసుకోబోతున్నాడు మీరూ హఠాత్తుగా యిలాగే ఎప్పుడో యిన్‌విటేషన్ యిచ్చేస్తారేమో'

మళ్ళీ అతనే కొనసాగించాడు శ్రీనూకి పెళ్ళయినప్పట్నుంచీ అమ్మ యింట్లో రోజూ ఒకటే పోరు పెడుతుంది నాకు పెళ్ళి చేసేస్తే ఆవిడ బాధ్యత తీరుతుందట'

పెద్దవాళ్లు వర్రీస్ ఏవో వాళ్ళకుంటాయి మీకేమిటి అభ్యంతరం? ఒప్పుకోండి హాయిగా' అన్నది సస్య

హాయిగా ఒప్పుకోవాలనే నాకూ ఉంది కానీ నచ్చిన అమ్మాయి దొరకాలిగా?

ఎందుకు దొరకరు? అయినా పెళ్ళి చేసుకో అని పోరు పెడుతున్న మీ అమ్మగారు అమ్మాయిని మాత్రం చూడకుండానే ఉన్నారా?

అమ్మ దగ్గర ఓ లిస్ట్ ఎప్పట్నుంచో ఉంది కానీ నాకు యిష్టం లేదు'

మీ యిష్టాయిష్టాలు తెలుసుకోకుండా మీ అమ్మగారు ఎన్నిక చేయరు కదా?

బానుతేజ పకపక నవ్వాడు అతను స్లోగా డ్రైవ్ చేస్తున్నాడు కావాలని

ఎందుకు నవ్వారు? అడిగింది సస్య

మనిద్దరమూ మాటకారులమే డొంకతిరుగుడుగా మాట్లాడాలని నేను చూస్తే మీరూ ఎంతో నేర్పుగా దాన్ని అలానే లాక్కుపోగలరు కాబట్టి సూటిగా రంగంలోకి దిగెయ్యటము ఉత్తమం అనుకుంటాను నేను అసలు యీ టాపిక్ యింతదూరం ఎందుకు కొనసాగించానో ఊహించే ఉంటారనుకుంటాను' చిన్నగా అన్నాడు

సస్యకు అర్థమవుతుంది అతని ధోరణి కానీ తనెందుకు బయటపడాలని చూస్తోంది ఇతనికి తమ విషయాలన్నీ తెలుసు ప్రకాష్ సంగతి మాత్రం తెలుసుకోకుండా వున్నాడా? తెలిసీ ఎందుకీ సంబాషణ? అనుకుంది

ఆమె మనసులోని ఆలోచనలు చదివినట్లు అతనన్నాడు

నాకు తెలుసు మీకు ప్రకాష్‌కి వివాహం జరపాలని మీ యింట్లో అనుకుంటున్నారని కానీ మీ యిద్దరిమధ్య యీమధ్య ముబావమూ తెలిసింది మీరు ప్రకాష్‌నే చేసుకోవాలనుకుంటే నేను నా ప్రపోజల్ వెనక్కి తీసుకుంటాను' అతను ఆగాడు

సస్య సైలెంటుగా వింటూంది

ఒకవేళ అతనితో మేరేజ్ కేన్సిలయితే మీరు ఒప్పుకుంటే మిమ్మల్ని పెళ్ళి చేసుకోవాలనుంది'

సస్య మాట్లాడకపోవటం చూసి అతనే అన్నాడు నేనేమీ నీవు లేక నేను లేను లాంటి ఘాటైన డైలాగులు చెప్పటంలేదు అమ్మ నా పెళ్ళి ప్రసక్తి తెచ్చినప్పటికి మీరు పరిచయమై ఉన్నారు మీరయితే బాగుంటుందనిపించింది ఒప్పుకుంటే నే నిష్టపడ్డా అమ్మాయినే చేసుకున్నాను అనుకుంటాను లేదా, అమ్మ లిస్ట్‌లోని ఓ అమ్మాయిని బుద్ధిగా చేసేసుకుని అప్పుడు యిష్టపడటం ప్రారంబిస్తాను ఇదంతా మీకసలు నచ్చితేనే అనుకోండి'

సస్య కాస్త తేలిగ్గాఊపిరి తీసుకుంది ఆ మాటలకి

ఇల్లు రావడంతో అతను కారాపాడు

సస్య థాంక్స్ చెప్పి దిగింది

నేను చెప్పిన మాట గుర్తుంచుకుంటారుగా? అడిగాడు

సస్య మౌనంగా అతని వంక చూసింది పలుచగా నవ్వేందుకు ప్రయత్నించింది కానీ ఫలించలేదు

ఒకే సీ యూ! అంటూ అతనెళ్ళిపోయాడు

మనసంతా గజిబిజిగా తయారైంది సస్యకు

నీరసంగా కూడా అనిపించింది అలాగే యింట్లోకి నడిచింది

రజియా స్వరం గట్టిగా వినిపిస్తుంది పెరట్లోంచి పనిమనిషిపై ఎందుకో అరుస్తుంది

మెట్లెక్కి తన గదిలోకి వచ్చింది సస్య



ప్రేమించవే మనసా

విజ్జూ కూచుని ఉన్నాడు లోపల ముఖం సీరియస్‌గా ఉంది అతను బానుతేజ కారు చూసాడు

బాను డ్రాప్ చేసినట్లున్నాడు? అడిగాడు

ఆ' అన్నది సస్య, బుక్స్ టేబిల్‌పై పడేస్తూ మానసికమైన అలసటతో కుర్చీలో వెనక్కి వాలుతూ

ఒహో ప్రకాష్‌ని పూర్తిగా మర్చిపోయావనుకుంటాను అయినా ఆతన్తో ఎచ్చివాడులే' వ్యంగ్యంగా పదునుగా అన్నాడు విజ్జూ

చురుగ్గా చూసింది సస్య అతని తరుఫున వకాల్తా పుచ్చుకుని నాతో పోట్లాడానికి వచ్చావా? అడిగింది

ఫూల్‌లా మాట్లాడకు ప్రకాష్ నీకోసం ఎంత బాదపడుతున్నాడో నీకేం తెలుసు?'

ఆహా తీరిగ్గా కూచుని బాద ఎడమను తమరి దగ్గరకొచ్చి బాదలన్నీ విన్నవించుకున్నాడా ఏమిటి?

సస్యా నువ్వు ప్రకాష్‌ని సరిగా అర్థం చేసుకోలేదు'

ఏమిటర్థం చేసుకోవాలి యింకా? ఓ సిల్లీ థింగ్‌ని పట్టుకుని రచ్చలు, రాద్ధాంతాలు చేసి ముఖం చాటు చేస్తాడా? అసలు మీ కెవ్వరికీ బుద్ధి లేదు' ఆ రోజున నీ దగ్గరికి పరుగెత్తుకొచ్చాననేగా మహాశయుడి అలుక ఇప్పుడు నువ్వూ నా వైపు ఆలోచించకుండా అతని వైపే మాట్లాడుతావా? సస్య రాబోతున్న కన్నీళ్ళ నాపుకునే ప్రయత్నంలో నిస్సహాయంగా చూసింది

సస్య నలా చూస్తుంటే విజ్జూ కెంతో జాలి కలిగింది తన కుర్చీ ఆమెకు ఎదురుగా దగ్గరగా లాక్కున్నాడు

సస్య చేతులు తన చేతుల్లోకి తీసుకుంటూ మృదువుగా అన్నాడు

నువ్వింకా చిన్న పిల్లలానే ఆలోచిస్తున్నావు సస్యమ్మా' ప్రేమగా అన్నాడు

సస్య విసురుగా చేతులు లాక్కుంది పెద్ద మగాడివి బయలుదేరావులే పెళ్ళి కూడా చేసుకోబోతున్నావని మహా పెద్ద తరహా వచ్చేసింది కాబోలు నీదీ నాదీ ఒకే ఏజ్ ముసలివాడిలా నీతులు చెప్పటం ప్రారంభించకు అన్నది

నవ్వాడు విజ్జూ శిల్ప నేనూ ఒకే నెల అయితే నువ్వు మాకన్నా నెల తర్వాత పుట్టావు అలా తీసుకున్నా నేను నీకన్నా నెల పెద్దవాడిని నీకేదన్నా చెప్పే అర్హత ఉంది సస్యలక్ష్మీ'

ఆహా' నాకన్నా నెల పెద్దవాడా, నెల సోదరా' ఇంతకీ యిప్పుడు నువ్వు నాకేం చెప్పదలుచుకున్నావో? ఎగతాళిగా అడిగింది సస్య

నిన్న నేను ప్రకాష్‌ను చూసాను

ఎక్కడా? వెంటనే అడిగేసి నాలిక్కొరుక్కుంది

దొరికిపోయ్యావన్నట్లు చూసి నవ్వేసాడు విజ్జూ ఎక్కడయితేనేం? చాలా చిక్కినట్లు కనిపించాడు లిక్కర్‌కి బాగా అలవాటు పడ్డాడు రోజుకి ఒక హాఫ్ బాటిలు ఒక్కోసారి రెండు కూడా లాగించేస్తున్నాడుట నేను చూసినప్పుడూ బాటిల్ కొనుక్కునే వెళుతున్నాడు' మరీ ఓవర్‌గా చెపుతున్నానా అని ఓ క్షణం ఆగాడు కానీ అమాత్రం డోస్ పడకపోతే మందు పని చేయదని సర్ది చెప్పుకున్నాడు

సస్య కళ్ళలో కలవరము దాచినా దాగనంటుంది

నన్ను చూసి ఎంతో సంతోషపడ్డాడు రూమ్‌కి పదమన్నాడు నేను వేరే పని ఉండి వెళ్ళలేదులే ఇక్కడి కెందుకు రావటంలేదు అని అడిగాను ఇక్కడికొస్తే సస్యను చూడకుండా ఎలా వెళ్ళటం? సస్యకేమో నేనంటే యిష్టం లేదు సస్య నిర్లక్ష్యము భరించటము నా వలన కాదు అన్నాడు'

ఇష్టం లేదని నే నెప్పుడైనా అతనితో చెప్పానంటావా? సస్య అడిగింది

అదే నేనూ అడిగాను నోటితో నే చెప్పనక్కరలేదు విజ్జూ కొన్ని విషయాలు తెలుసుకునేందుకు' అన్నాడు

గొప్ప ఫేస్ రీడర్ అయిపోయ్యాడటనా? ఉక్రోషగా అడిగింది

సస్యా నువ్వు మళ్ళీ నన్ను మగదీరుడైపోయావా అదీ యిదీ అని మాట్లాడకపోతే ఒకటి చెపుతాను విను ప్రకాష్‌ను సరిగా అర్థం చేసుకో చూసే కోణం మార్చు, అతను చిన్నప్పట్నుంచీ ఒంటరిగానే పెరిగాడు ఆ ఒంటరితనంతో విసిగిపోయి తన మనిషి అనుకున్న నీ కోసం ఎన్నో కలలు కన్నాడు అతని ఆశలన్నీ నీ చుట్టూనే అల్లుకోబడ్డాయి కానీ నీకు మాత్రం అతనేకాక నీ వారు అని చెప్పుకునేటందుకు నీ చుట్టూ ఎందరో ఆత్మీయులున్నారు అతను ముందు నీ గురించి ఆలోచించే తర్వాత ఏదైనా ఆలోచిస్తాడు అతనికి కాబోయే భార్యగా నువ్వూ తన పట్ల, అలాగే ఉండాలనుకున్నాడు అక్కడే మీ ఇద్దరికీ అపార్థాలు మొదలయ్యాయి అది స్వార్థమంటావు నువ్వు కాదు పిచ్చి ప్రేమ అని అతనంటాడు!

ఆరోజు నాకు దెబ్బ తగిలిందనగానే నువ్విక అతని సంగతే మర్చిపోయావు అతను తన సంతోషాన్ని నీతో పంచుకునేందుకు వచ్చాడనీ, కనీసం అతనితో ఒక్క మాటయినా చెప్పి రావాలనీ నీకు అనిపించలేదట అదీ అతని బాధ దాన్నిబట్టే అర్థం కావటం లేదావిజ్జూ సస్య మనసులో నా కెంతమాత్రం స్థానం ఉందోనని నా ఒంటరితనం పోగొట్టి నాకోసం మాత్రమే జీవించగల భార్య రావాలని కోరుకున్నాను ఎందుకంటే నేను నా భార్యని అలాగే ప్రేమిస్తాను కాబట్టి! అది తప్పా? అని అడిగాడు ప్రకాష్ ఏం చెప్పమంటావు అతనికి?

ఆపాడు విజ్జూ సస్య నిశబ్దంగా ఆ మాటలన్నీ విన్నది తనలో తను ఆలోచించుకుంటూ కుర్చీలో వెనక్కి వాలి కళ్ళు మూసుకుంది

ఆమె నలా ఆలోచించుకోనివ్వటమే మంచిదనుకుని నేను వెళుతున్నాను' అన్నాడు విజ్జూ లేచి

ఊ' అన్నది సస్య కనులు విప్పకనే

విజ్జూ వెళ్ళిపోయాడు

★ ★ ★ ★ ★ ★

సస్య మనసేమాత్రం స్థిమితంగా ఉండలేకపోయింది విజ్జూ మాటలే పదే పదే చెవుల్లో ధ్వనిస్తున్నాయి

వసంతకాలం సోయగాల్ని చవిచూడమంటుంది వాతావరణం సాయం సంధ్య ఎంతో ఆహ్లాదకరంగా ఉంది వీచేది పిల్ల తెమ్మరే అయినా సస్యకు ఎంతో విసుగ్గాఅనిపించింది టైమ్ చూసింది ఆరు అవుతుంది

ఏం చేస్తుంటాడు యీవేళప్పుడు ప్రకాష్ ఒకవేళ ఆఫీసు నుంచి రాగానే బాటిల్స్ ముందు పెట్టుకుని కూర్చుని ఉంటాడా నిజంగానే అదే నిజమైతే ఒక మంచి వ్యక్తి పతనానికి తనేగా కారణం!

గదిలో ఉండలేకపోయింది ఒక నిశ్చయానికి వచ్చి లేచింది హేండ్ బాగ్ తీసుకుని వేగంగా మెట్లు దిగుతుంటే రజియా ఎదురుగా వస్తూ అడిగింది

ఇప్పు డెందాకా మళ్ళీ? వచ్చి కాఫీ అయినా అడగలేదేం? విజ్జూ ఉండాలే! వెళ్ళిపోయాడా? ఏదో అడుగుతూనే ఉంది రజియా కానీ జవాబులు చెప్తూ ఆగదలుచుకోలేదు సస్య

ఇప్పుడే వచ్చేస్తాను' అంటూ రోడ్డు మీద కొచ్చేసింది

తమ వీధీ మలుపు తిరుగుతుండగా కాళీగా వెళుతున్న ఆటో కనిపిస్తే ఆపి ఎక్కింది

మరో యిరవయి నిముషాలకు ప్రకాష్ యింటి ముందు దిగి ఆటో వాడికి డబ్బు లిచ్చి గేటు తీసుకుని లోపలకు వచ్చింది

ఆ యిల్లుకలవాళ్ళంతా ఎక్కడికో బయటి కెళ్ళినట్లున్నారు తలుపుకు తాళం వేలాడుతుంది నిశబ్దంగా ఎడమ పక్కగా నున్న రెండు గదుల పోర్షనులో ఉంటున్నాడు ప్రకాష్ ఒక్కడేకదా అని చిన్న పోర్షను తీసుకున్నాడు అతను లోపల ఉన్నాడని వాకిలి ముందు నిలిపి ఉన్న స్కూటర్ చెపుతుంది మూసి ఉన్న తలుపులముందో నిముషం తటపటాయిస్తూ నిలుచుంది సస్య

ఇంతదాకా వచ్చి యిప్పు డెందుకు సంశయం?' అంటుంది మనసు

అయినా సంశయించాల్సిన అవసరం నాకేమిటి? లోపల ప్రకాష్ కనుక తాగుతూ కూచుని ఉంటే అతన్ని అనవలసిన నాలుగూ అనేసి తన దారిన తాను

ప్రేమించవే మనసా

వెళుతుంది అంతేకదా!

అలా అనుకున్నతర్వాత టకటకా తలుపు కొట్టింది

పైజమా లాల్చీతో ఉన్న ప్రకాష్ తలుపు తీసాడు

గుమ్మంలో నిలుచుని ఉన్న సస్య వంక కలా, నిజమా? అన్నట్లుగా చూస్తున్నాడు

ఆమెకు దారి యిచ్చేందుకు పక్కకు పోవాలన్న సంగతి కూడా మరిచిపోయి.

అతన్ని చేత్తో పక్కకు నెట్టి లోపలకు వచ్చింది సస్య దీమాగా, చొరవగా!

అక్కడ అనుకున్నట్లుగానే టేబిల్‌పై విస్కీ బాటిల్, నిండుగా పోసి వున్న గ్లాసు ఆమెని వెక్కిరిస్తూ కనిపించాయి

ఒక్క ఉదుటున వాటిని చేరింది ఒక చేత్తో సీసా, ఒక చేత్తో గ్లాసు తీసుకుని కిటికీ దగ్గరకు నడిచింది కసికొద్దీ బాటిల్నూ, గ్లాసునూ కిటికీలోంచి గిరాటు కొట్టింది. సీసా అటు వైపుకు గోడకు తగిలి అడుగుభాగం పగిలి అందులోంచి ద్రవం అంతా జారి భూమిలోకి యింకిపోయింది నిముషంలో

ఏం జరిగిందో అర్థం చేసుకోవడానికి కొద్దిసేపు పట్టింది ప్రకాష్‌కి

ఆ వెంటనే కోపంగా అరిచాడు

'సస్యా, ఏం చేసావు నువ్వు?

'మంచిపనే చేసాను' తాపీగా వచ్చింది సమాదానం

యూ!' అంటూ విసురుగా దగ్గరకొచ్చి రెక్కపట్టుకున్నాడు నీ కెంత ధైర్యం? అసలు అసలు నా కెవరిచ్చారీ అదికారం?'

'నాతో పలక్కూడదనీ, మనిద్దరి పెళ్ళి వద్దని నిర్ణయించుకున్నవాడివి మామూలుగనే ఉండవచ్చుగా ఎప్పుడూ లేని యీ అలవాటు దేనికి? నిలదీసినట్లు అడిగింది సస్య

ఓహో, నేను యీవిడగారినే తలుచుకుంటూ దేవదాసులా తాగి చస్తున్నానని, యీవిడ ప్రేమనగర్ నాయికలా వచ్చి నా అలవాటు మానిపించి నన్ను రక్షిద్దామని అనుకుంది కాబోలు! నేను తాగుతాను యింకేమైనా చేస్తాను నా డబ్బు, నా జీవితం, నా యిష్టం! మధ్యలో నువ్వెవరు వచ్చి యిలా అడిగేదానికి?

ఆ మాటలకి సస్య దెబ్బతిన్నట్లు చూసింది

నిజమే! నువ్వెలా పోతే నాకేం? పిచ్చిదానిలా వచ్చినందుకు మంచి శాస్తి జరిగింది నాకు? అంటూ గిరుక్కున తిరిగి బయటకు వచ్చేసింది

గేటు తీయబోతుండగా వెనుక నుంచి దాదాపు పరుగెత్తినట్లే వచ్చిన ప్రకాష్ సస్య చెయ్యి పట్టుకున్నాడు

వదులు నువ్వెలా పోతే నాకేం? నేనెలా పోతే నీకేం?' విడిపించుకోవాలని చూసింది కానీ ఎంతో బలంగా ఉంది ప్రకాష్ పట్టు

అతనక్కడ యిక ఆమెని వెనక్కి నడిపించే ప్రయత్నం చేయదల్చుకోక, ఒక్క ఉదుటున నడుముదగ్గర చేతులేసాడు బొమ్మని తీసుకొచ్చినట్లు పట్టుకుని గదిలోకి తీసుకొచ్చేసాడు

ఆమెని దించి వెనుకకు కాలితో తలుపు నెట్టి తాను అటు తిరక్కుండానే వెనుకకు చేతులు పోనిచ్చి గడియపెట్టేసాడు

ఛీ నీకు సిగ్గులేదు' కోపంతో అరిచింది సస్య

నా కెందుకు సిగ్గు? ఆడపిల్లకు నీకే లేనిది, నా గదికిలా ఒంటరిగా రాగా? అల్లరిగా నవ్వేడు

బుద్ధిలేక వచ్చాను నీ మీద మనసు చంపుకోలేక వచ్చాను నువ్విలా తాగి చెడిపోతున్నావంటే చూడలేక వచ్చాను పొరపాటే! ఇంకెప్పుడూ యిలాంటి సిగ్గుమాలిన పనులు చేయకుండా బాగానే గుణపాటం చెప్పావు చక్కగా మాట్లాడావు నన్ను వెళ్ళనీ!

అతన్ని పక్కకి నెట్టి వెళ్ళేందుకు ప్రయత్నించింది సస్య

ఓడిపోయిన మనసును కన్నీటి ద్వారా అతనిముందే బయటపర్చటం యిష్టం లేక

అతను గభుక్కున సస్యని తన సందిట చేర్చుకుని ఆమె తలని తన గుండెకు గట్టిగా హత్తుకున్నాడు

సస్యా, మైలవ్ నా గుండె ఏమంటుందో వినేందుకు నువ్వెప్పుడైనా ప్రయత్నించావా? అతని గొంతు ఆదోలా ఉంది

సస్యా డెవిల్, గో టు హెల్' అంటుంది కసిగా అన్నది

బుద్ధూ! బుగ్గ గిల్లాడు

సస్యా అయ్ లవ్ యూ' అని జపించటం లేదూ?'

లేదు! పెంకెగా అన్నది సస్య

కానీ నాకు నీ కన్నుల్లో కనిపిస్తుంది గుండెల్లో వినిపిస్తుంది నా రూపం, నా పేరు కాదంటావా?'

సస్య మాట్లాడ లేదు చటుక్కున అతని మెడవంపులో గట్టిగా పెదవు లానించింది మెడచుట్టూ చేతులు మాలలా వేసి అడిగింది

మరి నా మనసు తెలిసిన వాడివి యింత హంగామా ఎందుకు చేసావు?

నాకు నువ్వు నన్నింతగా కావాలనుకుంటున్న సంగతి యిప్పుడేగా తెలిసింది? నువ్వెవరు నా మీద అదికారం చెలాయించేందుకు అని నిన్ను రెచ్చగొట్టైనా నీ సస్యను ప్రకాష్' అంటావేమోనని అలా అన్నాను ఇన్ని రోజులకు నేను నీలో చూడాలనుకుంటున్న సస్యను చూసాను'

నేనెప్పుడూ ఒకలాగే వున్నాను నీ కళ్ళలోనే ఏదో పొరపాటు' చిలిపిగా అన్నది

కానే కాదు ఇన్ని రోజులు పాపాయిలా ప్రవర్తించే దానివి రెండు నెలలు నేను దూరమయ్యేసరికి కన్నెపిల్ల మనసు బయటపడింది'

మళ్ళీ పియాన్సీ నంటూ ప్లేటు మారుస్తావేం? మా అన్నయ్యతో సస్యకు మంచి వరుణ్ణి చూసి పెళ్ళి చేయండి అని సలహా యిచ్చావటగా ప్రస్తుతం అన్నయ్య, నాన్నగారు నా కోసం ఆ మంచి వరాన్వేషణలో ఉన్నారు తెలుసా?

అన్నాను నిజమే కానీ నాకన్నా మంచి వరుడు పాపం నీ కెక్కడా దొరకడని నేనే చేసుకుందా మనుకుంటున్నాను'

అంతా నీ యిష్టమేనా అనుకోవడాలు, అనుకోక పోవడాలు నేను ఒప్పుకోను'

ఒప్పుకోవూ? ఇప్పుడే యీ క్షణంలో నిన్ను నాదాన్నిగా చేసేసుకుంటాను అయితే? దగ్గరగా లాక్కోబోయాడు నవ్వుతూ

ఆగాగు మహాశయా, అలాంటి పన్లేవీ చేయకు మాయింట్లో నా పెళ్ళి ఆర్భాటాల కోసం ఎన్నో కలలు కంటున్నారు' అంటూ అతన్ని వెనక్కి నెట్టింది

ఇల్లు అనగానే అప్పుడు గుర్తుకు వచ్చింది సస్యకు తానింట్లో ఎక్కడకు వెళుతున్నదీ కూడా చెప్పి రాలేదని

చాలా సేపయింది నేనిక వెళతాను ఇంట్లో చెప్పిరాలేదు' అన్నది

పద నేను డ్రాప్ చేసి వస్తాను' అన్నాడు ప్రకాష్ అవతలి గదిలో కెళ్ళి డ్రెస్ చేంజ్ చేసుకుని వచ్చాడు ప్రకాష్‌కి సామ్రాజ్యాలు జయించినంత ఆనందంగా ఉంది.

సస్య మనసూ ఎంతో ప్రశాంతంగా, హాయిగా ఉంది

స్కూటర్ స్పీడుగా పోనిస్తూ అన్నాడు ప్రకాష్ గాలికి వినిపించదేమో నని కాస్త పెద్దగా

మీ నాన్న గారితో యీ వేళ చెప్పేస్తాను'

ఏమని? ముఖంపై కొస్తున్న ముంగురులను సర్దుకుంటూ అడిగింది సస్య

వెంటనే మన పెళ్ళికి ముహూర్తం పెట్టించమని!'

పరీక్ష లొచ్చేస్తున్నాయి ఈ లోపలేమీ నోరెత్తకు అవయిన తర్వాతనే పెళ్ళీ గిళ్ళీ!

'పెళ్ళి మాత్రమే నేనడిగింది గిళ్ళి నాకొద్దు'

చాల్లే హాస్యాలు' అతని భుజంపైగట్టిగా గిల్లి నవ్వింది

ఈ సరాగాలలో పడి ఎదురుగా వస్తున్న మరో స్కూటర్‌కి డాష్ యివ్వ బోయారు దానిపై ఓ టీనేజర్సు జంట ఉన్నారు కొద్దిలో ప్రమాదం తప్పి పోయింది ఆ తప్పుకోవటంలో ఓ నిముషం రెండు స్కూటర్లు ఆగిపొయ్యాయి

మళ్ళీ స్టార్టు చేస్తూ ఆ అబ్బాయి నవ్వాడు బీ కేర్‌ఫుల్ సర్'

ఆ అబ్బాయి వెనక నున్న జీన్స్ అమ్మాయి సస్యను చూసి తమాషాగా కళ్ళు చికిలించి నవ్వి చెయ్యూపింది సస్య గూడా నవ్వి చెయ్యూపింది

ఆ తర్వాత ప్రకాష్ నడుము చుట్టూ చెయ్యి వేస్తూ అన్నది కాస్త ఉంటే యిద్దరం గోవిందా గోవిందా! దెయ్యాలమై పెళ్ళి చేసుకునే వాళ్ళం'

జంటగా నవ్వుకుంటూ వస్తున్న సస్య, ప్రకాష్‌లను ముందు ఆశ్చర్యంగానూ తర్వాత ఆనందంగానూ చూసింది రజియా

ఆమె ఎత్తుకుని ఉన్న ప్రియ కోసం చేతులు చాపుతున్న ప్రకాష్‌కి పాప నందించి నవ్వుతూ అడిగింది

అలుకలన్నీ పోయాయా?

ప్రకాష్ సిగ్గుగా నవ్వేసాడు

సస్య ప్రకాష్‌కు కాఫీ తెచ్చేవంకతో లోపలికెళ్ళి పోయింది

* * * * * *

గణగణా ఫోన్ మోగుతుంటే రిసీవర్ అందుకుంది శిల్ప

హలో? ఆమె కంఠంలో ఎంతో నిరాసక్తత

అమ్మగారూ, మీరేనా? బ్రహ్మం గొంతు వినగానే చైతన్యం వచ్చింది శిల్పలో

'అయ్యగారొచ్చేసారా బ్రహ్మం?

నిన్న వచ్చారమ్మా' అన్న జవాబు వినగానే కోపంగా అడిగింది

మరి నిన్నట్నుంచీ ఏం చేస్తున్నావు? నేనేం చెప్పాను వెంటనే ఫోన్ చేయమన్నానా లేదా?

'చెప్పారమ్మా కానీ అయ్యగారితో చెప్తే ఆదుర్దా ఏం లేదు వద్దులే అన్నారండి' అయ్యగారికి వచ్చినప్పట్నుంచీనూ జ్వరంగా ఉందమ్మా నాకే ప్రాణం ఒప్పక యిప్పుడు నేనే చేస్తున్నానమ్మా'

సర్లే నేను వచ్చేస్తున్నాను' మరేం మాట్లాడ దల్చుకోలేదు శిల్ప

శివశంకరం గారు యింట్లో లేరు భువనేశ్వరి ఏదో పుస్తకం చదువుకుంటూ ఉండగా వెళ్ళి చెప్పింది

మమ్మీ బ్రహ్మం ఫోన్ చేసాడు ఆయనొచ్చినప్పట్నుంచి వచ్చేసారట నేను వెళతాను'

భువనేశ్వరి ఆ మాటలకి సంతోషంగా చూసింది లేచి కూతుర్ని దగ్గరకు తీసుకుని శిల్పని చిన్నప్పుడు ముద్దు చేసేలా గారాంగా నుదురు చుంబించింది

శిల్ప నీ నోటి నుంచి యిలాంటి మాటకే ఎదురు చూస్తున్నానమ్మా నీ అంతట నువ్వే నీ భర్త దగ్గరకి వెళతాననటం ఎంతో ఆనందంగా ఉంది నా పాపకు సుఖ సంతోషాలు ప్రసాదించమని దేముడ్ని ప్రార్థిస్తున్నాను

పద నేను వచ్చి వదిలి వస్తాను' అన్నది

వద్దు మమ్మీ, డాడీ వచ్చే వేళయింది డ్రైవర్ని పంపించు చాలు అన్నది శిల్ప

తను వెళ్తే ఓపూట అయినా ఉండమంటారు ఎన్నో రోజుల తర్వాత కలుసుకోబోతున్న దంపతుల మధ్య తనెందుకు? అని ఆలోచించి సరేనన్నది భువనేశ్వరి

(ఇంకా ఉంది)

ఆక్సిడెంట్

జి. వెంకటేశ్వర్లు

"కౌసల్యా సుప్రజారామా పూర్వాసంధ్యా సుపరిచితమైన మా స్వప్న కంఠంలో వినవస్తోంది ఇక తప్పదని విసుగ్గా లేస్తూ బద్ధకంగా కళ్ళు తెరిచాను ఎదురుగా బ్రష్షూ పేస్టులతో శ్రీమతి ప్రత్యక్షం

లేవండి ఈరోజు శనివారం, ఇంకా మీతలంటు ఘట్టం ఓటుంది నాప్రాణానికి రవ్వంత వెటకారంగా అంది

మొత్తానికి బాత్రూమ్‌లో దూరి కార్యక్రమాలన్నీ జయప్రదం చేసి తప్పనిసరిగా దేముణ్ణి విష్ చేసి డైనింగ్ టేబిల్ వైపు షర్ట్ బటన్స్ పెట్టు కుంటూ నడిచాను

నామొహాన ఇన్ని దోశెలూ కాసింత చట్నీ పడేసి బాబుకి స్నానం చెయ్యించాలంటూ లోనికి వెళ్ళిపోయింది

దోశెలైతే నేమిరా ఇడ్లీలైతే నేమిరా? ఈ పాడు పొట్టకు దోశెలే వేద్దామురా! (ఎలాగూ వున్నవవే కాబట్టి) అంటూ ఓ చిన్న కూనిరాగంతో టిఫినాయణం కానిచ్చి ఇస్త్రీయిడ్ డ్రస్ వేస్కొని సైకిలెక్కాను.

ఎక్కణ్ణుంచో ఓ నల్లపిల్లి మ్యాంవ్ అంటూ నాముందునుంచి పరిగెత్తుకుంటూ పోయింది- అప్పే! మనకిలాంటివంటే అస్సలు నమ్మకం లేదని ఆత్మారాముడికి సర్ది చెప్పేసి ఆపీస్ వైపుగా లాగించేసాను

★ ★ ★ ★ ★

సైకిల్ స్టాండ్‌లో సైకిల్‌ని పార్క్ చేసి లోనికి అడుగుపెట్టేసరికి ఎదురుగా మెడికల్ కాలేజీ రాగింగ్ సీన్ టైపు దృశ్యంలా కన్పించింది ఓ నడివయస్కుని చుట్టూ మా స్టాఫంతామూగి తెగ ప్రశ్నించేస్తున్నారు

నా రాకని గమనించిన ఎల్డీ సీ మూర్తి గారు రావోయ్! ఈయన రవిశంకరని అహహ ఆ సితార వాయించే ఆయనకాదు ఇవాళ్టినుంచీ మన ఇక్ష్వాకుల కాలం నాటి టైపు మిషన్‌మీద ఏబీసిడీ లు వాయించ బోయే ఆయన తన స్వభావ సిద్ధమైన దోరణిలో చెప్పుకుపోతున్నారు

గ్లాడ్‌టూ మీట్‌యూ అంటూ సాచిన ఆచేతిలో చెయ్యివేసి సేమ్ టు యూ అంటూ కరచాలనం చేసి స్నేహపూర్వకంగా నవ్వాను

అన్నట్టు మా కిరణ్ గురించి చెప్పనే లేదుకదూ బలే వెర్సటైల్ పర్సనాలిటీ లెండి మాష్టర్ ఆఫ్ ఆల్ ట్రేడ్సని త్వరలోనే మీరు ఓ సర్టిఫికేటిచ్చేస్తారు ఇంకా మూర్తిగారు ఇంకా చెలరేగి పోవటం గమనించి

సుత్తి తగ్గించండిసార్ అంటూ ఆయన వైపు తిరిగి దణ్ణంపెట్టే బంగిమలో నిలబడేసరికి అంతా ఘొల్లుమన్నారు అయన కూడా శృతి కల్పారు

ఇంతలో రవిశంకర్ మీరు నాకేదైనా రూమ్ సంపాదించాలి నా సామానింకా తునిలోనే వుంది రూమ్ దొరికితే వెళ్ళి తెచ్చుకుంటాను' అర్థింపు ధోరణిలో నావైపు తిరిగి అన్నాడు

ఇలాంటివి మన మూర్తి'గారివల్లే సాధ్యం ఈ విశాఖలో ఈయన్నెరగని వారెవరూ వుండరు - అవునూ రూమంటున్నారేవిటీ? మీకింకా పెళ్ళి కాలేదా? అన్నాన్నేను ఆత్రుతగా

సంవత్సరంన్నర క్రిందట ముక్కామల వద్ద జరిగిన ఓ బస్ ఆక్సిడెంట్‌లో నావైఫ్ ఓఏడాది బాబూ . నాకు దూరమైపోయారు గద్గదిక స్వరంతో రవిశంకర్'గారలాఅనేసరికి

ఇదంతా వింటూ ఏదో ఆలోచనలో వున్న నేను అప్రయత్నంగా ముక్కామల పేరు వినగానే కాళ్ళ క్రింద బాంబు ప్రేలినట్టు వులిక్కిపడి పైకి నా తత్తరపాటుని కనపడనివ్వకుండా యధాలాపంగా అడిగినట్టు

అవునండీ మదర్ సీరియస్సని టెలిగ్రాం రావడంతో తనర్జంటుగా బాబుతో కలసి వెళ్ళిపోయింది కాలవ ప్రక్కనే ఆక్సిడెంట్ జరగడంతోనూ కాలవ ఫుల్‌గా వుండటంతోనూ కనీసం శవాలు కూడా మిగల్లేదు వారంరోజుల తరువాత మా శ్రీమతి శవం దొరికిందిగాని బాబు జాడ మాత్రం లేదు ఆర్ద్రంగా వుందాయన స్వరం ఇంతలో మా బాస్ రంగ ప్రవేశం చెయ్యడంతో మా గోలకి తెర పడింది

రోజంతా మొద్దుబారినట్లే ఏ పని చెయ్య బుద్ధి కావడంలేదు ఎక్కణ్ణుంచో తలనొప్పొటి' బయలుదేరింది పోనీ మా భయంకర్‌లో (మా క్యాంటీన్ ముద్దు పేర్లండి) కాఫీ తాగుదాం నుకొని మళ్ళీ కొరివితో సామెత గుర్తుకొచ్చి ఆ ప్రయత్నం విరమించుకొని బాస్ రూమ్ కెళ్ళి నాట్రబుల్ చెప్పుకొని మద్యాహ్నం లీవ్ కొట్టించి బయటకొచ్చి సైకిలెక్కేసాను

ఆలోచన్లు జ్ఞాపకాలు నామనస్సులో దోమల్లా ముసురుకుంటున్నాయి నామనస్సు గతంలోనికి జారిపోయింది సరిగ్గా సంవత్సరంన్నర క్రితం

ఆ రోజూ శనివారమే

నాసీట్‌లో కూర్చుని ఆఫీస్ ఫైళ్లతో కుస్తీ పడుతుంటే రిఫరీ లా వచ్చాడు టెలిగ్రాంసార్ అంటూ ఘనత వహించిన పి అండ్ టి వారి ఉద్యోగి అతనిచ్చిన కాగితంపై సంతకంచేసి ఆత్రంగా అందుకొని ఆందోళనగా చించాను

ట్వెంటీ సెకండ్ మై మేరేజ్ స్టార్ట్‌మీ డియేట్లీ -కుమార్

హమ్మయ్య! అంటూ పెద్దగా నిశ్వసించి ఆ రోజే ఇరవై ఒకటి కావడంతో ఒక్కసారే వులిక్కిపడి బాస్ రూమ్‌కి ఆ కాగితంతోనే వెళ్ళి సోమవారం కూడ లీవ్ ఓకే చేయించుకుని ఇంటికి వెళ్ళి శ్రీమతితో

రేపు మా కుమార్ పెళ్ళట ఇప్పుడే టెలిగ్రా మొచ్చింది అన్నాను అదేంటీ శుభలేఖ పంపకుండా టెలిగ్రా వే విటండీ అంది బహుశా లవ్ మేరేజీయెమో , ఏ మూడోనెల వచ్చి వుంటుంది హడావుడిగా చేసేస్తున్నారేమో అన్నాన్నేను "ఛీ అంటూ నవ్వింది స్వప్న

ఏది ఏమైనా వాడి పెళ్ళికి వెళ్ళకపోతే నాదుంప తెంచెయ్యడు నాకున్న బెస్ట్ ఫ్రెండ్స్‌లో తను ముఖ్యుడు కదా అంటూ వాచీవంక చూసి పదకొండున్నర కావటంతో నడవోయ్! నాల్గు మెతుకులు పడెయ్ పన్నెండున్నరకి వున్నట్టుంది అమలాపురం పోయే బస్సు అన్నాను

గబగబా భోంచేసి 'స్వప్నకి టాటాకొట్టి, నే నెక్కాల్సిన సిటీ బస్సో జీవితకాలం లేటని తెల్సుకనుక ఓ రిక్షా మాట్లాడుకొని, పావుగంటలో బస్టాండుకి చేరుకున్నాను

బస్టాండు మంచి రద్దీగావుంది ఎప్పటిలాగానే బోజనాల టైంలో వచ్చిన సిటీబస్‌లు ఒకటి ఒకటిగా బయటికి పోతున్నాయ్ నేను వేగంగా అమలాపురం బస్సులు ఆగే ప్లాట్‌ఫాం వైపు నడిచాను నాకాశ్చర్యం కలిగిస్తూ సమయానికి సరిగ్గా బస్ సిద్ధంగా వుంది వెనుకనుంచి పొగవస్తోంది అంటే స్టార్టయి పోయిం దన్న మాట ను కుంటూ లోపలి కెక్కే సరికి, నా కంగారేగాని డ్రైవరూ కండక్టరూ ఇంకా రాలేదు మొత్తానికి వెనకగా కా కిష్నవైన కిటికీ ప్రక్కసీట్‌లో

కూర్చున్నాను

నా ప్రక్క సీటాయన డ్రైవరూ కండక్టరూ కేంటీన్‌కి వెళ్ళుంటారండి అన్నాడు జనాంతికంగా


షార్ట్ చేసి మరీ వెళ్ళిపోయారు నష్టా లెందు కొస్తున్నాయంటారూ ఇంకొకాయన ముందు నుంచి విరుచుకు పడుతున్నాడు

కాస్సేపటికి కండక్టర్ వచ్చి వెనుకనుంచీ టికెట్స్ ఇస్తున్నాడు

అమలాపురం ఒకటివ్వండి అన్నాను తను నా దగ్గరకి రావడంతో అర్ధరూపాయి వుంటే ఇస్తారా అన్నాడు నేనిచ్చిన రూపాయిలు లెక్కపెట్టుకుంటూ

నా అర్ధ రూపాయికి రెక్కలొచ్చాయని అర్ధం చేసుకుని, జేబు ఒకసారి తడిమి లేవండి' అనేసి వాడిచ్చిన రూపాయిలు లెక్కపెట్టుకోకుండానే టిక్కెట్స్‌తోపాటు జేబులో పెట్టేసుకున్నా నాకు తెల్సు ఓ అర్ధ రూపాయి తక్కువుంటుందని టికెట్స్ కొట్టేసి రయిట్ అన్నాడు ఇక డ్రైవర్‌గారు నెమ్మదిగా విజృంభించారు బస్ కదలడంతో రివ్వున చల్లగాలి కిటికీలోంచి లోనికి వచ్చి నన్ను ఆత్మీయంగా పరామర్శిస్తోంది కిటికీలోంచి నా కిష్టమైన ప్రకృతి దృశ్యాలు పంటపొలాలు చూస్తున్నాను మధ్యలో అనకాపల్లిలో ఆగింది కిటికీలోంచి ఓ బ్రిటానియా బిస్కట్ ప్యాకెట్ ఓ మిరాయి కిళ్ళీ కొనుక్కున్నాను

మళ్ళీ బస్ కదిలింది కిళ్ళీ కొద్దిగా నమిలి మిగతాదంతా బుగ్గన పడేసుకొని లాలాజలంతో ఆ కిళ్ళీ కలిసి గొంతులోకి వెళుతూంటే తీపీ వగరణ చల్లగా ఆ రుచి అద్భుతం జీవితంతో పోల్చవచ్చు ఈ కిళ్ళీని అనుకొన్నాను ఇంతలో తుని స్టేషన్ వచ్చింది సమయం 6 గంటలైంది నా ప్రక్క సీటాయన దిగిపోయాడు ఇంకా కొందరు దిగిపోయారు కాని ఒకే ఒక్క ఆడమనిషి ఆమె బాబుతో కలసి ఎక్కింది ఆమె టికెట్ తీసుకుని నేరుగా నా కవతల ఆడవాళ్ళు కూర్చునే సీట్‌లో కూర్చుంది బస్ మళ్ళీ కదిలింది ఆమె వంక ఓసారి చూసాను



ఓ ఇరవై మూడేళ్ళుండొచ్చు కోల మొహంతో సంస్కారం కొట్టొచ్చినట్టు కన్పిస్తోంది విశాలమైన నుదురుపై ఓ చిన్నబొట్టుతో ముత్తైదువలా వుంది

ప్రయాణీకులు కొందరు నిద్రపోతున్నారు కాని కొందరు ఔత్సాహిక ప్రయాణీకులు రామారావు రెండోసారి అమెరికా ఒలింపిక్స్ చూద్దామనే వెళ్ళాడని, కాదని వాదించుకొంటున్నారు "మీ రెవరితో ఏకీభవిస్తారు కండక్టర్జీ!" అని అడిగితే బావుణ్ణనిపించింది

ప్రక్క సీటామె బాబు ఏడుపు ప్రారంభించాడు ఒళ్ళో బాబుని పడుకోబెట్టుకొని సముదాయిస్తూ "గబ్బర్‌సింగ్ వస్తాడు పడుకోరా" అంటోంది. నేను చిన్నగా నవ్వాను ఆ మాటలు విని నేను నవ్వటం గమనించి ఆమె సిగ్గుతో తలవంచేసుకుంది. ఇంతలో కాకినాడొచ్చింది "భోజనాలు చేసేవాళ్ళు దిగొచ్చు" అని ఓ అధికార ప్రకటన గావించి దిగిపోయారు కండక్టర్, డ్రైవర్. జనం దిగుతున్నారు శనివారం కావడంతో టిఫిన్‌కని నేనూ లేచాను. ఆమె "ఎక్స్యూజ్‌మీ . మీరేవనుకోకపోతే.. కొంచెం పాలు తెచ్చి పెట్టగలరా.... బాబు గుక్క పెట్టేస్తున్నాడు" అంది అర్థింపుగా "దానికేముంది, ఇలా ఇవ్వండి" అంటూ "సీసా తీసుకొని క్రిందికి దిగి టిఫిన్ కానిచ్చి, అరటిపళ్ళు కొని, పాలు పోయించుకొని లోపలికి వచ్చేసాను ఆమెకి పాలసీసా, అరటిపళ్ళు ఇవ్వబోతుంటే సీసా తీసుకొని "ప్లీజ్ వద్దండి ." అంది అరటిపళ్ళ వైపు చూస్తూ. "ఫరవాలేదు సిస్టర్ తీసుకోండి" అన్నాను. ఆ మాటతో ఆమె తీసుకుంది.

ప్రయాణికులు ఒకరు ఒకరుగా రాసాగారు. ఇంతలో బస్ బయలు దేరింది లైట్ వెలుగులో బాబు నవ్వుతున్నాడు పాలు త్రాగి నేను చేతులు సాచాను. మీదికి దూకుతున్నాడు. మాకు పెళ్ళయి ఐదేళ్ళయినా పిల్లల్లేరని నిత్యం బాధ పడుతూ. మా పడగ్గదిని "అమూల్ రిప్రజంటేటివ్"

ఆక్సిడెంట్

రూమ్‌లా మార్చేసిన మా స్వప్న గుర్తుకు వచ్చింది. బస్ కాలువ ప్రక్క నున్న రోడ్‌మీంచి వెళుతోంది. కాకినాడలో ఎవరో "షెడ్"లోని మెకానిక్‌లు వాళ్ళ సామానుతోనూ, బేరింగ్స్‌తోనూ ఎక్కారు. ఆ బేరింగ్సు. . అవీ పైన పెట్టెలు పెట్టేచోట పెట్టేరేమో. అవి కుదుపులకి కదిలి మీద పడతా యేమోనని ఫీలింగూ.. ఆ వింత శబ్దం

ఇంతలో ముక్కామల లాక్ వచ్చింది. అది ఓ 'వై' ఆకారపు జంక్షన్ లారీలన్నీ టీ, టిఫిన్సుకు అక్కడే ఆగుతాయి లారీలు కడుక్కోవడం, అవీ అక్కడే చేస్తారు చాలామంది ఇంతలో పైనుంచి ఓ లారీ వేగంగా వస్తోంది రోడ్ వైపు. రోడ్ ప్రక్కన ఓ లారీ ఆగి వుంది. ఏదో రిపేరు కోసమనుకుంటా అనుకోకుండా ఆ వేగంగా వచ్చిన లారీ కుడి వైపుకు త్రిప్పటంతో బస్‌ని గుద్దేశాడు అంతే మా బస్ కాలువలో పడిపోయింది. హాహాకారాలు ... గోల .. ఏడుపులు . బస్ తిరగబడి పోవడంతో ..'ఆమె' తలపై పైనున్న బేరింగ్ పడటంతో, ఆమెతో పాటు మరిద్దరూ ఆడవాళ్ళూ .. ఆమె మరణించారు.. . నా అదృష్టవశాత్తూ ... నేను మెలకువగా వుండటంతో తృటిలో బేరింగ్సు బారినుంచి రక్షింపబడ్డాను. కిటికీలోంచి నెమ్మదిగా బయటపడి రోడ్డెక్కాను. లారీ డ్రైవర్లు, టీ కొట్టువాళ్ళు. . అంతా వస్తున్నారు నా చేతిలో బాబు గుక్క పెట్టేస్తున్నాడు. నా మెదడు మొద్దుబారి పోయింది జనం శవాలుగా మారి కాలవలో కొట్టుకు పోతున్నారు నాకేం చెయ్యాలో పాలుపోవటం లేదు. చివరికి ఓ నిర్ణయానికొచ్చి, తిరిగి వైజాగ్ వెళ్ళే ఓ లారీ ఎక్కి బాబుని ఇంటికి తీసుకువచ్చి తలుపుతట్టాను. తలుపు తీసిన 'స్వప్న' – తలపైన చిన్నగాయం ... ఇంకా కొంచెం తడిగావున్న బట్టలూ.... చేతిలో బాబూ నన్ను చూసి కంగారు పడిపోతూ "ఏం జరిగిందండి?" అంది. క్లుప్తంగా విషయం ముగించి... ఆ బాబుని పెంచుకోవడం ప్రారంభించాం.

★ ★ ★ ★ ★


"ఏం బాబూ బ్రతకాలని, లేదా?" ఎదురుగా రిక్షాతను బ్రేక్‌కొట్టి అంటున్నాడు సరిగ్గా రోడ్ మధ్యలో వున్నాను నా ఆలోచన్నలోంచి తేరుకొని" సారీ" అంటూ ఇంటివైపు సాగిపోయాను


ఇంటికెళ్ళి దిగాలుగా కూర్చున్న నన్నుచూసి స్వప్న "ఏమిటండీ", అలా అయిపోయారే? బాస్ ఏమైనా"- అంది 'లేదు' అంటూ తనిచ్చిన కాఫీ త్రాగి 'విషయం' చెప్పాను 'ఆఁ' అని వుండిపోయింది తను

హా (?) బాబు 'మురళి' 'అమ్మా!" అని పిలవడంతో వాడు పడుకున్న గదికేసి వెళ్ళింది బాబుని హత్తుకొని ఏడుస్తున్నట్టుంది అనేక రకాలుగా ఆలోచిస్తూ... . వాచీవంక చూసి ఐదుగంటలు కావచ్చింది అనుకొని సైకిలెక్కి ఆఫీసుకి బయలు దేరాను. మా స్టాఫ్ ఒక్కొక్కరూ వెళ్ళిపోతున్నారు. 'రవి' ఏవో టైప్ చేస్తున్నాడు బయటికి పిలిచాను.

"ఒక్క నిమిషం! ఈ ఒక్కటీ ఆఖరిది " అని వేగంగా టైప్ చేస్తున్నాడు


కొత్తలో• అందరికీ ఇలా వుంటుందిలే అనుకొన్నాను కాస్సేపటికి 'రవి' వచ్చాడు. " ఈ రోజు భోజనానికి మా ఇంటికి రావాలి" అన్నాను ఏ ఉపోద్ఘాతమూ లేకుండానే "ఎందుకులెండి.... నే హోటల్‌కి పోతాను" అన్నాడు బిడియంగా "ఫరవాలేదు సైకిలెక్కండి" అని ఎక్కించుకొని ఇంటికి తీసుకు వచ్చి మా శ్రీమతికి పరిచయం చేసాను. నమస్కారలయ్యేక కాఫీ త్రాగుతూ కూర్చున్నాం





ధర్మపథం

క్రతువులను గురించి



మన పురాణేతిహాసాలను బట్టి చూస్తే క్రతువులకు – అంటే యాగాలకు ప్రాముఖ్యం ఉన్నట్టు తెలుస్తున్నది. విప్రులు, మహర్షులు, క్షత్రియులు యాగాలు చేసేవారు. ఏదో సంకల్పంతోనో, విధి అనే అభిప్రాయంతోనో మహర్షులు యాగాలు చేస్తే క్షత్రియులు తమ కీర్తి ప్రతిష్ఠలకోసం, ఇతర ప్రయోజనాల కోసం యాగాలు చేసేవారు. ఆ యాగాలలో పశు విశసనం – హింసాపరమైనది ఉన్నా, క్రతువు జరిగినన్నాళ్ళూ వచ్చిన వారందరికీ జాతి విచక్షణ లేకుండా అన్నదానం జరిగేది. లక్షలకొలదీ జనం తృప్తి చెంది, క్రతువును చూచి వెళ్ళేవారు.

యాగం చేసేవారు, అది పూర్తి అయేవరకూ ఇతరమైన పనులలో జోక్యం కలుగజేసుకోకుండా అక్కడనే దీక్షతో ఉండాలి. యాగం పయినే తప్ప మరిదేనిపైనీ మనస్సును, దృష్టిని పోనియ్యకూడదు.

ఇప్పుడు వెనుకటి యాగాలు లేవు. క్రతు, యాగ, యజ్ఞ శబ్దాలు యిప్పుడు నిరవధిక దీక్షాపరంగా వాడబడుతూ ఉన్నవి. సూత్ర యజ్ఞం, శ్రీరామ క్రతువు, గీతా యాగం మున్నగునవి ప్రసిద్ధమయినాయి.

గాంధీ మహాత్ముని వర్ధంతినాడు – జనవరి 30వ తేదీని దేశమంతటా సూత్ర యజ్ఞం జరుగుతుంది. అంటే – ఆనాడు తదేక దీక్షతో నూలు వడికి దారం తీయుట జరుగుతుంది. ఇది మహాత్మునికి అత్యంత ప్రియమైన కార్యం. అందువల్ల సర్వోదయ శాఖ వారు దీనిని ఆనాడు తప్పక నిర్వహిస్తారు.

శ్రీశ్రీశ్రీ త్రిదండి శ్రీమన్నారాయణ జియ్యర్ స్వామివారు అష్టోత్తర శత శ్రీరామ క్రతువులు జరిపించారు. శ్రీరామ నవమి సందర్భంగా జరిగిన యీ క్రతువులలో శ్రీమద్రామాయణ పారాయణ, శ్రీరాముని తత్వాన్ని గురించిన ఉపన్యాసాలు శ్రీరామ భక్తి ప్రచారం మున్నగునవి ముఖ్యాలు.

గీతా యజ్ఞాలు తరచుగా జరుగుతూ ఉన్న సంగతి అందరికీ తెలుసును. ఆధ్యాత్మిక విషయాలలోనూ, వేదాంత విద్యలోనూ ప్రఖ్యాతులైన యోగులూ, యోగ శాస్త్రవేత్తలూ భగవద్గీతాంశాలను గురించి పెక్కు దినాలు ఉపన్యాసాలిచ్చి, జన సామాన్యంలో ఆధ్యాత్మిక చైతన్యాన్ని కలిగించడమే ఈ గీతా క్రతువుల ప్రధాన లక్ష్యం.

ఈవిధంగా ఇప్పుడు క్రతు వాచక శబ్దాలు వెనుకటి యాగాలను కాక దీక్షతో కూడిన కార్యకలాపాలను తెలుపుతున్నట్లు గ్రహించాలి.

–బులుసు వేంకట రమణయ్య

అవీ ఇవీ మాట్లాడాక డైరెక్టుగా 'విషయం'లోకి దిగిపోయి అంతా చెప్పేసి. "మీ బాబుని మీ కప్పగించడం నా నైతిక బాధ్యత కాని మా స్వప్నకి మా పెళ్ళై సుమారు ఏడేళ్ళు కావస్తున్నా పిల్లలు లేరు మా రూమ్ చూడండి ఏ వైపు చూచినా పసిపిల్లల నవ్వు మొహాలే కన్పిస్తాయి ఈ సంవత్సరన్నరకాలం 'మురళి'తో మే మెర్పరుచుకొన్న బంధం చాలా బలమైనది (నాకన్నా నా 'స్వప్న' నెలా ఒదార్చాలో అర్థంకావట్లేదు" అన్నాను ఆఖరుగా. 'రవిశంకర్' చాలాసేపు ఆలోచించి చివరికి నోరు విప్పి "ఏడవకండి సిస్టర్! మీ బాబుని ఎవ్వరూ తీసుకెళ్ళరు" అన్నాడు మేం ఇద్దరం ఉలికిపడ్డాం మా చెవుల్ని నమ్మలేకపోతున్నాం మళ్ళీ తనే "నేను చాలా దురదృష్టవంతుణ్ణండి ఈ ఆక్సిడెంటయిన కొన్ని రోజులకి నాకంటూ మిగిలివున్న మా అమ్మగారు కూడా కాలంచేసారు ఇక నాకు నేనొక్కణ్ణే ఇప్పుడీ బాబుని తీసుకువెళ్తే. వీణ్ణి చూసుకొనే దెవరు? వీడికోసమని నేను మళ్ళీ పెళ్ళి చేసుకొన్నా ఆ వచ్చే ఆమెవల్ల మా బాబుకి సవతి

పోరెదురవ్వొచ్చు పగలంతా ఆఫీస్‌లో వుండే నాకు బాబుని చూచుకోవాలంటే ట్రబులే పైగా వాళ్ళ నిప్పుడే మరవాలని ప్రయత్నిస్తున్నాను. అదీకాక మీరు వీడితో పెంచుకొన్న ఆత్మీయతాబంధాన్ని విడదీయలేను. ముఖ్యంగా మీ నిజాయితీ నన్నాకర్షించింది. మీవంటి మంచి దంపతులు నాకు

పరిచయం కావడం, నా బాబు మీ వంటివారి చేతుల్లో పెరగడం నాకెంతో ఆనందంగా వుంది నాకు కోరిక కల్గినపుడల్లా వచ్చి చూచుకొంటాను నన్ను 'అంకుల్' గా పరిచయం చెయ్యండి" అంటూ దీర్ఘంగా మాట్లాడి నీరసంగా కుర్చీలో వెనక్కి వాలిపోయాడాయన

కాస్సేపటికి ఆయన తేరుకొన్నాక భోజనాలు కానిచ్చి బాబుతో కాస్సేపాడుకొని వెళ్ళడానికి లేచాడు

"మీ ఔదార్యం మా జీవితంలో మరువలేం" అన్నానాయన చేతుల్ని పట్టుకుంటూ

"అంకుల్‌కి టాటా! చెప్పమ్మా!" అంటూ టాటా చెప్పించింది మాస్వప్న మమ్మల్ని ఆనంద తరంగాల్లో ముంచేసి ఆయన నిష్క్రమించాడు విషాదంగా

"చేతిలోంచి లాక్కున్న బిస్కెట్ తనకు తిరిగొచ్చిన పాపలా" ఫీలవుతోంది మాశ్రీమతి

"వీడు నా బాబండీ!" అంటూ వాణ్ని గుండె కత్తుకుంది

"వీడొచ్చాక నన్నస్సలు మరచిపోయావు" అంటూ తనను హత్తుకున్నాను □

భర్త పోరు!

చిత్తూరు జిల్లా మదనపల్లికి చెందిన ధర్మవారిపల్లెలో 45 ఏళ్ళ రామచంద్రరావుకు, అతని భార్య 32 ఏళ్ళ వెంకటరత్నమ్మకూ నిత్యం పోరేనట. అయిదుగురు పిల్లల తల్లి అయినా ఆవిడను భర్త చైజేసుకోని రోజే వుండదట. మొన్న వచ్చిన వో గొడవలో ఆమె కోపం వచ్చి "నేనింటికి రా"నని చెప్పి తాను పని చేస్తున్న వో తోటకు వెళ్ళిపోయిందట. వారం రోజులు తరువాత ఆమె శవం అక్కడ వో గోతిలోంచి పోలీసులు తీశారట. శవ పరీక్షలో ఆమెనెవరో బలమైన ఆయుధంతో తల మీద కొట్టి చంపి, పాతేసినట్టు తేలిందట. ఆమె భర్త రామచంద్రరావు వొక్కడూ హైదరాబాదు వెళ్ళాడని తెలిసి పోలీ సతనికోసం గాలిస్తోందట నగరమంతా!

స్కూటర్ ప్రమాదంలో భార్య మరణం!

చిత్తూరుకు చెందిన రామయ్య అనే అయన తిరుపతిలో వున్న తన కూతురును చూడడానికి తన భార్య 48 ఏళ్ళ జానికమ్మతో తాను కొత్తగా కొన్న స్కూటరులో బయలు దేరాడట కొత్తకోట రైల్వే బ్రిడ్జివద్ద అనుకోని విధంగా తప్పన బ్రేకు వేసేసరికి వెనుక సీటుమీద కూర్చున్న జానికమ్మ ఎగిరి క్రింద పడిందట. ఆ పాటు తలతో పడ్డం వల్ల తలకు అతిబలమైన గాయాలు తగిలి తల పగిలి, చిత్తూరు ప్రభుత్వ ఆసుపత్రిలో చికిత్స అరంభానికి ముందుగనే చనిపోయిందట.

చదరంగంలో ప్రసిద్ధులు!

జర్మనీకి చెందిన చిత్రోపెగ్ అనే వో నగరవాసులు 11వ శతాబ్దం నుంచి చెస్ ఆటలలో ప్రసిద్ధులట. వీరు ఆ పేరు యీ నాటికి నిలబెట్టుకుంటున్నారట. చిన్న తరగతి స్కూళ్ళనుంచి కూడా చదరంగం ఆటను గురించిన పాఠాలు, ప్రాక్టికల్సూ తప్పనిసరిగా నేర్పే పాఠ్య భాగాలలో ఒకటట.



కట్నానికి బలైన మరో వనిత!

వెళ్లాతుకొట్టై అనే గ్రామానికి చెందిన 19 ఏళ్ల సత్య అనే ఆమెకు రెండు నెలల క్రితం పెళ్ళయిందట. అనాడు లగాయితు ఆమె భర్త ధనంజయన్, అతని తలిదండ్రులు కలసి అనుకున్నంత కట్నం తేలేదనీ సత్యను రాపాడేవారట. ఈ రాపాట స్థాయిలు ఎక్కువై ముగ్గురూ కలసి ఆమెను చితక పొడిచి, 4 కాసులు బంగారం ఒక బీరువా, చిన్న టీవీ వగైరాలతో వస్తే రమ్మనమనీ, లేపోతే పుట్టింట్లోనే పడుండమనీ తగిలేశారట. దాంతో ఆమె తన తండ్రితో యీ కథంతా చెప్పుకు ఏడ్చి, ఆ రాత్రి ఆత్మహత్య చేసుకున్నదట మార్గాంతరం లేక.

పెరుగుతున్న పులుల సంతతి!

తాయ్‌వాన్‌లో ఎలుకల బెడదచాలా అధికమై పోయిందట. 23 లక్షల మంది జనాభా కల అక్కడ 92 లక్షల ఎలుకలున్నాయట అనగా మనిషికి నాలుగు ఎలుకలుగా లెక్క. అక్కడ 1984వ సంవత్సరాన్ని ఎలుకల సంవత్సరంగా పరిగణించారట. అయితే 1986 బహుశా పెద్ద పులుల సంవత్సర మవుతుందేమోనని పెరుగుతున్న పులుల సంతతిని చూసి అక్కడి పత్రిక ఒకటి అభిప్రాయ పడ్డదట.

నాణెం తెచ్చిన తంటా!


ఆస్ట్రేలియాకు చెందిన 25 ఏళ్ల యేమి హెఫ్ఫర్నన్ అనే ఆమె గత 12 ఏళ్ళుగా మాట పడిపోయి మూగదై పోయిందట. ఆమెకు మొన్న కొరబోయి వచ్చిన దగ్గులో ఆరు పెన్నీల నాణెం నోట్లోంచి పడిందట. దాంతో ఆమెకు మాట తిరిగి వచ్చేసిందట. 12 ఏళ్లక్రితం వాళ్లమ్మ చేసిన క్రిస్టమస్ కేకులో ఆ నాణెం వుందట. ఈ పిల్ల కేకుతోపాటు దాన్ని మింగివేసిందట అనాట్నుంచీ ఆ నాణెం రాకపోగా, యీమె గొంతు కూడా పోయిందట. ఇన్నాళ్టికి విధి అనుకూలించి ఆమె నోట్లోంచి నాణెం, దాంతోపాటు మాటా కూడా వచ్చాయట

ఆంధ్ర రాష్ట్రం ఘనత!


మన రాష్ట్రంలో 1982 వ సంవత్సరంలో 1434 హత్యలు జరిగాయట 1983 జనవరి – ఏప్రియల్‌ల మధ్య 491 హత్యలు జరిగాయట. 1982 లో 229 మానభంగాలు జరిగితే 1983 లోని మొదటి నాలుగు నెలలకే 122 మానభంగాలు జరిగాయట

భర్త నిరాకరణ – భార్య ఆత్మహత్య


హైదరాబాదు మాదన్నపేటకు చెందిన ప్రభాకర్‌రెడ్డి అనే వో రైసు మిల్లు వోనరు 21 ఏళ్ల జయశ్రీ అనే అమ్మాయిని ద్వితీయ వివాహం చేసుకున్నాట్ట. పెళ్లయిన నాలుగు నెలల్లో యిహ ఆ ప్రభాకర్‌రెడ్డి యింటి ముఖం చూడ్డం మానేశాడట. ఈ రకం జీవితంతో విరక్తి చెందిన జయశ్రీ తన భర్తకు ఫోనుచేసి యీ రోజు మీరురాకపోతే రేపు నా శవాన్ని చూడాల్సి వస్తుందని చెప్పిందట. అయినా అతనా రాత్రి యింటికి వెళ్లలేదట. తెల్లారేసరికామె బొద్దింకల మందు త్రాగి మరణించిందట. □







కేవలం ఫోర్‌హెన్స్ మాత్రమే
చిగుళ్లను గట్టి పర్చగల ప్రత్యేక అస్ట్రింజంట్ కల్గివున్నది.
చిగళ్లు గట్టిగా వుంటే
పళ్లు ఎక్కువ కాలం నిలుస్తాయి.



అమెరికాదేశపు ప్రఖ్యాత దంత వైద్యుడు డా. ఆర్.జె. ఫోర్‌హెన్ తాను తయారుచేసిన టూత్‌పేస్టులో ఒక ప్రత్యేక అస్ట్రింజంట్ చేర్చాడు.

1. ఇది నేరుగా చిగుళ్ల మీద పనిచేసి, వాటిని బిగుతు చేసే ఒక విశిష్ట పదార్థము.
2. చిగుళ్లను బలపర్చి, పళ్ల మీద వాటికి మంచి పట్టునిస్తుంది.
3. ఇలా మీ పళ్లకు దృఢమైన ఆధారం, దీర్ఘ ఆయుస్సు ఇస్తుంది.



ఫోర్‌హెన్స్ — ఇది పళ్ల డాక్టరు సృష్టించిన టూత్ పేస్టు.

339F 234



బస్ స్టాప్‌లో నిలబడ్డాడు మోహన్.

ఆమె ప్రక్కనే వచ్చి నిలబడింది.

అతనిని క్రీగంట చూస్తూ అలవోకగా నవ్వింది. నవ్వినప్పుడు బుగ్గలు సొట్టలు పడ్డాయి.

ముగ్ధుడయాడు మోహన్.

ఆమెని తేరిపార జూశాడు.

చాలా అందంగా వుందామె. మీనాల్లాంటి కనులు సంపెంగ నాసిక. గులాబీల బుగ్గలు.. దొండపండు పెదాలు.. కలువ మొగ్గలాంటి చుబుకం.. నిశ్చలమైన నీటిమీద చిన్నరాయి వేస్తే చెలరేగే చిన్నచిన్న అలలులాంటి నొక్కు నొక్కుల జుత్తు. పాములాంటి జడ— వాటిని మించిన బంగారు దేహచ్ఛాయ .. వీనస్‌లా వుందామె. రోజ్ కలర్ నైలెక్స్ శారీ ధరించి, దాని మీద అదే రంగుది రికాట్ బ్లౌజు వేసుకుంది మెడలో ఒంటిపేట గొలుసు, చేతులకు రెండు జతల బంగారు గాజులు వున్నాయి. ఇరవై ఏళ్ళకంటె ఎక్కువ వుండవా జవ్వనికి

మోహన్ ఆమె రూపాన్ని, వేషాన్ని పరిశీలిస్తున్నంతలోనే మరో మారు అందంగా నవ్విందామె

మళ్ళీ ముగ్ధుడయాడతను

'అందమైన ఆడది నవ్విందంటే ఏ మగాడైనా చలించకుండా వుంటాడా! చలించి మాట కలపకుండా వుంటాడా!

కాని —

మోహన్ ఆమెతో మాట్లాడలేకపోయాడు

కారణం . అతనికి ఆడాళ్ళతో మాట్లాడే అలవాటు లేదు

గుటకలు వేస్తూ ఆమెనే తదేకంగా చూస్తూండి పోయాడు.

మళ్ళీ నవ్విందామె.

ఆ చిరునవ్వుని కంటితోనే గ్రోలి—ఆమె అందాలని తేరిపార చూడసాగాడు.

ఇంతలో బస్ వచ్చింది.

ఆమె లేడీస్ గేట్‌లోంచి ఎక్కింది

అతను జంట్స్ వైపునుంచి ఎక్కాడు

మళ్ళీ ఆమెని, ఆమె చిరునవ్వుని తిలకించాలనుకున్నాడతను కానీ మధ్యలో పాసింజర్సు అడ్డు వచ్చారు ఆమె అతనికి కనిపించలేదు

★ ★ ★

మోహన్ కిళ్లీ కొట్లో సిగరెట్లు కొనుక్కుంటున్నాడు.

ఆమె రోడ్డుమీద వెళుతూ కనిపించిందతనికి

చిలకాకు పచ్చరంగు పట్టుచీర కట్టుకుంది దాని మీద అదే రంగు పట్టు జాకెట్టు తొడుక్కుంది మెడలో ముత్యాలహారం వేలాడుతోంది చెవులకు ముత్యాల దుద్దులు పెట్టుకుంది రవ్వల గాజులు వేసుకుంది చేతిలో వూలసజ్జ

జర్మన్ జలాలలో భార లోహాల కాలుష్యం!

పశ్చిమ జర్మనీలో అమ్మేటటువంటి బట్టలుతికే డిటర్జంట్‌లలో అధిక పరిమాణంలో భారమైన దాతువులు కనుగొనబడ్డాయి

విశిష్ట గురుత్వాకర్షణగల ఆ లోహాలు పరిసరాలకు హాని కలుగ జేస్తాయి హైడెల్ బెర్గ్ విశ్వవిద్యాలయంలోని శాస్త్రజ్ఞులు ప్రొఫెసర్ జర్మన్ ముల్లర్ నాయకత్వంలో 31 రకాల బట్టలు ఉతికే పొడులని పరీక్షించినప్పుడు వాటిలో కేడ్మియం, రాగి, జింక్, నికెల్ ఉన్నట్లు కనుగొన్నారు

చిల్లరగా అంగళ్లలో అమ్మే రెండు తక్కువ రకం డిటర్జంట్‌లలో ప్రమాదకరమైన ఈ లోహములు ఎక్కువ మోతాదులో ఉన్నాయి

ప్రొఫెసర్ ముల్లరు శాఖవారు ఈ విషయాన్ని వెంటనే ప్రభుత్వానికి నివేదించారు దీనితో రాజకీయంగా సంచలనం రేగింది

బాన్‌మెంటల్ ప్రదేశానికి సమీపంలోని ఒక పెద్ద మురుగు నీటి ఫారమ్ వద్ద 1981 నుండి బురదని, మడ్డిని ఆ శాఖవారు అధ్యయనం చేస్తున్నారు బాన్‌మెంటల్, వాసులు బట్టలు ఉతికే అలవాట్లను వారు పరిశోధించారు అన్ని వాషింగ్ పౌడర్లు బోరేట్లను కలిగి ఉంటాయి కానీ రసాయక పదార్థమైన ఈ బోరేట్ హానికరమైనది కాదు ఆ పరిశోధనలు ప్రారంభంలో పూర్తిగా హానికరం కాని సమాచారాన్ని వెల్లడించాయి

బాన్‌మెంటల్ బురద నీటిలో పదిశాతం లోహం కనుగొనబడింది అది జీవ శాస్త్రరీత్యా ప్రమాదకరమైనదని తేలింది, ఇందుకు రెండు అవకాశాలు ఉన్నాయి ఈ భారలోహం ఉతికే బట్టల మురికి లోనయినా ఉండాలి లేదా ఉతకడానికి వాడే పొడిలోనుంచి అయినా వెలువడుతుండాలి

విజ్ఞాన శాస్త్రవేత్తలు బాన్‌మెంటల్ గృహాలలో సాధారణంగా అత్యధికంగా అన్నిటికీ ఉపయోగించే 19 రకాలు, 12 ప్రత్యేక తరహాల డిటర్జెంట్ వాషింగ్ పౌడర్లని పరిశీలించారు 29 బ్రాండ్‌ల పౌడర్లు భరించగలిగిన విష పదార్థాలు కలిగి ఉన్నాయని కనుగొనబడింది మిగిలిన రెండిటిలో అతి తక్కువ రికార్డుకంటే 500 రెట్లు ఎక్కువ లోహ పదార్థాలు ఉన్నాయి బాన్‌మెంటల్‌లో ఉపయోగించే పౌడర్లలో 20 శాతంలో ఈ రెండు బ్రాండులు ఉన్నాయి

చిల్లర వర్తకుల ప్రతినిధి ఒకరు తాము స్పెయిన్ నుంచి దిగుమతి చేసుకుంటున్నామని, కొంచం తగ్గించిన ధరలో మాత్రమే జర్మనీలో వాషింగ్ పౌడరు తయారు చేయబడుతున్నదని చెప్పారు

అంటే అదే కనుక నిజమయితే ముడిసరుకులో లోహాన్ని ఉపయోగిస్తూ, తక్కువ ఖర్చుతో కూడిన పద్ధతుల ద్వారా స్పెయిన్ తయారీదారులు సహజ ఫాస్ఫేటు నుంచి అదే పౌడర్లు తయారు చేస్తున్నారని అనుకోవాలి

ఆ లోహాలు అలాగే ఉన్నట్లయితే జర్మన్ జలాలు అనవసరమైన కేడ్మియం కలిగి ఉన్న అనేక వందల కిలోగ్రాముల విష సంబంధమైన భారాన్ని వ్యాపింపచేస్తాయి □

వుంది

అతనిని చూడగానే అందంగా నవ్వింది
బుగ్గలు సొట్టలు పడ్డాయి
ముగ్ధుడయ్యాడతను
ఆమె అతనిని దాటిపోయింది
మళ్ళీ వెనక్కు తిరిగి చూసి నవ్వింది
ఆ నవ్వుని కళ్ళతోనే తాగేశాడతను.
మళ్ళీ వెనుదిరిగి చూసి నవ్వింది
మళ్ళీ మళ్ళీ వెనుదిరిగి చూసి నవ్వింది

ఆలా రోడ్డుమలుపు తిరిగేదాకా వెనుదిరిగి చూసి నవ్వుతూనే వుందామె

మోహన్ మెదడులో ఆలోచనలు చోటు చేసుకున్నాయి మనసు ఆమె చుట్టూ పరిభ్రమింపసాగింది

ఎవరో గొప్పింటి అమ్మాయిలా వుంది అందుకే నిన్నొకచీర, ఇవ్వాళో చీర కట్టుకుంది నిన్నో గొలుసు, ఇవ్వాళో గొలుసు మార్చింది నిన్న బంగారు గాజులు తొడుక్కుంటే ఇవ్వాళ రవ్వల గాజులు వేసుకుంది నిజంగా ఆమె ఎంత అందంగా వుంది ఆమె నడకముందు హంస దిగదుడుపు మరి మాట ఇంకెంత మధురంగా వుంటుందో! ఆమెని తన దాన్ని చేసుకుంటే ఎలా వుంటుంది? బాగానే వుంటుంది ఆమెకి తనంటే ఇష్టం వుంది కాబట్టే పదే పదే చిరునవ్వుతో తన మక్కువని వ్యక్తపరుస్తోంది తను ఆమెతో మాట కలపాలి ఎలా? తనకసలు ఆడవాళ్ళతో మాట్లాడే ధైర్యం లేదే! ఎలా?

ఆలా 'ఎలా?'' అని ఆ రోజంతా ఆలోచిస్తూనే గడిపేశాడతను

మర్నాడు, ఆ మర్నాడు కూడా ఆమె అతనికి కనిపించింది అతనిని చూసి నవ్వింది మూగగా ఆమె నవ్వుని అందుకున్నాడే కాని బదులుగా నవ్వలేక పోయాడు మాట కలప లేక పోయాడు మదిలో ఏదో భయం భీతి బెరుకు

ఆమె రోజూ అతనికి కనిపిస్తూనే వుంది
చిరునవ్వుతో ఆహ్వానిస్తూనే వుంది
ఓసారి పూర్ణామార్కెట్ దగ్గర
ఇంకోసారి జగదాంబ జంక్షన్ దగ్గర
మరోమారు శ్రీ కన్య థియేటర్ దగ్గర
ఇంకోమారు అప్సరా హోటల్ వద్ద

ఇలా ఆమె అతనికి చాలాసార్లు చాలా ప్రదేశాలలో తారసపడింది చిరునవ్వులు చిందించింది.

కాని—

అతను ధైర్యం చేసి నవ్వలేకపోయాడు బదులుగా మాట కలపలేకపోయాడు

ఆమెతో మాట్లాడాలని, తన ప్రేమని ఆమెముందు వ్యక్తపరచాలని అతడెన్నో సార్లు అనుకున్నాడు ప్రయత్నం చేయబోయాడు కూడ కాని ఏదో అద్వితీయమైన శక్తి అతడిని పట్టి వెనక్కి లాగుతున్నట్టుగా పిరిగ్గా ఆగిపోయేవాడు

ఆమెతో మాట్లాడే ధైర్యంలేక మూగగా ఆమెనే ఆరాధిస్తూ రోజులు గడిపేస్తున్నాడు

రాను రాను అతని దినచర్యలో మార్పు వచ్చింది

ఆమెమీది బెంగతో చిక్కి సగమయ్యాడు
గడ్డం పెంచేశాడు

రోజూ బట్టలుమార్చుకొని ట్రిమ్‌గాతయారయే అతను ఇప్పుడు వారానికో రోజు బట్టలు మారుస్తున్నాడు పదిహేను రోజులకోమారు స్నానం చేస్తున్నాడు

అతని ఎదనిండాపేరు తెలియని ఆ సుందరి రూపమే!

విరక్తిగా అయిపోయాడు!

ఓ రోజు అద్దంలో తన ప్రతిబింబము చూసుకున్నాడు

ఆరోగ్యంగా నవనవలాడుతూ ఉండే అతను టి బి పేషెంటులా అయిపోయాడు తను ఇలా మారిపోయాడంటే కారణం ఆ సుందరే ఇంకొద్ది రోజులు తను ఇలా జాప్యం చేశాడంటే ఇక తనకి పిచ్చెక్కడం ఖాయం


''రోజూ ఆమె నిన్ను చూసి చిరునవ్వుతో ఆహ్వానిస్తున్నా ఆమెతో మాట కలపలేనివాడివి నువ్వేం మగాడివి నాలాంటి పిరికి సన్యాసికి అసలు ప్రేమెందుకు?'' అద్దంలోని ప్రతిబింబం అతనిని హేళన చేసింది

''నో'' గట్టిగా అరిచి అద్దాన్ని ఓ గుద్దు గుద్దాడతను

అది భళ్ళున పగిలి ముక్కలైంది

''లేదు ఈసారి ఆమెతో తప్పకుండా మాట్లాడతాను నా ప్రేమని తెలియజేస్తాను'' కృతనిశ్చయానికి వచ్చాడతను

★ ★ ★



ఆ రోజా ఆమె అతనికి ఒక బస్ స్టాప్‌లో కనిపించింది.

చూడగానే నవ్వింది.

ఈసారి బదులుగా అతను కూడా నవ్వాడు.

ఆమె మళ్ళీ నవ్వింది.

అతను దగ్గరగా వెళ్ళాడు.

''ఏవండీ !'' అన్నాడు.

ఆమె భృకుటి చిత్రంగా ముడివడింది. అతనిని అదోలా చూసింది.

నేను మిమ్మల్ని ప్రేమిస్తున్నాను. మీకు అభ్యంతరం లేకపోతే మిమ్మల్ని పెళ్ళి చేసుకుంటాను. ఉపోద్ఘాతం లేకుండా డైరెక్ట్‌గా అడిగేశాడతను.

అంతే !

అతని చెంప ఛెళ్ళుమంది.

''యూ బ్రూట్ ! ఒంటరిగా కనిపించిన ఆడదాని వెంట ప్రేమ గీమ అని వెంటబడతావా! స్కాండ్రల్'' నిప్పులు చెరిగే కళ్ళతో అని ఆమె అక్కడి నుంచి కోపంగా నిష్క్రమించింది.

మోహన్ నిశ్చేష్టుడయాడు.

చెంప తడుముకుంటూ అయోమయంగా చూస్తుండి పోయాడు.

ఏమిటిది ? రోజా ఆమె తనని చూసి న్వవడమేమిటి ? ఈరోజా తన కోరికవెల్లడిస్తే చెంపదెబ్బ కొట్టడమేమిటి ?

అర్థం కాలేదతనికి.

''బాధపడకండి మిస్టర్ !'' భుజంమీద ఓదార్పుగా చెయ్యి పడింది.

వెనుదిరిగి చూశాడు.

ఎదురుగా ఓ యువకుడు!

''ఆమె గత చరిత్ర చాలా విషాదమైనది. గతంలో ఆమె ఒకతనిని ప్రేమించింది. అతనామెని మోసం చేశాడు.

షాక్‌కి తట్టుకోలేక ఆమెకి మతిచలించింది. ట్రీట్‌మెంట్ ఇప్పించినా తగ్గలేదు. గొప్పింటి పిల్లేమో... రోజా అందంగా ముస్తాబవుతుంది. రోడ్డుమీద వంటరిగా కనబడిన ప్రతి యువకుడిని చూసి నవ్వుతుంది. దగ్గరగా వెళ్ళి మాట్లాడబోతే ఇలా చెంపదెబ్బ కొట్టి వెళ్ళి పోతుంది లోగడ నాకూ ఈ అనుభవం జరిగింది పాపం! పిటీకదూ!... అంటూ ఇంకా చెప్పుకు పోతున్నాడా యువకుడు.

ఆ తరువాత మోహన్‌కి ఇంకేమీ వినిపించలేదు.

గబగబా ముందుకు అడుగులు వేశాడు.

అతని కళ్ళనుండి రెండు కన్నీటి బిందువులు జారి నేల రాలాయి. □

అంకితం:-

నన్ను అనుక్షణం కళ్ళలో పెట్టుకుని కాపాడుకొనే నా కన్నతల్లి జయలక్ష్మి తాయారమ్మా గారి పాద పద్మములకు భక్తి ప్రపత్తులతో

- రచయిత

వివిధ రూపాలు

అయిదేళ్ళ వయసులో
అక్కయ్యకు
కట్నం తీసుకోని బావ
రావాలన్న కోరిక—
పరువాల ప్రాయంలో
నచ్చిన వరునికి
ఎంత కట్నం
ఇస్తేమాత్రం ఏం?
అన్న చిరు స్వార్థం—
అబ్బాయికి తల్లయినపుడు
కట్నం కోసం పోరాటం—
నలుగురిలో తన గొప్ప
చెప్పుకోవాలన్న ఆరాటం!

—కోలపల్లి ప్రియ

అన్నమయ్య జయంతి:—

అన్నమయ్య కీర్తనలు చదువుతున్నప్పుడు, విన్నప్పుడు నాకు నాలుగు దశాబ్దాల క్రితం గురువర్యులు వేటూరి ప్రభాకరులు చేసిన సాహసకృత్యాలు జ్ఞాపకం వస్తాయి. ఇదివరకు శ్రీ సాధువంతులుగారు కర్ణాకర్ణికగా విన్న కీర్తనలను, వారి వంశంవారు చెప్పిన కీర్తనలను తిరుమల తిరుపతి దేవస్థానం పక్షాన ప్రచురించారు; కాని సంకీర్తన భాండాగారమనబడే గుహను పరికించ లేదు. గురువర్యులు ప్రభాకరులకు సంకీర్తన భాండాగారంలో సంకీర్తనలు చెక్కిన రేకులు కొన్నయినా లభించగలవనే ఆశ కలిగింది. శిష్యులు తిమ్మావజ్ఝల కోదండ రామయ్య, ఉదయగిరి శ్రీనివాసాచార్యులు మున్నగు వారితో సంకీర్తన భాండాగారమున్న స్థలానికి వెళ్ళారు. భాండాగారం 60 లక్షల జీవరాసులతో నిండుకొని వున్నది. శిష్యులను లోపలికి దింపారు. వారు జాగిలో దిగినవారు నీటిలో మునిగి చేతులతో అడుగును గాలించి చిక్కిందల్లా పైకి వేసినట్లు భాండాగారంలో దొరికిందల్లా వెలుపలికి విసిరారు. పచ్చిన గజ్జెలాలు, పెంట మొదలయిన వస్తువులతో పాటు సంకీర్తనల రేకులుగా వచ్చిపడ్డాయి. ప్రభాకరులు ఆనందతన్మయులై అన్ని నృత్యాలు చేశారు. చిలుము పట్టిన ఆ రేకులను చింతపండు పులుసు కలిపిన కడాయిలో వారం రోజులు నానవేసిన పిదప ఉదయ సూర్యబింబాలలాగ అవి పదకవితా కాంతులను విరజిమ్మాయి. వాటిని గానకళా ప్రపూర్ణులు డాక్టర్ రాళ్ళపల్లి అనంతకృష్ణశర్మగారు స్వరపరచడం, తర్వాతి కథ అందరికీ తెలిసిందే. ఇప్పుడు శ్రీమతి కోవారాజు తిరుమల తిరుపతి దేవస్థానం కొలువుతో ప్రారంభించిన అన్నమాచార్య సంకీర్తన ప్రచార యజ్ఞాన్ని అన్నమాచార్య భావనా వాహిని అనే సంస్థతో విడిగా నిర్వహిస్తూ, అన్నమాచార్యుని 577వ జయంతిని శ్రీ చరణ చిత్రాలయం సహకారంతో మే 5వ తేదీన త్యాగరాజ గానసభలోను, ... రవీ కళారంగంలోను జరిపారు. ఉదయం త్యాగరాజ గానసభలో అన్నమాచార్య కీర్తనలపై జరిగిన సాహిత్య సదస్సుకు డాక్టర్ బాలాంత్రపు రజనీకాంతరావు అధ్యక్షత వహించారు. పద్య కవితకు ఆద్యుడు నన్నయ్య అయితే, పదకవితకు ఆద్యుడు అన్నమయ్య అని రజనీ కాంతరావు అన్నారు. అన్నమయ్యకు ముందు పదకవిత వుంది. కాని, ఆ ప్రక్రియకు ఉన్నతస్థానాన్ని కల్పించి పద కవితాపితామహుడు, శాస్త్రీయత కల్పించి సంకీర్తనాచార్యుడు అయ్యాడు అన్నమయ్య. మధుర భక్తి సంప్రదాయం అనుసరిస్తూ, ఆయన శృంగార కీర్తనలు రచించారు. శృంగార కీర్తనలకు ఆద్యులు ఆళ్వారులు. తర్వాత శివ కవులు అక్క

హైదరాబాదు నోట్‌బుక్

మహాదేవి, లీలమ్మ మొదలయిన వారు. ఆ తర్వాత అన్నమయ్య. అన్నమయ్య పదం జగన్నాటకానికి, తెలుగు సాహిత్యానికి ప్రతీక అని ఆయన అన్నారు. ముఖ్య అతిథి, అధికార భాషా కమిషన్ అధ్యక్షులు డాక్టర్ సి. నారాయణ రెడ్డి తమ ప్రసంగంలో అన్నమయ్య జనానికి ఉపదారకమయి ప్రజల పలుకుబడులను తన పదాలలో గుప్పించారని, కంఠ గలిగిన మాత్రా ఛందస్సులు ఆయన పదాలలో కనిపిస్తాయని అన్నారు. ఆధునికులకు కూడా అందని భావనాపటిమ, వ్యావహారిక రచన అన్నమయ్య సొంతమని ఆయన అన్నారు. అన్నమాచార్య సాహిత్యంలో ప్రత్యేక కృషిచేసి డాక్టరేట్ పట్టం పొందిన డాక్టర్ వేటూరి ఆనందమూర్తి ప్రసంగిస్తూ, అన్నమయ్య భక్తకవి, గొప్ప వాగ్గేయకారుడు, జగత్కల్యాణ కారకమైన తత్త్వ చింతనతో కూడిన భావసంపదతో పాటు, దానికి తగిన సంగీత నృత్యాల స్ఫూర్తి కూడా ఆయన పదాలలో ఉన్నది. అన్నమాచార్యుని పద కవితలు గేయపదాలై మాటకు పాటకు ఆటకు — మూటికీ సరస సమ్మేళనాన్ని కూర్చాయి — అని అన్నారు. శ్రీ మల్లంరాజు శ్రీనివాసరావు అన్నమాచార్యుని మధుర భక్తిని గురించి వివరించారు. మానవుల హృదయాంతరాలలో దాగివున్న అనంతానంత అతి కోమల భావరేఖల వన్నెలనే తళ్కి మెల్కొల్పి వచ్చి విన్నెలతో రేఖా చిత్రాలుగా మలచి, పరమాత్మ కథనముఖంగా ప్రసరింప జేసిన మధుర భక్తి రసాయన నిర్మాణ విశారదుడు అన్నమయ్య ధన్యుడు. ఆ రసాయన మాధుర్యాన్ని అతని అసంఖ్యాక కీర్తనల ద్వారా అందుకొని నిత్యసత్యమైన పరమార్థ సుఖాన్ని ఆస్వాదించే మనం కూడ ధన్యులమే — అని శ్రీనివాసరావు అన్నారు. శ్రీమతి మండపాక ఉమాదేవి అన్నమయ్య పదాలలోని భక్తితత్త్వాన్ని, శ్రీ కంద్రగంటి శ్రీకాంతశర్మ అన్నమయ్య సర్వతోముఖ ప్రాభవాన్ని గురించి ప్రసంగించారు. సదస్సు పిదప కుమారి కొన్నలగడ్డ అనూరాధ అన్నమాచార్యుని పదాలను అభినయించి ప్రేక్షకులను ముగ్ధులను చేశారు. ఈ అభినయం జయము జయము లలిత కళాపాటికి అనే రాగమాలికతో ప్రారంభమైంది. తర్వాత వరుసగా ముద్దుగారే యశోద, కులుకక నడవరో కొమ్మలారా, చలువ కేళిల తళ్ళి వచ్చిత్రీజనులు — కీర్తనల అభినయం అతి మనోజ్ఞంగా, అన్నమయ్య సుస్థిరమైన శృంగార భావాలకు దర్పణంగా విరాజిల్లింది. ప్రారంభంలో శ్రీమతి కోవారాజు స్వాగతం చెబుతూ తమ సంస్థ ఉద్దేశాలు వివరించారు. సాయంకాలం, రవీ కళారంగంలో శ్రీమతి కోవారాజు అన్నమాచార్యుల కీర్తనలు ఆలపించి శ్రోతలను తన్మయులను చేశారు. శ్రీ ఎ. ఎస్. మూర్తి వ్యాఖ్య శ్రోతలకు అన్నమయ్య హృదయం నివేదించింది. ఈ సమావేశానికి శ్రీ కె. వి. భాస్కరరావు అధ్యక్షత వహించారు. చలన చిత్రనటులు శ్రీ కృష్ణంరాజు ముఖ్య అతిథిగా విచ్చేశారు. శ్రీ కె. వి. కె. రావు ప్రత్యేక సంచికను ఆవిష్కరించారు. చలన చిత్ర దర్శకులు శ్రీ జంధ్యాల, చలన చిత్ర నిర్మాత శ్రీమతి సితాపద్మరాజు ప్రత్యేకాహ్వానితులై శుభాకాంక్షలు తెలిపారు. చివరగా శ్రీమతి అలేఖ్య అన్నమాచార్య కీర్తనలను అభినయించారు.

ఇటీవల విజయవాడలోని తుమ్మలపల్లి వారి క్షేత్రయ్య కళాక్షేత్రంలో జరిగిన నాట్యకళానిలయం నాలుగవ వార్షికోత్సవం, కుమారి కళ్యాణి శతాధిక నృత్య అభినందన వేడుకల సందర్భంగా 'అందాల పరాకు' నృత్యంలో పాల్గొన్న కుమారి కళ్యాణి, నిర్మల, మాధవి.



ఉపశ్రుతి:—


అన్నమాచార్యుడు ఇంత గొప్పవాడు కావడానికి కారణం ఏమిటంటే? — అని ఒక శ్రోత ప్రశ్నించాడు. 'మనన నిధిధ్యాసనలు కారణం. పఠన కంటె మననం నిజమైన జ్ఞానం కలిగిస్తుందని, చదువు మితిమీరితే మనసు స్తబ్ధమై, సహజమైన వివేకజ్యోతి ఆరిపోయే ప్రమాదం వుందని విల్ డ్యూరాంట్ అనే తత్త్వవేత్త అన్నాడండీ' — అని మరొక శ్రోత సమాధానమిచ్చాడు.

—తిరుమల రామచంద్ర

శ్రీ సర్వేశ్వరశర్మకి జాతీయ బహుమతి

కేంద్ర విద్యా సాంస్కృతిక మంత్రిత్వశాఖకి చెందిన వయోజన విద్యా విభాగం డైరెక్టరు నిర్వహించిన 26వ జాతీయ బహుమతి పోటీలో శ్రీ సి. వి. సర్వేశ్వరశర్మ రచించిన 'కొత్త శక్తి జనకాలు' పుస్తకానికి బహుమతి లభించింది.

14 భాషలలో నిర్వహించే ఈ పోటీలో మొత్తం 40 బహుమతులు ఉన్నాయి. కొత్తగా విద్య నేర్చుకున్న వయోజనులకి, తక్కువ చదువు ఉన్న వారికి ఉపయోగపడే విధంగా గోబర్ గాస్, సౌరశక్తులని ఎలా వినియోగించుకోవచ్చునో ఈ పుస్తకంలో శ్రీ శర్మ వివరించారు.



శ్రీ సర్వేశ్వరశర్మ (43) అమలాపురంలోని ఎస్. కె. బి. ఆర్. కళాశాలలో ఫిజిక్స్ లెక్చరర్‌గా పని చేస్తున్నారు. గత సంవత్సరం ఈయన కోనసీమ సైన్స్ పరిషత్‌ని స్థాపించి, దాని వ్యవస్థాపక అధ్యక్షులుగా ఎన్నో గ్రామాలలో సభలు, సమావేశాలు నిర్వహించి సైన్స్ ప్రచారానికి, అభివృద్ధికి కృషి చేస్తున్నారు.

"మహావైజ్ఞానికుల జీవిత గాథలు", "సైన్స్ సృష్టించిన విజయ ప్రపంచం' పుస్తకాలని శ్రీ శర్మ రచించారు. ఈయన రాసిన ఎన్నో వైజ్ఞానిక వ్యాసాలు ప్రముఖ దిన, వార, మాస పత్రికలలో ప్రచురింపబడ్డాయి. వీరి 'విశ్వదర్శనం' ధారావాహికని వయోజన విద్యా కార్యక్రమంలో ఆకాశవాణి (విజయవాడ) ప్రసారం చేసింది. సైన్స్ అభివృద్ధి కోసం ఈయన రాష్ట్రంలోని పలు ప్రాంతాలలో ప్రసంగాలు చేశారు.

ఎక్కువ పీఠము

1985–86 సంవత్సరానికి ఎక్కువ పీఠము"ఎక్కువ

అవీ ఇవీ అన్నీ

కృతులు – రసప్రస్థానము" అనే అంశంపై నిర్వహించిన సిద్ధాంత వ్యాసపు పోటీలో ఉత్తమ, బహుమతి కుమారి డా. యస్. గోదావరీబాయి, అనంతపూరు గారికి లభించినది. రూ. 3000లు. నగదు బహుమతి ప్రదానము 7.6.85న ఎక్కువ సాహిత్యోత్సవముల సందర్భంగా జరుగుతుందని కార్యదర్శి తెలియజేస్తున్నారు.

"జాదురత్న" పట్టాభిరామ్

రాజస్థాన్ రాష్ట్రంలోని ఉదయపూర్‌లో ఇటీవల జరిగిన అఖిలభారత ఇంద్రజాలికుల సమ్మేళనంలో మన రాష్ట్రానికి చెందిన ప్రముఖ మెజీషియన్ ప్రొ. బి. వి. పట్టాభిరామ్‌కు అత్యంత ప్రతిష్ఠాకరమైన "జాదురత్న" బిరుదునిచ్చి ఘనంగా సత్కరించారు. దక్షిణ భారతదేశానికి చెందిన నాలుగు రాష్ట్రాల మెజీషియన్లలో, ఈ బిరుదు పొందిన ఏకైక కళాకారుడు మన ఆంధ్రుడు కావడం ఎంతో గర్వించదగ్గ విషయం.

మెజీషియన్లను, మెజీషియన్లే గౌరవించే ఈ అపూర్వమైన "జాదురత్న" బిరుదును ఇంతకుముందు శ్రీయుతులు పి. సి. సర్కార్, ఓ. పి. అగర్వాల్, కె. లాల్. వంటి తదితరులు పొందారు.

రూర్కెలా ఆంధ్ర సంఘ వసంతోత్సవం

రూర్కెలా ఆంధ్ర సంఘం ఇటీవల స్థానిక సివిక్ సెంటర్ (వి. సి.) లో ముప్పయవ వసంతోత్సవం జరుపుకుంది.

ప్రముఖ రంగస్థల నటుడు, దర్శకుడు, రచయిత శ్రీ ఆర్. వి. చలం ఆధ్వర్యంలో జమ్‌షెడ్‌పూర్ "కళాలయ" సంస్థ "ఘర్షణ", "మహానది" నాటకాల్ని ప్రదర్శించారు. తర్వాత శ్రీ రావి వెంకటాచలంగార్ని రూర్కెలా ఆంధ్ర సంఘం సన్మానించింది. శ్రీ వి. సుబ్రమణి (రూర్కెలా ఉక్కు కర్మాగారం మేనేజింగ్ డైరెక్టర్) శ్రీ చలానికి దుశ్శాలువా సమర్పించగా, సంఘ కార్యదర్శి శ్రీ వడ్డాది ధర్మారావు సన్మానపత్రం చదివారు. సంఘ అధ్యక్షులు శ్రీ వై. వి. కె. శాస్త్రి సంఘ పురోభివృద్ధికి సభ్యులందరూ ముందుకు రావాలని కోరారు. తర్వాత శ్రీ సుబ్రమణి ఆంధ్ర సంఘం వెలువరించిన "సావనీర్ – 85"ను ఆవిష్కరించారు.

శ్రీమతి టేకుమళ్ల శ్యామలా సీతారామస్వామి, కుమారి పార్వతివర్ధిని గారల కూచిపూడి నృత్యానంతరం సంఘ ఉపాధ్యక్షులు శ్రీ కోలా పాపారావు వందన సమర్పణ చేశారు.

కువాయిట్‌లో తెలుగు ఉగాది వేడుకలు

కువాయిట్‌లో భారతీయ తెలుగు అసోసియేషన్ వారి ఆధ్వర్యంలో తెలుగు ఉగాదినాడు సాంస్కృతిక కార్యక్రమాలు జరిగాయి.

శ్రీమతి మధురావ్ 'క్రోధన' నామ సంవత్సరానికి స్వాగతం పలుకుతూ పాడిన పాటతో కార్యక్రమం ప్రారంభమయింది. అసోసియేషన్ కార్యదర్శి శ్రీ సంజీవరావు స్వాగతం పలికారు. అసోసియేషన్ అధ్యక్షులు శ్రీ కాళిదాసు ముఖ్య అతిథిగా విచ్చేసిన భారత రాయబారి శ్రీ ఎస్. ఎన్. ఝా, వారి సతీమణి శ్రీమతి ఎస్. ఎన్. ఝాని వేదిక మీదకి ఆహ్వానించారు. శ్రీమతి ఝా సాంస్కృతిక కార్యక్రమాలలో పాల్గొన్న నటీనటులకు బహుమతి



కువాయిట్‌లో భారతీయ తెలుగు అసోసియేషన్ వారి ఆధ్వర్యంలో తెలుగు ఉగాదినాడు జరిగిన సాంస్కృతిక కార్యక్రమాల సందర్భంగా భరతనాట్యం చేసిన కుమారి వినిత.

ప్రదానం చేశారు. 'ఏక్ దిన్‌కా సుల్తాన్' నాటిక, కుమారి వినితా వాసుదేవన్, కుమారి సరితా చంద్రన్‌లుచే భరతనాట్యం ప్రదర్శించబడ్డాయి.

సాంస్కృతిక కళాసమితి వైస్ ఛైర్మన్ శ్రీ సత్యనారాయణ వందన సమర్పణానంతరం జాతీయ గీతంతో కార్యక్రమాలు ముగిసాయి.

ముఖ్యంగా ఆంధ్రప్రదేశ్‌లోని బీద విద్యార్థులను సహాయం చేయాలనే ఉద్దేశ్యంతో కువాయిట్ భారతీయ తెలుగు అసోసియేషన్ స్థాపించడం జరిగింది. వీరు ముక్తేశ్వరం, ఏలూరు తదితర ప్రాంతాలలో బీద విద్యార్థులకు ఆర్థిక సహాయం చెయ్యడమే కాకుండా దుస్తులు కూడా పంచి పెట్టారు. గల్ఫ్ దేశాలకి హైదరాబాదుకు మధ్య నేరుగా విమాన సౌకర్యం ఉండాలని వాంఛిస్తూ ఈ అసోసియేషన్ ప్రయత్నాలు చేస్తోంది. □

Printed and Published for Nageswara Rao Estates Private Ltd., by S. Nageswara Rao at the Andhra Patrika Press, Gandhinagar, Vijayawada-3, Editor : S. Radhakrishna, Phones : P. B. X. : 61247, 61248 & 75667.

మీపాపాయికి
సిరిలాక్ ప్రేమను అందివ్వండి!



ఇప్పుడు కొత్త ప్యాకింగ్‌లో

సుమారు 4వ నెల నుంచి, మీ పాపాయికి పాలతోపాటు, ఘనపదార్థాలు కూడా అవసరమవుతాయి. బాబుకు సిరిలాక్ ప్రేమను అందించడానికి తగిన సమయం ఇదే.

పోషకాహారపు లాభం : ప్రతి సిరిలాక్ మోతాదు, మీ పాపాయికి కావలసిన పోషకాహారాలు—మాంసకృత్తులు-కార్బోహైడ్రేట్లు-కొవ్వు-విటమిన్లు-ఖనిజాలను సమకూరుస్తుంది. మీ పాపాయి ప్రత్యేక అవసరాలకు తగినట్టు సమపాళ్లలో తయారయింది

త్వరితగతి లాభం : మీ పాపాయికి ఎప్పుడు కావాలంటే, అప్పుడు, సెకెన్లలో సిద్ధమవుతుంది. దీనిలో పాలు, పంచదార ఉండనే ఉన్నాయి. ఇక, మీరు, ముందు మరిగించి వుంచుకున్న నీటిలో దీన్ని కలపాలి-అంతే!

రుచి లాభం : మొదటి ఘన ఆహారం, కొత్త గమ్మత్తు. రుచినీ అనుభూతినీ ఇస్తుంది. పాపాయిలకు దీని రుచి ఎంతో నచ్చుతుంది. ఇది, శుభారంభం కూడా. మీ పాపాయికి సమపాళ్లలో పోషకాహారాన్ని అందచేసేందుకూ, తయారీలో శుభ్రతను పాటించేందుకూ, డబ్బా మీది సూచనలను అనుసరించండి.

పెరుగుదల పట్టిక ఉచితం !
మీ పాపాయికి తన స్వంత పెరుగుదల పుస్తకం కోసం రాయండి-సిరిలాక్, పోస్ట్‌బాక్స్-3
కొత్త ఢిల్లీ-110008



Nestlé

C/3799 TEL

Regd. No. H/VJ-41 ANDHRA SACHITRA VARA PATRIKA
7-13, జూన్, '85



kiron/apco/84 g2